

జోడు రమేష్ కుమార్
చీఫ్ బ్యూరో
+91 99592 92159

KADILIMCHE VAARTHA Telugu daily
కదిలించే వార్త
తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 06 సంచిక : 17 పేజిలు : 08, వెల రూ. 5రూ/ మంగళవారం- 16 - సెప్టెంబర్ - 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar. Warangal. Khammam. Nalgonda. Nizamaba


## కుండపోత, మరో రెండు రోజులు - ఈ జిల్లాలకు బిగ్ అలర్ట్..!!



2

తెలుగు రాష్ట్రాల పై వరుణుడి ప్రతాపం కొనసాగుతోంది. పలు ప్రాంతాల్లో కుండపోత వానలు కొనసాగుతున్నాయి. గుం టూరు లో రికార్డు స్థాయిలో వర్ష పాతం నమో దైంది. హైదరా బాద్ నగరం తడిసి ముద్దయింది. ఏడాది అంచ నాలకు మించి వర్షాన్ని ఇచ్చిన నైరుతి రుతు పవనాలు ఆది వారం పశ్చిమ రాజస్థాన్ లోని పలు ప్రాంతాల నుంచి నిష్క్రమించాయి.

## మిస్ ఇండియాగా మెరిసి..
## ఆర్మీ ఆఫీసర్‌గా దేశ సేవకు సిద్ధమైన బ్యూటీ క్వీన్



2

- మాజీ మిస్ ఇంటర్నేషనల్ ఇండియా కాషిశ్ మెత్వానీ
- భారత సైన్యంలో లెఫ్టినెంట్‌గా బాధ్యతల స్వీకరణ
- గ్లామర్ ప్రపంచాన్ని వీడి దేశ సేవకే ప్రాధాన్యత
- సీడీఎస్ పరీక్షలో ఆల్ ఇండియా రెండో ర్యాంకు
- కిరీటం గుర్తింపునిస్తే, యూనిఫాం లక్ష్యాన్నిచ్చిందని వెల్లడి

## అమెరికా వార్నింగ్‌లు బేఖాతరు..
## భారత్‌పై రష్యా కీలక వ్యాఖ్యలు



2

- భారత వస్తువులపై అమెరికా భారీ సుంకాలు
- రష్యా నుంచి చమురు కొనుగోళ్లపై ఆగ్రహం
- భారత్‌కు అండగా నిలిచిన రష్యా
- తమ మైత్రిని ఎవరూ విడదీయలేరన్న మాస్కో
- అమెరికా ఒత్తిళ్లను పట్టించుకోని భారత్

## వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై సుప్రీంకోర్టు మధ్యంతర తీర్పు

- రాష్ట్ర స్థాయిలో ముగ్గురి కంటే ఎక్కువ ఉండరాదు.
- వక్ఫ్ బోర్డు ఎక్స్-ఆఫీసియో అధికారి ముస్లిం సమాజానికి చెందినవారై ఉండాలి
- మొత్తానికి వక్ఫ్ సవరణ చట్టం 2025 మొత్తం చెల్లుబాటు అవుతుంది
- చట్టం రాజ్యాంగబద్ధమనే అనుమానాన్ని ఎల్లప్పుడూ ముందు ఉంచుతాం




వక్ఫ్ చట్ట సవరణ 2025 ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చకు దారితీస్తోంది. మతపరమైన ఆస్తుల పరిరక్షణ పేరుతో చేసిన ఈ సవరణలు ఇప్పుడు రాజ్యాంగబద్ధతపైనే సందేహాలు రేపుతున్నాయి.తాజాగా, ఈ చట్టంలోని కొన్ని కీలక సెక్షన్లపై సుప్రీంకోర్టు మిగతా..2లో

## నాలాపై ఉన్న 145 ఇళ్లు..
## అడ్డుగా ఉన్న ఇళ్లు తొలగిస్తాం..!


- భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు మళ్లీ జరగకుండా తక్షణ చర్యలు
- వరద నీటికి ఇద్దరు కొట్టుకుపోవడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.
- మాంగర్‌బస్తీ ప్రాంతాన్ని ప్రత్యక్షంగా సందర్శించి, అక్కడి పరిస్థితిని సమీక్షించారు.
- వచ్చే వారాల్లో స్పష్టమైన చర్యలు అమలులోకి వస్తాయని, ప్రజలు నమ్మకంగా ఉండాలి

2లో



: హైదరాబాద్ ఆదివారం రాత్రి భారీ వర్షాలతో వణికిపోయింది. అకస్మాత్తుగా కురిసిన కుండపోత వాన కారణంగా నగరంలోని అనేక ప్రాంతాలు మునిగిపోయాయి. ఫ్లాష్‌ఫ్లడ్స్ కారణంగా రోడ్లు, కాలనీలు వరద నీటితో నిండిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

## యూరియా వాడకంతో
## క్యాన్సర్ ముప్పు: సీఎం చంద్రబాబు హెచ్చరిక




2

- యూరియా అతివాడకంతో క్యాన్సర్ వచ్చే అవకాశాలున్నాయన్న సీఎం చంద్రబాబు
- ఏపీలో టాప్-5 వ్యాధుల్లో క్యాన్సర్ ఒకటిగా ఉందని వెల్లడి
- ఇదే పరిస్థితి కొనసాగితే క్యాన్సర్‌లో నంబర్-1 అవుతామని ఆందోళన
- వచ్చే ఏడాది నుంచి అవసరమైన మేరకే యూరియా వినియోగం
- రైతులకు మైక్రో న్యూట్రియంట్స్‌ను సప్లిమెంట్లుగా ఇవ్వాలని సూచన
- యూరియా దుష్ప్రభావాలపై పంజాబ్‌ను కేస్ స్టడీగా తీసుకోవాలన్న సీఎం

# పనితీరు బాగుంటేనే కొనసాగింపు..
# కలెక్టర్లకు సీఎం చంద్రబాబు స్ట్రాంగ్ మెసేజ్

### "ఒక జిల్లా రూపురేఖలను మార్చే ప్రధాన బాధ్యత కలెక్టర్లదే...

- కాగితాలపై కాకుండా క్షేత్రస్థాయిలో వాస్తవాలు గ్రహించాలని కలెక్టర్లకు సీఎం సూచన
- సమర్థంగా పనిచేసే అధికారులకు పూర్తి మద్దతు ఉంటుందని భరోసా
- పనితీరులో విఫలమైతే మాత్రం కఠిన నిర్ణయాలు తప్పవని స్పష్టం చేసిన సీఎం
- డబుల్ ఇంజిన్ సర్కార్‌తో డబుల్ డిజిట్ వృద్ధి సాధించడమే లక్ష్యమన్న చంద్రబాబు
- స్వర్ణాంధ్ర విజన్ 2047 పత్రమే అధికారులకు భగవద్గీత, బైబిల్, ఖురాన్ కావాలి
- సూపర్ సిక్స్ పథకాల విజయవంతం, సంక్షేమం-అభివృద్ధిపై సమీక్ష



2లో

"కార్యాలయాల్లో కూర్చుని కాగితాలు చూస్తే అంతా సవ్యంగానే కనిపిస్తుంది. కానీ క్షేత్రస్థాయి వాస్తవాలు వేరుగా ఉంటాయి. అధికారులు మానవతా దృక్పథంతో ఆలోచించి, క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవ పరిస్థితులను గ్రహించాలి," అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరాలంటే క్షేత్రస్థాయి అనుభవమే కీలకమని ఆయన నొక్కి చెప్పారు. సచివాలయంలోని మిగతా..2లో

## ఈ విజయం బాధ్యత, సేవతో కూడిన ఉపాధ్యాయ వృత్తికి ఆరంభం: మంత్రి నారా లోకేశ్



- మెగా డీఎస్సీ-2025 తుది ఎంపిక జాబితా విడుదల
- ఎక్స్ ఖాతా ద్వారా ప్రకటించిన మంత్రి నారా లోకేశ్
- 150 రోజుల రికార్డు సమయంలో నియామక ప్రక్రియ పూర్తి
- ఇచ్చిన మాట ప్రకారం ఇకపై ఏటా డీఎస్సీ నిర్వహిస్తామని హామీ
- సీఎం చంద్రబాబు తొలి సంతకంతో నెరవేరిన హామీ
- అధికారిక వెబ్ సైట్ లో అందుబాటులో ఉన్న ఫలితాలు

## 15 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు నాశనం..
### రేవంత్ సర్కార్‌పై బండి సంజయ్ ఫైర్



2

- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో యాజమాన్యాలు కాలేజీలకు సెలవులు
- కాంగ్రెస్ నిర్వాకం వల్ల రాష్ట్రంలో 15 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు నాశనం అవుతోంది
- తెలంగాణ వ్యాప్తంగా ఇంజినీరింగ్, ఫార్మసీ కాలేజీల యాజమాన్యాలు నేటి నుంచి బంద్‌కు పిలుపునిచ్చాయి.

# రాష్ట్రంలో వీధిదీపాల నిర్వహణకు కొత్త దిశ..

సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ...

- రాష్ట్రంలో వీధిదీపాల ఏర్పాటు, నిర్వహణ కోసం పెద్ద కంపెనీల నుండి టెండర్లను పిలవా
- అలాగే, వీధిదీపాల కోసం సౌరశక్తి వినియోగం సాధ్యాసాధ్యాలను లోతుగా పరిశీలించాలని అధికారులకు ఆదేశాలు
- వీధిదీపాల నిర్వహణలో ఆధునిక సాంకేతికతను ఉపయోగించాలని సీఎం రేవంత్ స్పష్టం చేశారు.
- రాష్ట్రంలో ఉన్న ప్రతి వీధిదీపం, ప్రతి పోల్‌పై సర్వే చేయాలని సీఎం ఆదేశించారు.
- ఈ చర్యలు రాబోయే రోజుల్లో రాష్ట్రానికి ఒక మోడల్‌గా నిలుస్తాయని సీఎం రేవంత్



మున్సిపల్, పంచాయతీ రాజ్, జీహెచ్ఎంసీ అధికారులతో ఆయన సోమవారం సమీక్షా సమావేశం

: రాష్ట్రంలో వీధిదీపాల ఏర్పాటు, నిర్వహణలో సమూల మార్పులు తీసుకురావాలని ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు ఐసీసీసీ (ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్)లో మున్సిపల్, పంచాయతీ రాజ్, జీహెచ్ఎంసీ అధికారులతో ఆయన సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.

## మంచిర్యాలలో "వందే భారత్" రైలును ప్రారంభించిన కేంద్ర మంత్రి బండి సంజయ్



- భారతీయ రైల్వే చరిత్రలో "వందే భారత్" చరిత్ర సృష్టిస్తాం
- జై బీజేపీ, జై బండి సంజయ్ నినాదాలతో మంచిర్యాల రైల్వే స్టేషన్ మారుమోగింది.
- తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్రం ప్రత్యేక దృష్టి సారించింది
- ఒక్క తెలంగాణలోనే మొత్తం 40 రైల్వే ప్రాజెక్టుల నిర్మాణం వివిధ దశల్లో ఉన్నా
- నేడు దేశవ్యాప్తంగా 150 వందే భారత్ రైళ్లు నడుస్తున్నయని గుర్తు చేశారు.

2లో

: మంచిర్యాల నుండి "వందే భారత్" హాల్టింగ్ సౌకర్యం అందుబాటులోకి వచ్చిన సందర్భంగా మంచిర్యాల రైల్వే స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ ముఖ్య అతిథిగా వచ్చారు.

## కుండపోత, మరో రెండు రోజులు - ఈ జిల్లాలకు బిగ్ అలర్ట్..!!

మొదటి పేజి తరువాయి

అటు బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడుతోంది. ఫలితంగా రానున్న నాలుగు రోజులు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. మూడు రోజులు ముందుగానే ఈసారి రుతుపవనాల ఉపసంహరణ ప్రారంభమైంది. మరోవైపు ఆదివారం ఆగ్నేయ బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. కాగా, కుండపోత వాన గుంటూరు నగరాన్ని వణికించింది. నగరంలో రెండు గంటల పాటు కుంభవృష్టి వర్షం కురిసింది. భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ప్రధాన రహదారులన్నీ చెరువులను తలపించాయి. అదే విధంగా హైదరాబాద్ తడిసి ముద్దైంది. రెండు రాష్ట్రాల్లోనూ అక్కడక్కడా భారీవర్షాలు ముంచెత్తాయి. గుంటూరు జిల్లా వ్యాప్తంగా 50 నుంచి 80 మిమీ వర్షపాతం నమోదైంది. ఇటు సాయంత్రం హైదరాబాద్‌లోనూ భారీ వర్షం కురిసింది. %+నవీజ% పరిధిలో మొత్తం 20 నుంచి 40 మిమీ వర్షపాతం నమోదైంది, ముఖ్యంగా జూబ్లీహిల్స్, మాదాపూర్, రాజేంద్ర నగర్, సికింద్రాబాద్, అమీర్‌పేట్‌లో 30 నుంచి 35 మిమీ వర్షం కురిసింది. నాలుగు రోజులపాటు విస్తారంగా వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. పిడుగులు కూడా పడతాయని.. జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు అధికారులు. ముఖ్యంగా అల్లూరి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో జోరువానతోపాటు పిడుగులు పడతాయని వెల్లడించింది. తెలంగాణ విషయానికొస్తే.. ఇవాళ రాష్ట్రం మొత్తానికి ఎల్లో అలర్ట్ ఇచ్చింది వాతావరణశాఖ. రాష్ట్రం అంతటా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని చెప్పింది. రుతుపవన ద్రోణి, అల్పపీడన ప్రభావంతో జోరువాన కురవడంతోపాటు గంటకు 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని హెచ్చరించింది. ముఖ్యంగా ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది.

## మిస్ ఇండియాగా మెరిసి..
## ఆర్మీ ఆఫీసర్‌గా దేశ సేవకు సిద్ధమైన బ్యూటీ క్వీన్

గ్లామర్ ప్రపంచంలోని వెలుగుల నుంచి దేశ రక్షణ కోసం కఠినమైన సైనిక శిక్షణ వరకు.. మహారాష్ట్రకు చెందిన కాషిశ్ మెత్వానీ రెండు విభిన్నమైన కలలను నిజం చేసుకున్నారు. ఒకప్పుడు అందాల పోటీల్లో కిరీటాన్ని గెలుచుకున్న ఆమె, ఇప్పుడు భారత సైన్యంలో లెఫ్టినెంట్‌గా బాధ్యతలు స్వీకరించి ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తున్నారు. సెప్టెంబర్ 6న జరిగిన పాసింగ్-అవుట్ పరేడ్‌తో ఆమె అధికారికంగా సైన్యంలో చేరారు. పూణెకు చెందిన 24 ఏళ్ల కాషిశ్ మెత్వానీ, ఆర్మీ స్కూల్‌లో చదువుకున్నారు. చదువుతో పాటు సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాల్లోనూ ముందుండేవారు. సైనిక దుస్తులపై ఉన్న ప్రేమతో కాలేజీలో నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్‌సీసీ)లో చేరారు. అక్కడ తన ప్రతిభతో అనతికాలంలోనే గుర్తింపు తెచ్చుకుని, న్యూఢిల్లీలో జరిగిన రిపబ్లిక్ డే క్యాంప్‌లో 'బెస్ట్ క్యాడెట్' అవార్డును గెలుచుకున్నారు. "ఆ రోజు ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా సత్కారం అందుకోవడం నా జీవితంలో మరిచిపోలేనిది. సైన్యంలో చేరాలనే నా లక్ష్యంపై అప్పుడే నాకు పూర్తి స్పష్టత వచ్చింది" అని కాషిశ్ గుర్తుచేసుకున్నారు. అయితే, ఫ్యాషన్ రంగంపై ఉన్న ఆసక్తితో ఆ వైపుగా కూడా అడుగులు వేశారు. 2023లో 'మిస్ ఇంటర్నేషనల్ ఇండియా' కిరీటాన్ని గెలుచుకున్నారు. ఈ విజయంతో ఆమెకు సినిమా, మోడలింగ్ రంగాల నుంచి ఎన్నో అవకాశాలు వచ్చాయి. కానీ, వాటన్నింటినీ సున్నితంగా తిరస్కరించారు. "నా భవిష్యత్తు సైన్యంలోనే ఉందని నాకు తెలుసు. యూనిఫామ్ ధరించి దేశాన్ని రక్షించాలన్నదే నా అంతిమ లక్ష్యం" అని ఆమె స్పష్టం చేశారు. తన లక్ష్యాన్ని చేరుకునేందుకు 2024లో కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ (సీడీఎస్) పరీక్ష రాసి, ఆల్ ఇండియా స్థాయిలో రెండో ర్యాంకు సాధించారు. అనంతరం చెన్నైలోని ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీలో కఠినమైన శిక్షణ పూర్తి చేసుకుని, ఆర్మీ ఎయిర్ డిఫెన్స్ కార్ప్స్‌లో లెఫ్టినెంట్‌గా నియమితులయ్యారు. "సైనిక శిక్షణ చాలా కఠినంగా ఉన్నప్పటికీ, చిన్నప్పటి నుంచి అలవడిన క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం నన్ను నిలబెట్టాయి. కిరీటం నాకు గుర్తింపునిచ్చింది. కానీ, ఈ యూనిఫాం నా జీవితానికి ఒక లక్ష్యాన్ని ఇచ్చింది. దేశానికి సేవ చేయడమే నేను పొందిన అతిపెద్ద గౌరవం" అని కాషిశ్ మెత్వానీ తన ఆనందాన్ని పంచుకున్నారు.

## అమెరికా వార్నింగ్‌లు బేఖాతరు..
## భారత్‌పై రష్యా కీలక వ్యాఖ్యలు

భారత వస్తువులపై అమెరికా భారీగా సుంకాలు విధిస్తూ ఒత్తిడి పెంచుతున్న కీలక తరుణంలో, రష్యా తన మిత్రదేశమైన భారత్‌కు అండగా నిలిచింది. ఇరు దేశాల మధ్య ఉన్న బంధం అత్యంత దృఢమైనదని, దానిని బలహీనపరిచే ఏ ప్రయత్నమైనా విఫలమవుతుందని మాస్కో స్పష్టం చేసింది. బయటి శక్తుల ఒత్తిళ్లకు, హెచ్చరికలకు భారత్ తలొగ్గకుండా సహకారాన్ని కొనసాగించడంపై రష్యా విదేశాంగ శాఖ ప్రశంసలు కురిపించింది. ఓ రష్యన్ అధికారి 'ఆర్టీ' వార్తా సంస్థతో మాట్లాడుతూ, మాస్కోతో సంబంధాల విషయంలో భారత్ ఎటువంటి సంకోచం లేకుండా నిబద్ధతతో ముందుకు సాగుతోందని కొనియాడారు. ఇరు దేశాల భాగస్వామ్యం స్థిరత్వం, విశ్వాసం పునాదులపై నిర్మితమైందని, స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగుతోందని ఆయన తెలిపారు. భారత ఉత్పత్తులపై అమెరికాలోని డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం 25 శాతం సుంకాలు విధించింది. దీనికి అదనంగా, రష్యా నుంచి ముడి చమురు కొనుగోళ్లకు సంబంధించిన దిగుమతులపై మరో 25 శాతం పన్ను వేసింది. దీంతో అమెరికా మార్కెట్లోకి ప్రవేశించే భారత ఎగుమతులపై మొత్తం 50 శాతం సుంకం పడుతోంది. ఇది ప్రపంచంలోనే అత్యధికం కావడం గమనార్హం. రష్యా నుంచి చమురు కొనడం ద్వారా ఉక్రెయిన్ విషయంలో మాస్కో చర్యలకు భారత్ సహకరిస్తోందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆరోపిస్తున్నారు. అమెరికా చర్యలను భారత్ తీవ్రంగా వ్యతిరేకించింది. ఇవి అన్యాయమైనవని పేర్కొంది. అమెరికా, యూరప్ దేశాలు కూడా రష్యా నుంచి పెద్ద మొత్తంలో ఇంధనాన్ని కొనుగోలు చేస్తున్నాయని న్యూఢిల్లీ గుర్తు చేసింది. ఈ ఒత్తిళ్లు పెరుగుతున్నప్పటికీ, ప్రధాని నరేంద్ర మోదీ చైనాలోని టియాంజిన్‌లో జరిగిన షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) సదస్సుకు హాజరయ్యారు. చైనా, రష్యా నేతలతో కలిసి ఆయన ఈ వేదికపై కనిపించడం అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది. రక్షణ ఉత్పత్తులు, అంతరిక్ష పరిశోధన, అణు ఇంధనం, సంయుక్త ఆయిల్ ప్రాజెక్టులు వంటి కీలక రంగాల్లో ఇరు దేశాల మధ్య బలమైన సహకారం ఉందని రష్యా నొక్కి చెప్పింది. ఈ బంధం జాతీయ ప్రయోజనాల ఆధారంగా రూపుదిద్దుకుందని, బయటి శక్తుల ఆదేశాలతో కాదని స్పష్టం చేసింది. మరోవైపు, భారత్‌తో వాణిజ్య చర్చల్లో పురోగతిని ఆశిస్తున్నట్లు ట్రంప్ పేర్కొనడం గమనార్హం.

## యూరియా వాడకంతో
## క్యాన్సర్ ముప్పు: సీఎం చంద్రబాబు హెచ్చరిక

వ్యవసాయంలో యూరియాను విచ్చలవిడిగా వాడటం వల్ల ప్రాణాంతక క్యాన్సర్ మహమ్మారి బారిన పడే ప్రమాదం ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఇప్పటికే క్యాన్సర్ కేసులు ఆందోళనకర స్థాయిలో ఉన్నాయని, యూరియా వాడకాన్ని నియంత్రించకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు తప్పవని ఆయన హెచ్చరించారు.కలెక్టర్ల సదస్సులో వ్యవసాయ రంగంపై జరిగిన సమీక్షలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం క్యాన్సర్ అత్యంత ప్రమాదకరమైన టాప్-5 వ్యాధుల్లో ఒకటిగా ఉందని ఆయన గుర్తుచేశారు. రైతులు అధిక దిగుబడి వస్తుందనే అపోహతో యూరియాను పరిమితికి మించి వాడుతున్నారని, ఈ ధోరణి ఇలాగే కొనసాగితే క్యాన్సర్ వ్యాధిగ్రస్తుల సంఖ్యలో రాష్ట్రం దేశంలోనే నంబర్-1 స్థానానికి చేరుకునే ప్రమాదం ఉందని అన్నారు. ఈ ప్రమాదాన్ని నివారించేందుకు యూరియా వాడకంపై రైతుల్లో విస్తృత చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందని అధికారులకు సూచించారు. వచ్చే ఏడాది నుంచి పంటలకు ఎంత అవసరమో అంతే పరిమాణంలో యూరియాను వినియోగించేలా చూడాలన్నారు. దీనికి ప్రత్యామ్నాయంగా సూక్ష్మ పోషకాలను (మైక్రో న్యూట్రియంట్స్) రైతులకు సప్లిమెంట్ల రూపంలో అందించాలని స్పష్టం చేశారు. యూరియా ఎక్కువగా వాడితే అధిక పంట దిగుబడి వస్తుందనుకోవడం కేవలం అపోహ మాత్రమేనని చంద్రబాబు అన్నారు. యూరియా అతివాడకం వల్ల కలిగే దుష్ప్రభావాలను అర్థం చేసుకోవడానికి పంజాబ్ రాష్ట్రాన్ని ఒక కేస్ స్టడీగా తీసుకోవాలని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## 15 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు నాశనం..
## రేవంత్ సర్కార్‌పై బండి సంజయ్ ఫైర్



: తెలంగాణ వ్యాప్తంగా కాలేజీలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో యాజమాన్యాలు కాలేజీలకు సెలవులు ప్రకటించిన విషయం తెలిసిందే.తాజాగా ఈ అంశంపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్పందించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్  పాలన సేమ్.. ఇద్దరి పాలనతో ప్రజలకు, విద్యార్థులకు, రైతులకు, తెలంగాణ ప్రజలకు ఒరిగిందేమీ లేదని అన్నారు. మూసీ సుందరీకరణ, ఫోర్త్ సిటీ, మిస్ వరల్డ్ పోటీలకు వేల కోట్లు ఖర్చు పెట్టిన రాష్ట్ర ప్రభుత్వం.. పేద విద్యార్థుల కోసం కనీసం రూ.8 వేల కోట్లు ఖర్చు చేయలేదా? అని నిలదీశారు. కాంగ్రెస్ నిర్వాకం వల్ల రాష్ట్రంలో 15 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు నాశనం అవుతోందని మండిపడ్డారు. కాగా, ప్రభుత్వం ఫీజు రియంబర్స్‌మెంట్ నగదు చెల్లించకపోవడంతో.. తెలంగాణ వ్యాప్తంగా ఇంజినీరింగ్, ఫార్మసీ కాలేజీల యాజమాన్యాలు నేటి నుంచి బంద్‌కు పిలుపునిచ్చాయి. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతోపాటు ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# పనితీరు బాగుంటేనే కొనసాగింపు.. కలెక్టర్లకు సీఎం చంద్రబాబు స్ట్రాంగ్ మెసేజ్

మొదటి పేజి తరువాయి



ఐదో బ్లాకులో సోమవారం ప్రారంభమైన రెండు రోజుల కలెక్టర్ల సదస్సు తొలి రోజు సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొత్తగా నియమితులైన కలెక్టర్లకు రాష్ట్ర ప్రజలు, మంత్రివర్గం తరపున శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ పాలనలో ప్రధాని, ముఖ్యమంత్రి తర్వాత జిల్లా స్థాయిలో కలెక్టర్లే అత్యంత కీలకమైన వ్యక్తులని చంద్రబాబు అభివర్ణించారు. "ఒక జిల్లా రూపురేఖలను మార్చే ప్రధాన బాధ్యత కలెక్టర్లదే. ప్రభుత్వం రూపొందించిన విధానాలను క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు చేయాల్సింది మీరే. అందుకే సరైన వ్యక్తి సరైన చోట ఉండాలనే లక్ష్యంతోనే సీఎస్, డీజీపీల నుంచి క్షేత్రస్థాయి అధికారుల వరకు నియామకాలు చేపట్టాం. ఎమ్మెల్యేల ఎంపిక, మంత్రివర్గ కూర్పులో ఎలాంటి నిశిత పరిశీలన చేశామో, అదే తరహాలో సమర్థులైన వారిని కలెక్టర్లుగా నియమించాం. మీరంతా ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా పనిచేయాలి," అని ఆయన ఆకాంక్షించారు.

పనితీరే కొలమానం.. విఫలమైతే చర్యలు తప్పవు

అధికారులకు తన సంపూర్ణ మద్దతు ఎప్పుడూ ఉంటుందని భరోసా ఇస్తూనే, పనితీరు విషయంలో కఠినంగా వ్యవహరిస్తానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. "పనితీరు చక్కగా ఉన్న అధికారులను నేను ఎప్పుడూ మార్చలేదు. గతంలో ఇక్కడ పనిచేసిన అధికారులు రిజర్వ్ బ్యాంక్ వంటి ఉన్నత సంస్థలకు వెళ్లారు. మీకు నా పూర్తి మద్దతు ఉంటుంది. కానీ, నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడంలో విఫలమైతే మాత్రం కఠిన నిర్ణయాలు తీసుకోవడానికి వెనుకాడను. ప్రభుత్వం అందించే ప్రతి సేవలోనూ ప్రజల సంతృప్తే మనకు కొలమానం కావాలి. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు శాంతిభద్రతల పరిరక్షణకు కూడా అంతే ప్రాధాన్యత ఇవ్వాలి," అని ఆయన హెచ్చరించారు. ఈ కలెక్టర్ల సదస్సు రాష్ట్ర పాలనలో ఒక కొత్త ఒరవడిని సృష్టించాలని ఆయన ఆకాంక్షించారు.

'సూపర్ సిక్స్'తో సంక్షేమంలో నూతన అధ్యాయం

ఎన్డీఏ కూటమిపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై, అధికారులపై ఉందని చంద్రబాబు గుర్తుచేశారు. "సంపద సృష్టించి, ఆదాయం పెంచి, ఆ ఫలాలను సంక్షేమం ద్వారా ప్రజలకు పంచుతామని చెప్పాం. ఆ మాటను ప్రజలు విశ్వసించే మాకు 94 శాతం స్ట్రైక్ రేట్‌తో అఖండ విజయాన్ని అందించారు. చెప్పినట్టుగానే సూపర్ సిక్స్‌ను విజయవంతంగా అమలు చేస్తున్నాం" అని తెలిపారు. దేశంలోనే అతిపెద్ద సంక్షేమ కార్యక్రమమైన పెన్షన్ల పథకం ద్వారా 64 లక్షల మందికి లబ్ధి చేకూరుస్తున్నామని, 'తల్లికి వందనం'తో ప్రతి విద్యార్థికీ ఆర్థిక చేయూత అందిస్తున్నామని వివరించారు. 'స్త్రీశక్తి' పథకం కింద ఉచిత బస్సు ప్రయాణాన్ని విమర్శించిన వారికి దాని విజయమే సమాధానం చెప్పిందన్నారు. ఈ పథకం వల్ల ఆర్టీసీలో ఆక్యుపెన్సీ 90 శాతానికి పెరిగిందని, ఇందుకు కృషి చేసిన ఆర్టీసీ సిబ్బందిని అభినందించారు. దీపం-2 ద్వారా ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు, అన్నదాత సుఖీభవ కింద తొలి విడతగా రూ.7 వేలు అందించామని, అక్టోబర్ 1న ఆటో డ్రైవర్లకు రూ.15 వేలు అందజేస్తామని ప్రకటించారు.

డబుల్ ఇంజిన్ సర్కార్‌తో డబుల్ డిజిట్ గ్రోత్

"డబుల్ ఇంజిన్ సర్కార్‌తో డబుల్ డిజిట్ గ్రోత్ సాధించాలన్నదే మా లక్ష్యం," అని చంద్రబాబు స్పష్టం చేశారు. 2047 నాటికి 15 శాతం వృద్ధి రేటు సాధించాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఈ ఏడాది రాష్ట్ర తలసరి ఆదాయాన్ని రూ.3.47 లక్షలకు, 2029 నాటికి జీఎస్‌డీపీని రూ.29 లక్షల కోట్లకు, తలసరి ఆదాయాన్ని రూ.4.67 లక్షలకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచంలోనే అగ్రగామిగా నిలవాలని ఆకాంక్షించారు. కేంద్రం రూపొందించిన 'వికసిత్ భారత్ 2047'కు అనుగుణంగా రాష్ట్రం 'స్వర్ణాంధ్ర విజన్ 2047'ను రూపొందించిందని, ఈ విజన్ డాక్యుమెంటే అధికారులందరికీ భగవద్గీత, బైబిల్, ఖురాన్ కావాలని ఆయన పిలుపునిచ్చారు.

పాలనాపరమైన కీలక ఆదేశాలు

గత ప్రభుత్వ హయాంలో రెవెన్యూ వ్యవస్థను చిన్నాభిన్నం చేశారని, వారసత్వ ఆస్తులను సైతం కబ్జా చేసే దుస్థితి తలెత్తిందని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. భూ వివాదాలకు ఆస్కారం లేకుండా, రిజిస్ట్రేషన్ పత్రాలను ట్యాంపర్ చేయకుండా పటిష్ఠమైన వ్యవస్థను రూపొందించాలని ఆదేశించారు. జీఎస్టీ రెండో దశ సంస్కరణల ఫలాలు ప్రజలందరికీ చేరేలా నెల రోజుల పాటు ప్రత్యేక ప్రచార కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. జాతీయ, రాష్ట్ర రహదారులపై గుంతలు లేకుండా చూడాలని, లాజిస్టిక్స్ వ్యయాన్ని తగ్గించాలని, మానవ వనరుల నైపుణ్యం పెంచాలని ఆదేశించారు. స్వచ్ఛాంధ్ర, సర్క్యులర్ ఎకానమీ, కాలుష్యరహిత పర్యావరణం, ఐటీ సేవల అభివృద్ధి వంటి అంశాలపై దృష్టి సారించాలని కోరారు. ఈ సమావేశంలో మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మంచిర్యాలలో "వందే భారత్"
## రైలును ప్రారంభించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

మొదటి పేజి తరువాయి

ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు రాష్ట్ర మంత్రి జి.వివేక్, స్థానిక ఎంపీ వంశీకృష్ణ, ఎమ్మెల్సీ అంజిరెడ్డి పాల్గొని.. జెండా ఊపి వందే భారత్ రైలును ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు తరలివచ్చారు. జై బీజేపీ, జై బండి సంజయ్ నినాదాలతో మంచిర్యాల రైల్వే స్టేషన్ మారుమోగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ బండి సంజయ్ సహకారంతోనే మంచిర్యాలలో వందే భారత్ రైలు హాల్టింగ్ వచ్చిందని చెప్పారు. ప్రస్తుతం మంచిర్యాలలో ఫుట్ ఓవర్ బ్రిడ్జి లేక ప్రజలు అల్లాడుతున్నారని, ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ఫుట్ ఓవర్ బ్రిడ్జిని మంజూరు చేయాలని కేంద్ర, రాష్ట్ర మంత్రులను కోరారు. అనంతరం బండి సంజయ్ మాట్లాడుతూ.. భారతీయ రైల్వే చరిత్రలో "వందే భారత్" చరిత్ర సృష్టిస్తోందన్నారు.2019 ఫిబ్రవరిలో మొదటి "వందే భారత్" రైలు ప్రారంభమవ్వగా.. నేడు దేశవ్యాప్తంగా 150 వందే భారత్ రైళ్లు నడుస్తున్నయని గుర్తు చేశారు. ఒక్కో వందే భారత్ రైలు తయారీకి 130 కోట్లు ఖర్చవుతుంది. మన రాష్ట్రంలో 5 వందే భారత్ రైళ్లు (సికింద్రాబాద్ - విశాఖపట్నం (2 రైళ్లు), సికింద్రాబాద్ - తిరుపతి (1 రైలు), కాచిగూడ - యశవంత్‌పూర్ (1 రైలు), సికింద్రాబాద్ - నాగపూర్ (1 రైలు)) నడుస్తున్నాయి. నేడు మన ప్రాంత ప్రజలకు సైతం నేటి నుంచి వందే భారత్ రైలు అందుబాటులోకి రావడం, నా చేతుల మీదుగా జెండా ఊపి ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా బండి సంజయ్ సంతోషం వ్యక్తం చేశారు.తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్రం ప్రత్యేక దృష్టి సారించింది. 2014 బడ్జెట్‌లో యూపీఏ ప్రభుత్వం తెలంగాణకు కేటాయించిన రైల్వే బడ్జెట్ ఎంతో తెలుసా? 258 కోట్లు మాత్రమే. మరి నేడు ఈ ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే రూ. 5,336 కోట్లు తెలంగాణలో రైల్వేలకు కేంద్రం కేటాయించిందని చెప్పుకొచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలనలో దేశంలోని రైల్వే స్టేషన్ల, రైల్వేల రూపురేఖలే మారిపోయినయని. ఒక్క తెలంగాణలోనే మొత్తం 40 రైల్వే ప్రాజెక్టుల నిర్మాణం వివిధ దశల్లో ఉన్నాయని. సుమారు 4,353.26 కి.మీ. మేరకు పనులు వేగంగా కొనసాగనున్నాయని, వీటి నిర్మాణం కోసం దాదాపు 80 వేల కోట్ల రూపాయలకు పైగా కేంద్రం ఖర్చు చేసేందుకు ప్రణాళికలు రూపొందించిందని అన్నారు. ఇప్పటికే గత పదేళ్లలో కేంద్రం 42 వేల కోట్ల రూపాయలకు పైగా తెలంగాణలోని రైల్వేల అభివృద్ధికి మోదీ ప్రభుత్వం ఖర్చు చేసిందని గుర్తు చేశారు.2014 ముందు వరకు భారతీయ రైల్వేలు, రైల్వే స్టేషన్ అంటే కంపు కొట్టే టాయిలెట్లు, అశుద్ధంతో నిండిపోయిన రైల్వే ట్రాక్‌లు, కనీస సౌకర్యాల్లేక ఇబ్బంది పడుతున్న జనం, ఎప్పుడు ట్రైన్ వస్తుందో తెలియక టెన్షన్ పడుతున్న ప్రయాణీకులే కనిపించే వాళ్ళు. కానీ మోదీ పాలనలో రైల్వే స్టేషన్ ల రూపురేఖలు మారుతున్నాయి. మొన్నా మధ్య చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభానికి పోతే షాక్ అయ్యా. అద్భుతంగా నిర్మించారు. ఎయిర్ పోర్ట్‌లా కన్పిస్తోంది. "అమృత్ భారత్" పథకం కింద రాష్ట్రంలోని 40 రైల్వే రైల్వే స్టేషన్లను దాదాపు రూ. 2,751 కోట్లు ఖర్చు చేసి అభివృద్ధి చేస్తున్నామని అన్నారు.ఏ దేశంలోనైనా రైల్వే, రోడ్లు, ఏవియేషన్ వ్యవస్థ బాగుపడితే ఆ దేశంలో ఆర్థిక వ్యవస్థ పరుగులు పెడుతుంది. ఈ విషయాన్ని గుర్తించిన మోదీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఈ రంగాలకు ఏటా లక్షలాది కోట్ల రూపాయలను ఖర్చు చేస్తోంది. తెలంగాణలో జాతీయ రహదారుల అభివృద్ధి కోసం గత 11 ఏళ్లలో లక్షన్నర కోట్ల రూపాయలు ఖర్చు చేసినం. అలాగే గత 11 ఏళ్లలో తెలంగాణలో రైల్వే అభివృద్ధి కోసం 30 వేల కోట్లకు పైగా ఖర్చు చేసినాము. ఇవన్నీ చేయడంవల్లే 11వ స్థానం నుండి 4వ స్థానానికి చేరిందంటే అందుకు కారణం మోదీ ప్రభుత్వ దూరదృష్టి, సమర్థ నాయకత్వంవల్లే రైల్వే శాఖ లాభాల బాటలో నడుస్తుంది.అతి త్వరలో రూ.3.5 కోట్ల వ్యయంతో మంచిర్యాలలో ఫుట్ ఓవర్ బ్రిడ్జిని మంజూరు చేస్తానని ప్రజలకు బండి సంజయ్ శుభవార్తను అందించారు. మంచిర్యాల స్టేషన్‌కు అమృత్ భారత్ పథకం కింద రూ.26 కోట్లు ఖర్చు చేస్తున్నామని, అతి త్వరలో మంచిర్యాలను ఎయిర్ పోర్టులో మారుస్తామని, మంచిర్యాలతో తనకు మంచి అనుబంధం ఉందని అన్నారు. రాజకీయాలను పక్కనపెట్టి కేంద్ర, రాష్ట్రాలు సమన్వయంతో అభివృద్ధి కోసం మంత్రి వివేక్‌ను కోరుతున్నానని, దయచేసి కేంద్రాన్ని తిట్టడం ఆపాలని కాంగ్రెస్ మంత్రులకు చెప్పాలని.. రాష్ట్రానికి సహకరిస్తున్న ప్రధానమంత్రి మోడీ, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ లకు ధన్యవాదాలు చెప్పాలని ఈ సందర్భంగా బండి సంజయ్ చెప్పుకొచ్చారు.ం

## నాలాపై ఉన్న 145 ఇళ్లు..
## అడ్డుగా ఉన్న ఇళ్లు తొలగిస్తాం..!

మొదటి పేజి తరువాయి

ఈ క్రమంలో ఆసిఫ్‌నగర్‌లోని మాంగర్‌బస్తీ ప్రాంతం అతలాకుతలమైంది. వరద నీటికి ఇద్దరు కొట్టుకుపోవడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఆ ఘటనతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. జిల్లా కలెక్టర్ హరిచందన, హైడ్రా కమిషనర్ రంగనాథ్ తక్షణమే రంగంలోకి దిగారు. మాంగర్‌బస్తీ ప్రాంతాన్ని ప్రత్యక్షంగా సందర్శించి, అక్కడి పరిస్థితిని సమీక్షించారు. ప్రజలకు జరిగిన ఇబ్బందులను తెలుసుకొని, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు మళ్లీ జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. దీనికి సంబంధించి స్పష్టమైన యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేస్తున్నట్టు వెల్లడించారు. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మాంగర్‌బస్తీ మాత్రమే కాదు, హైదరాబాద్‌లోని అనేక ప్రాంతాల్లో నాలాలు కబ్జాకు గురయ్యాయని ఆయన పేర్కొన్నారు. అలాంటి కబ్జాలు ఉండటం వల్లే ఫ్లాష్‌ఫ్లడ్స్ రూపంలో విపత్తులు సంభవిస్తున్నాయని గుర్తుచేశారు. మాంగర్‌బస్తీ ఘటన మళ్లీ పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవడమే హైడ్రా ప్రధాన లక్ష్యమని అన్నారు. హైదరాబాద్‌లో హైడ్రా వ్యవస్థ ప్రాధాన్యత ప్రజలకు ఇప్పుడు బాగా అర్థమవుతోందని రంగనాథ్ వివరించారు. అంతేకాదు, ఈ మోడల్‌ను చూసి ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో కూడా హైడ్రా తరహా వ్యవస్థ అవసరమన్న డిమాండ్ వస్తోందని తెలిపారు. మాంగర్‌బస్తీ పరిస్థితిపై జిల్లా కలెక్టర్ హరిచందన మాట్లాడుతూ, ఆ ప్రాంతంలో 145 ఇళ్లు నాలాపైనే నిర్మించబడ్డాయని తెలిపారు. స్థానికులు ముందుకొస్తే, వారికి ప్రభుత్వ పథకంలో అందించే ఇందిరమ్మ ఇళ్లకు తరలిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా త్వరితగతిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ కూడా దీనిపై స్పందిస్తూ, మాంగర్‌బస్తీ సమస్యకు వారంరోజుల్లో పరిష్కారం చూపుతామని చెప్పారు. నాలాకు అడ్డుగా ఉన్న నాలుగైదు ఇళ్లను తొలగిస్తామని స్పష్టం చేశారు. అయితే, అన్ని ఇళ్లను తొలగిస్తారని భయపడాల్సిన అవసరం లేదని, ప్రజల ఇళ్లను కూల్చేయాలన్న ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదని ఆయన స్పష్టం చేశారు. మాంగర్‌బస్తీ ఘటనతో ప్రభుత్వ యంత్రాంగం కదిలిపోయింది. నాలాల కబ్జాలు, అనధికార నిర్మాణాలు, వర్షాకాలంలో పునరావృతమయ్యే వరద సమస్యలపై సమగ్ర చర్యలు తీసుకోవాలని అధికారులు తేల్చుకున్నారు. వచ్చే వారాల్లో స్పష్టమైన చర్యలు అమలులోకి వస్తాయని, ప్రజలు నమ్మకంగా ఉండాలని సూచించారు.

## వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై
## సుప్రీంకోర్టు మధ్యంతర తీర్పు

మొదటి పేజి తరువాయి

మధ్యంతరంగా స్టే  విధించింది. పలు రాష్ట్రాల నుంచి దాఖలైన పిటిషన్లలో, సవరణలు మౌలిక హక్కులకు విరుద్ధమని, ప్రజాస్వామ్యానికి భంగం కలిగిస్తున్నాయని ఆరోపణలు వచ్చాయి.

వివాదాస్పద సెక్షన్లపై..

సుప్రీంకోర్టు వక్ఫ్ సవరణ చట్టం 2025లోని కొన్ని నిబంధనల అమలును తాత్కాలికంగా నిలిపివేసింది. చట్టం మొత్తం చెల్లుబాటు అవుతుందని, కానీ కొన్ని వివాదాస్పద సెక్షన్లపై స్టే విధించినట్లు సీజేఐ బీఆర్ గవాయ్ తెలిపారు.

నిలిపివేయబడిన నిబంధనలు:

సెక్షన్ 3: ఆస్తిని వక్ఫ్‌కు దానం చేయాలంటే కనీసం 5 సంవత్సరాలు ఇస్లాం ఆచరించి ఉండాలన్న నిబంధన నిలిపివేయబడింది. ఎందుకంటే, దీన్ని అమలు చేయడానికి సరైన నియమాలు లేకపోతే అధికార దుర్వినియోగం జరిగే అవకాశం ఉంది.సెక్షన్ 2  : నియమిత అధికారి నివేదిక ఇచ్చే వరకు ఆస్తిని వక్ఫ్ ఆస్తిగా పరిగణించరాదన్న నిబంధన నిలిపివేయబడింది. ఎందుకంటే, ఆస్తి హక్కులపై కార్యనిర్వాహక అధికారి తీర్పు ఇవ్వలేరు. సెక్షన్ (3): రెవెన్యూ రికార్డుల్లో మార్పులు చేసే అధికారం కలెక్టర్‌కు ఇవ్వడం అధికార విభజనకు వ్యతిరేకం. అధికారుల తుది నివేదిక వచ్చే వరకు ఆస్తి హక్కులు ప్రభావితం కావు.

### ఇతర ముఖ్య నిబంధనలు:

వక్ఫ్ బోర్డులో నలుగురి కంటే ఎక్కువ మంది ముస్లిం కాని సభ్యులు ఉండకూడదు. రాష్ట్ర స్థాయిలో ముగ్గురి కంటే ఎక్కువ ఉండరాదు.వక్ఫ్ బోర్డు ఎక్స్-ఆఫీసియో అధికారి ముస్లిం సమాజానికి చెందినవారై ఉండాలి.వక్ఫ్ బోర్డు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్   ముస్లిం సమాజానికి చెందినవారై ఉండాలని సుప్రీంకోర్టు సూచించింది. ముస్లిం కాని వ్యక్తిని %జజూా%గా నియమించే సవరణను మాత్రం నిలిపివేయలేదు.తుది తీర్పు వచ్చే వరకు వక్ఫ్ ఆస్తుల హక్కులు, స్వాధీనం ప్రభావితం కావు.

### సుప్రీంకోర్టు వ్యాఖ్యలు:

1923 నుంచి వక్ఫ్ చట్టాల చరిత్రను పరిశీలించామని, మొత్తం చట్టాన్ని నిలిపివేయడానికి తగిన ఆధారాలు లేవని సీజేఐ బిఆర్ గవాయ్ తెలిపారు. చట్టం రాజ్యాంగబద్ధమనే అనుమానాన్ని ఎల్లప్పుడూ ముందు ఉంచుతామని, అత్యంత అరుదైన సందర్భాల్లోనే అమలును నిలిపివేస్తామని వెల్లడించారు.మొత్తానికి వక్ఫ్ సవరణ చట్టం 2025 మొత్తం చెల్లుబాటు అవుతుంది. కానీ సెక్షన్ 3(%తీ), 2(ఛ), 3జ% వంటి వివాదాస్పద నిబంధనలు రాష్ట్ర ప్రభుత్వాలు తగిన నియమాలు రూపొందించే వరకు అమలులో ఉండవు.

## రాష్ట్రంలో వీధిదీపాల నిర్వహణకు కొత్త దిశ..

మొదటి పేజి తరువాయి

ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేమ నరేందర్‌రెడ్డి, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎంఓ కార్యదర్శి మాణిక్ రాజ్, పంచాయతీ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్, మున్సిపల్ శాఖ కార్యదర్శి శ్రీదేవి, కోర్ అర్బన్ ఏరియా మున్సిపల్ సెక్రటరీ ఇలంబర్తి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్‌తో పాటు అనేక ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో వీధిదీపాల ఏర్పాటు, నిర్వహణ కోసం పెద్ద కంపెనీల నుండి టెండర్లను పిలవాలని సూచించారు. దీనివల్ల పారదర్శకత పెరిగి, సేవల నాణ్యత మెరుగుపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. అలాగే, వీధిదీపాల కోసం సౌరశక్తి వినియోగం సాధ్యాసాధ్యాలను లోతుగా పరిశీలించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. వీధిదీపాల పనితీరును నిర్ధారించడానికి ఐఐటీ వంటి ప్రతిష్టాత్మక సంస్థలతో థర్డ్ పార్టీ ఆడిట్ చేయించాలని సీఎం ఆదేశించారు. అంతేకాకుండా, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని వీధిదీపాలను కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేసి, కేంద్రంగా పర్యవేక్షించే విధానాన్ని రూపొందించాలని సూచించారు. దీని ద్వారా ప్రతి దీపం స్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. వీధిదీపాల నిర్వహణలో ఆధునిక సాంకేతికతను ఉపయోగించాలని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. కృత్రిమ మేధస్సు  ద్వారా ఎప్పటికప్పుడు విశ్లేషణ జరిపి, సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కారాలు తీసుకోవాలని సూచించారు. సీఎం రేవంత్ ప్రకారం, గ్రామీణ ప్రాంతాల్లో వీధిదీపాల నిర్వహణను పూర్తిగా గ్రామపంచాయతీలకే అప్పగించాలని నిర్ణయించారు. సర్పంచ్‌లకు దీపాల ఏర్పాటు, నిర్వహణపై పూర్తి అధికారం ఇవ్వబడుతుంది. అయితే, ఈ పనులపై ఎంపీడీవో స్థాయిలో పర్యవేక్షణ ఉండాలని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి వీధిదీపం, ప్రతి పోల్‌పై సర్వే చేయాలని సీఎం ఆదేశించారు. దీని ద్వారా సమస్యలు, లోపాలు, అదనపు అవసరాలను గుర్తించి త్వరితగతిన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని అన్నారు. వీధిదీపాల వ్యవస్థను ఆధునీకరించడానికి తీసుకుంటున్న ఈ చర్యలు రాబోయే రోజుల్లో రాష్ట్రానికి ఒక మోడల్‌గా నిలుస్తాయని సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. పారదర్శక విధానాలు, సాంకేతిక ఆధారిత పర్యవేక్షణ, గ్రామీణ స్థాయి అధికారానికి బాధ్యత కల్పించడం ద్వారా వీధిదీపాల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించగలమన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

## ఈ విజయం బాధ్యత, సేవతో కూడిన
## ఉపాధ్యాయ వృత్తికి ఆరంభం: మంత్రి నారా లోకేశ్

ఆంధ్రప్రదేశ్‌లోని ఉపాధ్యాయ అభ్యర్థుల సుదీర్ఘ నిరీక్షణకు తెరపడింది. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మెగా డీఎస్సీ-2025 తుది ఎంపిక జాబితాను విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ విడుదల చేశారు. ఈ విషయాన్ని ఆయన తన అధికారిక 'ఎక్స్' ఖాతా ద్వారా వెల్లడించారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ, రికార్డు స్థాయిలో కేవలం 150 రోజుల్లోనే ఈ నియామక ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేశామని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు స్వీకరించిన వెంటనే మెగా డీఎస్సీ ఫైల్‌పైనే తొలి సంతకం చేసిన విషయాన్ని మంత్రి లోకేశ్ ఈ సందర్భంగా గుర్తుచేశారు.

ఆ హామీని నిలబెట్టుకుంటూ, పారదర్శకంగా నియామక ప్రక్రియను ముగించినట్లు పేర్కొన్నారు. తుది జాబితా సోమవారం ఉదయం 9:30 గంటల నుంచి అధికారిక వెబ్ సైట్ www.apdsc.apcfss.in లో అభ్యర్థులకు అందుబాటులో ఉంటుందని వెల్లడించారు. ఎంపికైన అభ్యర్థులకు మంత్రి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. "ఈ విజయం బాధ్యత, సేవతో కూడిన ఉపాధ్యాయ వృత్తికి ఆరంభం. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతూ, విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలి" అని ఆయన పిలుపునిచ్చారు. కొత్తగా విధుల్లో చేరనున్న ఉపాధ్యాయులకు మార్గనిర్దేశం చేయాలని సీనియర్ ఉపాధ్యాయులను కోరారు. ఈసారి అవకాశం దక్కించుకోలేని అభ్యర్థులు నిరుత్సాహపడొద్దని లోకేశ్ భరోసా ఇచ్చారు. "ఇచ్చిన హామీ ప్రకారం, ఇకపై ప్రతీ ఏటా డీఎస్సీ నిర్వహించడం జరుగుతుంది.

పట్టుదలతో సాధన కొనసాగించండి, అవకాశం తప్పకుండా వస్తుంది" అని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ మాట నిలబెట్టుకుంటూ ఇంత త్వరగా నియామక ప్రక్రియ పూర్తి చేయడంపై నిరుద్యోగ యువత హర్షం వ్యక్తం చేస్తోంది.

# సంపాదకీయం

## విద్యాధామాల్లో రెక్కలు తెగుతున్న స్వేచ్ఛ

ప్రతి ప్రశ్నకు సమాధానం కోసం మనం ఎఐను ఆశ్రయిస్తున్నప్పుడు సరైన ప్రశ్న అడిగేందుకు ఎఐ సహాయాన్ని పొందలేమూ? అశోక విశ్వవిద్యాలయ విద్యా కుటుంబానికి చెందిన బిఖ్‌చందాని లేఖను చదివినప్పుడు నా మనసులో మెదిలిన మొదటి ఆలోచన అది. బిఖ్‌చందాని బహిరంగంగా వ్యక్తం చేస్తున్న అభిప్రాయాలతో నేను విభేదిస్తున్నప్పటికీ ఆయన లేఖను సానుభూతితో చదివాను. ప్రథమ శ్రేణి లిబరల్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధిపరిచేందుకు, నిజంగా లాభాపేక్ష లేకుండా సకల వసతులు, సదుపాయాలు సమకూర్చిన అశోక విశ్వవిద్యాలయ వ్యవస్థాపకులు ప్రతి ఒక్కరి, ముఖ్యంగా దాని నుంచి తమ పిల్లలు లబ్ధి పొందుతున్న నా లాంటి తల్లిదండ్రుల గౌరవానికి సంపూర్ణంగా అర్హులు. బిఖ్‌చందాని ఒక అస్పష్టమైన, తప్పుడు తార్కికతతో కూడిన ప్రశ్న అడగడం నాకు విచారం కలిగించింది. 'లిబరల్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయాలు అన్నీ స్వతస్సిద్ధంగా క్రియాశీలమైనవా? క్రియాశీలత వాటి ముఖ్య కర్తవ్యమా?' కాదు అనేదే దీనికి ఇవ్వగల సమాధానం. అన్ని విశ్వవిద్యాలయాలు ఒకేలా ఎలా ఉంటాయి? ఇతర విశ్వవిద్యాలయాలు వ్యవహరిస్తున్న తీరుతెన్నులు 'అశోక'కు ఆదర్శమూ, ప్రమాణమూ ఎలా అవుతాయి? ఏది ఏమైనప్పటికీ ఒక విశ్వవిద్యాలయం స్వాభావిక క్రియాశీలతతో వ్యవహరించడమంటే ఏమిటి? విశ్వవిద్యాలయం ఒక సంస్థగా క్రియాశీల కార్యకర్తగా వ్యవహరించడం హాస్యాస్పదంగా ఉండదూ? బిఖ్‌చందాని ఈ ప్రశ్నను, తాను ధర్మకర్తగా ఉన్న విశ్వవిద్యాలయంలోని వందలాది అధ్యాపకుల%-% దేశంలోనే అత్యుత్తమమైనవారు%-% ను కాకుండా ఒక చాట్ బాక్స్‌ను అడగడం నన్ను విస్మయపరిచింది. బిఖ్‌చందాని అడగవలసిన ప్రశ్నలు: లిబరల్ ఆర్ట్స్ విద్య తన స్వభావ రీత్యా ఏదో ఒక విధమైన క్రియాశీలతను ప్రోత్సహిస్తుందా? అయినప్పుడు లిబరల్ ఆర్ట్స్ విద్యను బోధించే విశ్వవిద్యాలయం ఆ క్రియాశీలతతో ఎలా వ్యవహరించాలి? సమాజాన్ని బాధిస్తున్న సమస్యలను విశ్వవిద్యాలయ పాఠ్యాంశాలు, బోధనా పద్ధతులలో చేర్చడం ద్వారా వాటి పరిష్కారానికి క్రియాశీలంగా పని చేయాలా? అటువంటి నిమగ్నతను కేంపస్ సంస్కృతిలో ప్రోత్సహించాలా? కేంపస్‌లోను, కేంపస్ వెలుపల అటువంటి క్రియాశీల కార్యకలాపాలలో పాల్గొనేందుకు అధ్యాపకులు, విద్యార్థులు, బోధనేతర సిబ్బందిని అనుమతించాలా? ఇవన్నీ ఏ సంస్థకు అయినా, ముఖ్యంగా ఏ విద్యా సంస్థకు అయినా సాధారణ ప్రశ్నలే. ఉత్తమ విద్య ఏదైనా విద్యార్థులలో జిజ్ఞాసను పెంచాలి. ఉత్సుకత, ప్రశ్నించడం, విశాల దృక్పథం, విమర్శనాత్మక ఆలోచన, శ్రద్ధ, సృజనాత్మకతతో కూడిన విచారణ స్ఫూర్తిని పెంపొందించాలి. గ్రహించిన జ్ఞానాన్ని ప్రశ్నించడాన్ని, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక అధికారాన్ని నిలదీయడాన్ని నేర్పాలి. విద్య స్వతస్సిద్ధంగా విధ్వంసకమైనదని బ్రెజీలియన్ విద్యావేత్త, తత్వవేత్త %ఫ్రఖుబశ్రీశీ ఖీతీవఅతీవ% అన్నారు. ఈ విద్యా ధర్మాన్ని లిబరల్ ఆర్ట్స్ విద్య మరింత ముందుకు తీసుకెళుతుంది. తమ విమర్శనాత్మక ఆలోచనను సొంత జీవితాలకు, సమాజానికి వర్తింపచేసేలా విద్యార్థులను పురిగొల్పుతుంది. అందుకు అవసరమైన శిక్షణనిస్తుంది. తమలోను, తోటివారిలోను ఉన్న దురభిప్రాయాలు, సమాజంలోని ఆధిపత్యవర్గాల ప్రత్యేక హక్కులను ప్రశ్నించేలా చేస్తుంది. ప్రొఫెసర్ అలీఖాన్ మహమూదాబాద్ లాంటి రాజనీతి శాస్త్ర విద్యార్థులు, అధ్యాపకులు ఈ విషయంలో మరింత ముందుంటారు. రాజకీయ అధికార ప్రాబల్య ప్రాభవాలను నిత్యం నిశితంగా ప్రశ్నించడం వారి మేధో కర్తవ్యం కదా. లిబరల్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయం దేనికైనా వేయవలసిన ప్రశ్న ఇది: 'తన బోధనకు ముందున్న పరిస్థితులు, బోధన పర్యవసానాలతో విశ్వవిద్యాలయం ఎలా వ్యవహరించాలి? ఈ విద్యను బోధించేవారు విమర్శనాత్మకంగా, నిష్పాక్షికంగా, విశాల దృక్పథంతో ఆలోచించగలిగినవారు అయినప్పుడే నాణ్యమైన లిబరల్ ఆర్ట్స్ విద్య సమకూరుతుంది. బోధనా సంస్థ భావాల స్వేచ్ఛా వినిమయాన్ని ప్రోత్సహించడమనేది కూడా చాలా ముఖ్యం. మానవీయ శాస్త్రాల విద్య సొంత నిర్ణయాలు తీసుకోగల సామర్థ్యమున్నవారిని, తమ విశ్వాసాలకు అనుగుణంగా నిజజీవితంలో ప్రవర్తించగల దృఢ వ్యక్తిత్వమున్న వారిని రూపొందించేదిగా ఉండాలి. వ్యక్తుల వాస్తవ జీవితాలు, సమాజ సమష్టి జీవితం సంక్లిష్టమైనవి. అవి విసిరే సమస్యలు, సవాళ్లను క్రియాశీలంగా ఎదుర్కొనేందుకు అనుమతించకుండా, అందుకు దోహదం చేయకుండా ఒక లిబరల్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయంతో సహా ఏ విశ్వవిద్యాలయమైనా తన విద్యా బోధన విధ్యుక్త ధర్మాన్ని పరిపూర్తి చేయగలదా? సమాజ సమస్యల పరిష్కారానికి క్రియాశీల కృషిని పౌర ధర్మంగా గౌరవించాలి. ఇదే క్రియాశీలత అయితే లిబరల్ ఆర్ట్స్ విద్య, క్రియాశీలత మధ్య బొడ్డుతాడు సంబంధమున్నదని గుర్తించాలి, అంగీకరించాలి. ఒక విశ్వవిద్యాలయం ఏదో ఒక తరహా పక్షపాతాన్ని పెంపొందించాలని నేను చెప్పడం లేదు. పోటీ దృక్పథాలు, భావజాలాలకు సమ ప్రాధాన్యం లభించేలా చూడాలి. మహమూదాబాద్ లాంటి అధ్యాపకుల రాజకీయ విశ్వాసాలు చర్చనీయాంశాలుగా ఉన్నంతవరకు అవి విద్యకు ఆటంకం కాబోవు. పక్షపాత దృక్పథంతో సిద్ధాంతాలను విద్యార్థుల మనసుల్లోకి ఎక్కించడం, వాటిని సహజ వివేకంగా ఆమోదించడం సరికాదు, అటువంటి క్రియాశీలతకు నియమ నిబంధనలు ఉండాల్సిన అవసరమున్నది. సంస్థాగత ప్రదేశాలలో ఏ తరహా, ఏ రీతి క్రియాశీలతను అనుమతించాలి, ప్రోత్సహించాలి అనే విషయమై విశ్వవిద్యాలయాలు స్పష్టమైన హద్దులు ఏర్పరచుకోవచ్చు. అయితే విమర్శనాత్మక ఆలోచనను, పౌర చర్య (సివిక్ యాక్షన్)ను వేరుపరచడం వల్ల లిబరల్ ఆర్ట్స్ విద్య పరమ లక్ష్యమే నిష్ఫలమవుతుంది. ప్రత్యామ్నాయ దృక్కోణాలను

# ఎవరెంత చెడగొట్టాలని చూసినా..!



ఎమర్జెన్సీ విధింపులో కీలక పాత్రధారైన సిద్ధార్థ శంకర్ రే, షా కమిషన్ ముందు ఇందిరా గాంధీకి వ్యతిరేకంగా సాక్ష్యమిచ్చి బయటకు వస్తూ, అదే రోజు విచారణకు హాజరవుతున్న మాజీ ప్రధానికి ఎదురుపడి 'ఇవాళ మీరెంతో అందంగా కనపడుతున్నార'ని అనగానే, 'అవును నువ్వు ఎంత చెడగొట్టాలని చూసినా కూడా..' అని ఇందిరా గాంధీ ఘాటుగా బదులిచ్చి కమిషన్ విచారణ గదిలోకి వెళ్లిపోయిందట. బుధవారం బూర్గుల భవన్ ముందున్న రోడ్లన్నింటినీ ముంచేసిన జన ప్రవాహాన్ని గమనించిన తర్వాత కుసంస్కార సర్కార్ ఎన్ని విశ్వప్రయత్నాలు చేసినా, కేసీఆర్ కీర్తికి ఇసుమంత కళంకం కూడా అంటించజాలదని అర్థమైపోయింది. ఎర్రవల్లి నుంచి కేసీఆర్ వెళ్లకముందే బీఆర్‌కే భవన్ ముందు ఇసుకేస్తే రాలనంత జనం పోగయ్యారు. నినాదాలు చేస్తూ, మధ్యలో సర్కార్‌కు శాపనార్థాలు పెడుతూ ఊగిపోతున్నారు. ఆ జనంలో నాకెదురుపడ్డ కొల్లాపూర్ నియోజకవర్గంలోని సోమశిల గ్రామం నుంచి వచ్చిన జములయ్య 'రైతు రెక్కల కష్టం చూసే సీఎం ఎవడైనా ఇట్ల కోడీకలు లెక్క పెడతడా?, ఒకవేళ పది పైన పడ్డ అటీటైందాన్ని సరిచేస్తడు గాని' అని విషాచరణ నడిపిస్తున్న రేవంత్ సర్కార్‌ను ఈసడించుకున్నడు. శ్రీశైలం జలాశయ బ్యాక్ వాటర్ ముంపు గ్రామమైన, ఎన్నో పోరాటాలు, సంచలన విషాదాల గతాన్ని కలిగిన సోమశిల నుంచొచ్చిన సీఎం సొంత జిల్లా సామాన్యుడెంత లోతుగా ఆలోచిస్తున్నాడో కదా?. అదీ జీవితం నేర్పిన అనుభవం, సంఘర్షణ అలవర్చిన పరిజ్ఞానం. అందుకే నీటి అవసరాన్ని ఒక్క వాక్యంలో వెల్లడించాడు. కేసీఆర్ ఘోష్ కమిషన్ విచారణకు హాజరవుతాడా లేదా? హాజరైతే ఎం చెప్తాడు? ఈ ఉబలాటం కాంగ్రెస్ పార్టీ పెద్దలకు మాత్రమే ఉండింది. ఏడాదిన్నరగా కమిషన్‌లపై ఆశలు పెంచుకొని, కాంగ్రెస్ సర్కార్ పెంచుకున్న రాజకీయ ఊహలను గమనించిన రాష్ట్రంలోని రైతులు మాత్రం పూర్తిగా భిన్నాభిప్రాయాన్ని స్థిరపరుచుకొని ఉన్నారు. అదే బూర్గుల భవన్ పరిసరాల్లో, తెలంగాణ రాష్ట్ర పల్లెల్లో బుధవారం ప్రస్ఫుటంగా కనిపించింది. అసలు తెలంగాణ భౌగోళికంగానే కాక సామాజికంగా కూడా దేశంలో భిన్నమైన చారిత్రక వాస్తవికతను కలిగి ఉన్నదని అర్థం చేసుకునే లోతైన దృక్పథం కాంగ్రెస్ సర్కార్‌కు ఎక్కడిది? అందుకే ప్రభుత్వ లక్ష్యాలు, పాలనా వ్యవస్థ నిర్వహణ తదితర మౌలిక అంశాల్లోనే తప్పటడుగులు వేసింది. కాకతీయులు ముందుచూపుతో నిర్మించిన తెలంగాణలో గొలుసుకట్టు చెరువుల వంటి నీటి వనరుల నిర్మాణాలను మనం మరే ఇతర రాష్ట్రాల్లో చూడలేం. కాళేశ్వరంపై ఏడాదిన్నర కాలంగా అనేక కోణాల్లో చర్చ జరిగింది. అలాగే మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలపైనా సర్కార్ ఎంత విష ప్రచారం చెయ్యాలో అంతా చేసేసింది. అన్నీ విన్న తర్వాతే, రెండు ప్రభుత్వాలను పోల్చుకున్న తర్వాతే ప్రజలు స్పష్టాతి స్పష్టంగా మళ్లీ కేసీఆర్ కావాలనే నిర్ణయానికి వచ్చేశారు. చెరువులు, వాటి దీర్ఘకాలిక ఆర్థిక, సామాజిక లక్ష్యాల పట్ల స్పష్టమైన శాస్త్రీయ దృక్పథం ఉందికాబట్టే ఆనాడే వ్యయాలు, లాభాల అంచనాల పరిధిని దాటి గొలుసుకట్టు చెరువులు నిర్మించారు. అవి సాధించిన దీర్ఘకాలిక ఫలితాలను ఏ లెక్కల్లో ప్రస్తుత సర్కార్‌లు అంచనా వేయగలవు? అవి ఏ ప్రభుత్వాలకు అందని, ప్రజల జీవితానుభవంలో ఇమిడిపోయిన అనునిత్య ఆధారిత నిర్మాణాలుగా మారాయి. కానీ, తెగిపోయిన, పూడిపోయిన ఏ కొన్ని చెరువులనో పరిగణనలోకి తీసుకొని కాకతీయుల శ్రమ వెనుక మరేదో ప్రయోజనం దాగి ఉన్నదని నిందించడం మూర?త్వమే అవుతుంది కదా! విజ్ఞులైన, జనాల పట్ల పట్టింపున్న కేసీఆర్ లాంటి పాలకులు మిషన్ కాకతీయ లాంటి పథకం ద్వారా తిరిగి వాటికి జీవం పోసి, కాళేశ్వరం వంటి వాటితో అమరత్వం కల్పించి, సామాజిక శాశ్వత సంపదగా స్థిరపరుస్తారు.అంతేకానీ, రేవంత్ సర్కార్‌లా సాంకేతిక లోపాలనో, ఒకటో రెండో నిర్మాణానంతర ప్రమాదాలనో అడ్డం పెట్టుకొని ప్రజల వారసత్వ వనరులను, నిర్మాణాలను శిథిలమయ్యేలా కుట్రలు చేయరు. రేవంత్ సర్కార్ ఎంచుకున్న విధ్వంసక విధానమే స్వల్పకాలంలో హాస్యాస్పద సర్కార్‌గా నవ్వులపాలైపోవడానికి కారణమైంది. చరిత్రలో చాలా ప్రభుత్వాలు పాలనలో విఫలమవుతుంటాయి కానీ, కాంగ్రెస్ గవర్నమెంట్ మాత్రం ఫెయిల్యూర్ గానే కాక, జనం దృష్టిలో జోకర్ గవర్నమెంట్‌గా ముద్రపడిపోయింది. సుదీర్ఘకాలం అమానవీయ ధోరణితో ఏలిన సర్కార్‌లు, తెలంగాణలో అమలుచేసిన విధ్వంసక నమూనా వల్ల ఎంత నెత్తురు పారిందో, ఎన్ని వేలమంది విలువైన జీవితాలను కోల్పోయారో నాయకులు మరిచిపోయినా ప్రజలు ఎప్పటికీ మరిచిపోలేరు. కొన్నిసార్లు జనాభిప్రాయంలో తొట్రుపాటు దొర్లొచ్చు కానీ బేరీజు వేసుకున్న తర్వాత స్థిరమైన అభిప్రాయానికే వస్తారు. దానివల్లనే మొన్న బూర్గుల భవన్ ముందు హుస్నాబాద్ నుంచి వచ్చిన లక్ష్మీ నారాయణ 'చేతబడి చేసినట్టు చెరువులు పాడుపడ్డ నాడు పడిన కష్టాలు కాంగ్రెస్ సర్కారొల్లకేం ఎరుక? కేసీఆర్ రాకుంటే తెలంగాణ వల్లకాడయ్యేపోయేది' అని మా అందరితో గట్టిగా అరుస్తూ పంచుకున్నాడు. ఆ మాటకొస్తే వానకాలం పంట పనులు ప్రారంభమైన సందర్భంగా పొలాల్లో, అవసరాలల్లో కలుస్తున్న గ్రామాలు కేసీఆర్ పేరు తీయకుండా ఒళ్లు వంచడమే లేదు. అదే సమయంలో హీరో గురించి చర్చిస్తున్న సందర్భంలో విలన్ వికృతాలు కూడా మాటల్లో దొర్లినట్టు రేవంత్ ప్రభుత్వ పతితనంపై కూడా ముచ్చటించుకుంటున్నారు. ఎక్కడ గుమిగూడినా గుడ్డి సర్కార్‌ను దునుమాడుతూనే ఉన్నారు. ఇటీవల సర్కార్ సన్నబియ్యం కోసం క్యూలో నిలబడిన రైతులు మూకుమ్మడిగా రేవంత్ రెడ్డి సర్కార్‌పై ఎలా దుమ్మెత్తి పోస్తున్నారో వాళ్ల మధ్యలో ఉండి వినొచ్చిన హాలియా మండల వాసి సైదులు మొన్న ఒక మిత్రుడి పెళ్లిలో వివరిస్తుంటే ఆశ్చర్యం కలిగింది. ఈ హస్తం ప్రభుత్వం ఏ తాయిలాలు పంచినా, విరిగిన ప్రజల మనసులను తిరిగి గెలుచుకోలేదన్నది క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎవరికైనా సులభంగానే అర్థమైపోతున్నది. రాష్ట్ర రైతుల అవసరాలను పట్టించుకోకపోగా, కేసీఆర్‌పై కక్షసాధింపు చర్యలకు దిగుతుండటం కూడా తెలంగాణ పల్లెల్లో ప్రభుత్వంపై వికారాన్ని పెంచుతున్నది. పైగా తుమ్మల వంటి అహంకార, పొంగులేటి వంటి అక్రమార్జిత మంత్రులు కాళేశ్వరం, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పథకాలపై నిత్యం నోరు పారేసుకోవడం వల్ల కూడా ప్రజల్లో కాంగ్రెస్ సర్కార్‌పై వెగటు పెరగటానికి కారణం అవుతున్నాయి. కాళేశ్వరంపై ఏడాదిన్నర కాలంగా అనేక కోణాల్లో చర్చ జరిగింది. అలాగే మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలపైనా సర్కార్ ఎంత విష ప్రచారం చెయ్యాలో అంతా చేసేసింది. అన్నీ విన్న తర్వాతే, రెండు ప్రభుత్వాలను పోల్చుకున్న తర్వాతే ప్రజలు స్పష్టాతి స్పష్టంగా మళ్లీ కేసీఆర్ కావాలనే నిర్ణయానికి వచ్చేశారు. దేశంలో ఇందిరాగాంధీ, అద్వానీ, పీవీ, కరుణానిధి, ఎన్టీఆర్ అంతెందుకు మోదీ, అమిత్ షా ఇలా అనేకమంది నేతలు వివాదాస్పద తీవ్ర ఆరోపణలపై కమిషన్‌ల విచారణకు హాజరయ్యారు. బహుశా తొలిసారి బహుళ ప్రజా ప్రయోజన భారీ చారిత్రక పథకం అమలుపరిచి కేసీఆర్ కమిషన్ విచారణకు హాజరయ్యారు. జస్టిస్ షా కమిషన్ నుంచి రంజిత్ సింగ్ సర్కారియా కమిషన్ వరకు సాగిన విచారణలు లక్ష్యాలు ప్రత్యేకమైనవి. కానీ, తెలంగాణ రాష్ట్రంలో ఘోష్ కమిషన్ విచారణే సామాజిక, సామూహిక ప్రయోజనానికి, నేరాన్ని ఆపాదించే దిశగా నడుస్తున్నది. ఘోష్ కమిషన్ ఘోస్ట్ గవర్నమెంట్ కనుసన్నల్లోనే ఒకవేళ తుది నివేదిక రూపొందిస్తే, భవిష్యత్ సర్కార్‌లకు ఫ్యాక్షన్ సంస్కారాన్ని అందించిన అన్యాయ ప్రక్రియగా అపఖ్యాతి మూటగట్టుకుంటుంది. ఘోష్ కమిషన్ విచారణకు కేసీఆర్ హాజరైన బుధవారం సాయంత్రమే ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి మీడియా సమావేశంలో వెళ్లగక్కిన అక్కసును పరిశీలిస్తే, సర్కార్ విషాచరణ ఎవరికైనా అసహ్యం కలిగించకమానదు. ఈ తతంగాలెన్ని నడిచినా, తెలంగాణ తలరాతను మార్చిన నిర్మాతగా కేసీఆర్ చరిత్రను ఇంకా బలంగా చర్చలో ఉంచగలవే గానీ పలుచన చెయ్యజాలవు.

ఎమర్జెన్సీ విధింపులో కీలక పాత్రధారైన సిద్ధార్థ శంకర్ రే, షా కమిషన్ ముందు ఇందిరా గాంధీకి వ్యతిరేకంగా సాక్ష్యమిచ్చి బయటకు వస్తూ, అదే రోజు విచారణకు హాజరవుతున్న మాజీ ప్రధానికి ఎదురుపడి 'ఇవాళ మీరెంతో అందంగా కనపడుతున్నార'ని అనగానే, 'అవును నువ్వు ఎంత చెడగొట్టాలని చూసినా కూడా..' అని ఇందిరా గాంధీ ఘాటుగా బదులిచ్చి కమిషన్ విచారణ గదిలోకి వెళ్లిపోయిందట. బుధవారం బూర్గుల భవన్ ముందున్న రోడ్లన్నింటినీ ముంచేసిన జన ప్రవాహాన్ని గమనించిన తర్వాత కుసంస్కార సర్కార్ ఎన్ని విశ్వప్రయత్నాలు చేసినా, కేసీఆర్ కీర్తికి ఇసుమంత కళంకం కూడా అంటించజాలదని అర్థమైపోయింది. ఎర్రవల్లి నుంచి కేసీఆర్ వెళ్లకముందే బీఆర్‌కే భవన్ ముందు ఇసుకేస్తే రాలనంత జనం పోగయ్యారు. నినాదాలు చేస్తూ, మధ్యలో సర్కార్‌కు శాపనార్థాలు పెడుతూ ఊగిపోతున్నారు. ఆ జనంలో నాకెదురుపడ్డ కొల్లాపూర్ నియోజకవర్గంలోని సోమశిల గ్రామం నుంచి వచ్చిన జములయ్య 'రైతు రెక్కల కష్టం చూసే సీఎం ఎవడైనా ఇట్ల కోడీకలు లెక్క పెడతడా?, ఒకవేళ పది పైన పడ్డ అటీటైందాన్ని సరిచేస్తడు గాని' అని విషాచరణ నడిపిస్తున్న రేవంత్ సర్కార్‌ను ఈసడించుకున్నడు. శ్రీశైలం జలాశయ బ్యాక్ వాటర్ ముంపు గ్రామమైన, ఎన్నో పోరాటాలు, సంచలన విషాదాల గతాన్ని కలిగిన సోమశిల నుంచొచ్చిన సీఎం సొంత జిల్లా సామాన్యుడెంత లోతుగా ఆలోచిస్తున్నాడో కదా?. అదీ జీవితం నేర్పిన అనుభవం, సంఘర్షణ అలవర్చిన పరిజ్ఞానం. అందుకే నీటి అవసరాన్ని ఒక్క వాక్యంలో వెల్లడించాడు. కేసీఆర్ ఘోష్ కమిషన్ విచారణకు హాజరవుతాడా లేదా? హాజరైతే ఎం చెప్తాడు? ఈ ఉబలాటం కాంగ్రెస్ పార్టీ పెద్దలకు మాత్రమే ఉండింది. ఏడాదిన్నరగా కమిషన్‌లపై ఆశలు పెంచుకొని, కాంగ్రెస్ సర్కార్ పెంచుకున్న రాజకీయ ఊహలను గమనించిన రాష్ట్రంలోని రైతులు మాత్రం పూర్తిగా భిన్నాభిప్రాయాన్ని స్థిరపరుచుకొని ఉన్నారు. అదే బూర్గుల భవన్ పరిసరాల్లో, తెలంగాణ రాష్ట్ర పల్లెల్లో బుధవారం ప్రస్ఫుటంగా కనిపించింది. అసలు తెలంగాణ భౌగోళికంగానే కాక సామాజికంగా కూడా దేశంలో భిన్నమైన చారిత్రక వాస్తవికతను కలిగి ఉన్నదని అర్థం చేసుకునే లోతైన దృక్పథం కాంగ్రెస్ సర్కార్‌కు ఎక్కడిది? అందుకే ప్రభుత్వ లక్ష్యాలు, పాలనా వ్యవస్థ నిర్వహణ తదితర మౌలిక అంశాల్లోనే తప్పటడుగులు వేసింది. కాకతీయులు ముందుచూపుతో నిర్మించిన తెలంగాణలో గొలుసుకట్టు చెరువుల వంటి నీటి వనరుల నిర్మాణాలను మనం మరే ఇతర రాష్ట్రాల్లో చూడలేం. కాళేశ్వరంపై ఏడాదిన్నర కాలంగా అనేక కోణాల్లో చర్చ జరిగింది. అలాగే మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలపైనా సర్కార్ ఎంత విష ప్రచారం చెయ్యాలో అంతా చేసేసింది. అన్నీ విన్న తర్వాతే, రెండు ప్రభుత్వాలను పోల్చుకున్న తర్వాతే ప్రజలు స్పష్టాతి స్పష్టంగా మళ్లీ కేసీఆర్ కావాలనే నిర్ణయానికి వచ్చేశారు. చెరువులు, వాటి దీర్ఘకాలిక ఆర్థిక, సామాజిక లక్ష్యాల పట్ల స్పష్టమైన శాస్త్రీయ దృక్పథం ఉందికాబట్టే ఆనాడే వ్యయాలు, లాభాల అంచనాల పరిధిని దాటి గొలుసుకట్టు చెరువులు నిర్మించారు. అవి సాధించిన దీర్ఘకాలిక ఫలితాలను ఏ లెక్కల్లో ప్రస్తుత సర్కార్‌లు అంచనా వేయగలవు? అవి ఏ ప్రభుత్వాలకు అందని, ప్రజల జీవితానుభవంలో ఇమిడిపోయిన అనునిత్య ఆధారిత నిర్మాణాలుగా మారాయి. కానీ, తెగిపోయిన, పూడిపోయిన ఏ కొన్ని చెరువులనో పరిగణనలోకి తీసుకొని కాకతీయుల శ్రమ వెనుక మరేదో ప్రయోజనం దాగి ఉన్నదని నిందించడం మూర?త్వమే అవుతుంది కదా!

# మళ్లీ చేయి చాపుడేనా?



ఈయేడు కాలం జర జల్దే జేసేటట్టున్నది. ఆయిటి పూనంగ మల్ల రైతులు పత్తిత్తనాలకు, మక్కిత్తనాలకు దుకాణాలల్లకు ఉరుకాలే. కాలానికి ఎనుకకు పోకుండా ముందుబడి ఇత్తనాలు తేవాలంటే జేబుల గవ్వక్కలు ఉండాలే! కానీ, మల్లొచ్చే పంటకు పెట్టుబడి ఎట్ల తేవాల్నో తెలియక తెలంగాణ రైతన్న తండ్లాడుతుండు. కష్ట సమయంలో రైతు పెట్టుబడిసాయం కోసం ప్రభుత్వం మీద ఆశ పెట్టుకుందామన్న ఆడున్నది కేసీఆర్ ప్రభుత్వం కాదాయె. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నన్ని నాళ్లు, కరోనా కష్టకాలంలోనూ రైతుబంధు వేసిన్రు. ఆశలు చూపి అందలమెక్కిన రేవంత్‌రెడ్డి పాలనలో రైతన్నలకు దిక్కుమొక్కు లేకుండాపోయింది. గత రెండుసార్లు ఇచ్చామా అంటే ఇచ్చామన్నట్టు రైతు బంధు సాయం చేశారు. ఈసారి మొత్తానికే మంగళం పాడేందుకు సిద్ధమయ్యారు. ఉమ్మడి రాష్ట్రంలో అప్పుల విషపు కోరల్లో చిక్కుకొని ఉరికొయ్యలకు వేలాడిన తెలంగాణ రైతన్నలు ఎందరో. ఆరుగాలం కష్టపడి పండించిన పంట అప్పులోనికి సరిపోలేదనే ఆవేదనతో పురుగు మందు డబ్బాలకు బలైన రైతుల దుస్థితిని ఉద్యమ నాయకుడు కేసీఆర్ కండ్లారా చూశారు. అందుకే స్వరాష్ట్రాన్ని సాధించాక రైతుబంధు పథకాన్ని ప్రారంభించారు. మొత్తంగా 11 విడతల్లో లక్షల మంది రైతుల ఖాతాల్లో మొత్తం రూ.72,910 కోట్లు జమచేశారు. నాడు బీజేపీ, కాంగ్రెస్ నేతలు ఈ పథకంపై అవాకులు, చెవాకులు పేలారు. బడా రైతులకు ఎక్కువగా సాయం అందుతున్నదని విమర్శలు చేసినా.. 90 శాతం (42 లక్షలు) ఉన్న రెండెకరాల్లోపు సన్నకారు రైతులకు జరుగుతున్న మేలు వైపే కేసీఆర్ మొగ్గుచూపారు కేసీఆర్ రైతు బంధు పథకం రైతుల విషయంలో ముమ్మాటికీ గేమ్ ఛేంజరే. రైతు బంధు పథకం అమలు ద్వారా తెలంగాణల రైతులకు అప్పుల బాధలు తప్పాయని అనేక సర్వేలు, నివేదికలు చెప్పినయి. ఇంకా చెప్పాలంటే ప్రపంచ దేశాల్లో రైతుల సంక్షేమం కోసం తీసుకొచ్చిన 20 వినూత్న పథకాల్లో మన రైతుబంధు పథకం కూడా ఒకటని ఐక్యరాజ్య సమితి గుర్తించడం గర్వకారణం. పరాయి పాలనలో తెలంగాణ ఎవుసం ఆకలి చావులు, అప్పులు, ఆత్మహత్యలకు నిలయంగా చేసిండ్రనే గదా నాడు కేసీఆర్ పోరాడారు. రాష్ట్రాన్ని సాధించి ఎవుసాన్ని బాగుచేసిన్రు. అప్పులు తెచ్చుకునే కాడి నుంచి అప్పులు ఇచ్చే కాడికి రైతన్నలను చేర్చిన్రు. అట్లాంటి మన తెలంగాణ ఎవుసాన్ని మార్పు పేరుతో కాంగ్రెస్ ఏమార్చింది. 2023లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎకరానికి రూ.15 వేలు రైతు భరోసా ఇస్తానని నమ్మబలికి మోసం చేసింది. ఆఖరుకు మాటమార్చి ఇస్తామన్న రూ.12 వేలకు ఎగనామం పెట్టి నయవంచన చేస్తున్నది. గత అర్ధ శతాబ్దానికి పైగా తెలంగాణ వెనుకబాటుకు కారణమైన కాంగ్రెస్ మళ్లా ఇప్పుడు సంక్షోభం వైపునకు నడిపిస్తున్నది. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనతో రాష్ట్ర రైతాంగం మళ్లీ అప్పుల మొఖాన చూడాల్సిన పరిస్థితి వచ్చింది. లక్షల రైతు కుటుంబాలకు ధీమాగా మారిన పెట్టుబడి సాయాన్ని స్వార్థ రాజకీయాలకు బలిచేయడం సరికాదు. ఈ సీజన్‌లోనైనా అదును దాటకముందే పెట్టుబడిసాయం అందించాలె.

# సంపన్న దేశం- నిరుపేద ప్రజలు




భారత్ ఈ ఏడాది ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని ఐఎంఎఫ్ అంచనా వేస్తున్నది. ప్రస్తుతం నాలుగో స్థానంలో ఉన్న జపాన్‌ను భారత్ దాటేస్తుందని ఓ నివేదికలో వెల్లడించింది. ఇదిలా ఉండగా నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రమణ్యన్ ఈ సరికే దాటేసిందని గతవారం ఓ ప్రకటన ఇచ్చేశారు. దీనిపై ఆర్థిక నిపుణులలో ఏకాభిప్రాయం లేదన్నది వేరే సంగతి. మోదీ అనుకూల జాతీయ మీడియాకు ఈ శషభిషలు ఏమీ ఉండవు కదా! దేశం ఓ గొప్ప ఆర్థిక మైలురాయి దాటేసిందని, ఏకంగా జపాన్‌నే 'ఓడించిందని' టాంటాం వేస్తున్నది. మోదీ 'విజన్-47' అప్పుడే ప్రభావం చూపుతున్నదని చర్చలతో, విశ్లేషణలతో ఆకాశానికెత్తుతున్నది. ఇదంతా పదకొండేండ్ల బీజేపీ పాలన వల్లే సాధ్యమైందంటూ ఊదరగొడుతున్నది. నాలుగో సంఖ్య చెప్తున్నది ఎంత? దాస్తున్నది ఎంత? సగటు భారతీయునికి దీనివల్ల దక్కేదేమిటి? 'మాది ఇంత గొప్ప ఆర్థిక వ్యవస్థ' అని జబ్బలు చరుచుకోవడం వరకు సరే. తలసరి ఆదాయం, మానవాభివృద్ధి సూచీ వంటి అంశాల్లోకి తొంగిచూస్తే కనిపించే వాస్తవాలు వేరేగా ఉన్నాయి. మన తలసరి జీడీపీ 2,500 డాలర్ల కంటే తక్కువగానే ఉన్నది. అగ్రస్థాయి ఆర్థిక వ్యవస్థల్లో ఇదే కనిష్ఠం కావడం గమనార్హం. అదే శిశు మరణాల రేటులో మాత్రం (24.5 శాతం) ఐదు అగ్రస్థాయి దేశాల్లో శిఖరాగ్రంలో ఉన్నాం. ఈ మధ్యకాలంలో మోదీనామిక్స్ అనే పదబంధాన్ని కొందరు ఉపయోగిస్తున్నారు. మోదీ హయాంలో అమలైన ఆర్థిక విధానాల సారాంశంగా వారు దీన్ని ఎంచుకొని ఉండవచ్చు. ఇంతకూ ఆ విధానాల రూపురేఖలు ఏమిటనేది పరిశీలిస్తే నిరాశాజనకమైన దృశ్యమే ఆవిష్కృతమవుతుంది. ప్రపంచ కుబేరుల సంఖ్యలో అమెరికా, చైనా తర్వాత భారత్ మూడవ స్థానాన్ని ఆక్రమిస్తున్నది. మరి అంతరాల మాటేమిటి? కుబేరుల సంఖ్యను బట్టి దేశ ప్రజల స్థితిగతులను అంచనా వేయలేం. జీడీపీ తలసరిలో మన ర్యాంకు 144. కొనుగోలు శక్తి అంతరాల్లో 127. మనం ఓడించామని ప్రచారం చేస్తున్న జపాన్‌లో తలసరి జీడీపీని మనం ఇప్పట్లో అందుకునే అవకాశమే లేదు. ప్రపంచ దేశాలతో పోలిస్తే మన సంపద భారీగా కనిపించవచ్చు. కానీ, తలాపిడికెడు అంటే మాత్రం ఎక్కడా నిలవలేం. సంపన్నులు మరింత సంపన్నులవుతుంటే, పేదలు మరింత పేదలవుతున్నారు. భారతదేశంలో దుర్భర పేదరికం దశాబ్ద కాలంలో 27.1 శాతం నుంచి 5.3 శాతానికి తగ్గిందని తాజాగా ప్రపంచ బ్యాంకు ప్రకటించడాన్ని కూడా కేంద్రప్రభుత్వం గొప్పగా చెప్పుకొంటున్నది. కానీ, రోజుకు 3 డాలర్ల కనీస ఆదాయం ఆధారంగా ఈ అంచనా వేస్తారనే సంగతి దాచేస్తున్నారు. డాలర్ రూ.80కి అటిటుగా అనుకున్నా రోజుకు 250 రూపాయలతో గౌరవప్రదమైన జీవితం సాధ్యమేనా అనేది ప్రశ్న. శిఖరాగ్రంలో ఉన్న ఒక శాతం సంపన్నుల దగ్గర 40 శాతానికిపైగా దేశ సంపద మూలుగుతున్నది. 10 శాతం దగ్గర అయితే 77 శాతం సంపద ఉన్నది. అట్టడుగుస్థాయిలోని 50 శాతం జనాభా దగ్గర 11 శాతం సంపద మాత్రమే ఉన్నది. సంపద పంపిణీలో దారుణమైన వ్యత్యాసాలు ఇంకా కొనసాగుతుండటం సంబురాలు చేసుకునే విషయమైతే కాదు.

# మా ఎమ్మెల్యేను విమర్శిస్తే సహించేది లేదు

## కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కమలాపురం రమేష్



ఆత్మకూరు/ **(కదిలించే వార్త) సెప్టెంబర్ 15 :** మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డిని విమర్శిస్తే సహించబోమని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కమలాపురం రమేష్ హెచ్చరించారు. సోమవారం ఆత్మకూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గతంలో దౌర్జన్యాలు, గూండాయిజం, భూకబ్జాలకు పాల్పడి అవినీతితో ప్రజలను బాధించిన మీరు ఇప్పుడు మచ్చలేని ఎమ్మెల్యేను విమర్శించడం తగదన్నారు. రేవూరి ప్రకాశ్ రెడ్డి నీతి, నిజాయితీతో సొసైటీలను అభివృద్ధి చేయడం, రైతులకు అవసరమైన యూరియా సరఫరా చేయడంపై పనిచేస్తున్నారని చెప్పారు. అవినీతికి పాల్పడిన వారిని మాత్రమే పదవుల నుంచి తొలగించారని, అవినీతిని ప్రోత్సహించే వారికి ఎమ్మెల్యే దగ్గర ఉండే అవకాశం లేదని పేర్కొన్నారు.ప్రభుత్వం నుండి కోట్లాది రూపాయల నిధులు తెచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్న ఆయనపై తప్పుడు ప్రచారం చేయడం ప్రజలు అంగీకరించరని హెచ్చరించారు. టీఆర్ఎస్‌కు అడ్రస్ లేకుండా పోతుందని చెప్పడం తప్పని, టీఆర్ఎస్ నాయకులు స్వయంగా మా పార్టీలో చేరాలని కోరుకుంటున్నారని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే మరియు ఆయన అనుచరులు గతంలో చేసిన దౌర్జన్యాలను ప్రజలు మరవలేదని, మళ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తే డిపాజిట్ కూడా దక్కదని రమేష్ స్పష్టం చేశారు.

# వెంకటేష్, గురుకుల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి....

## కొండా అమర్నాథరెడ్డి



కడప **(కదిలించే వార్త) సెప్టెంబర్ 15 :** నా కుమారుడు కన్ను పోవడానికి కారణమైన రిషి వాటిక వ్యక్తి వెంకటేష్ వేద వ్యాస భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే రిషి వాటిక గురుకుల యాజమాన్యంపై చట్ట ప్రకారము తగిన చర్యలు తీసుకోవాలని కొండా అమర్నాథ్ రెడ్డి కోరారు. సోమవారం ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా కుమారుడు కొండా శేషాద్రి రెడ్డి అన్నమయ్య జిల్లా బి.కొత్తకోట మండల పరిధిలోని గట్టు గ్రామం వద్ద ఉన్న శ్రీ వేద వ్యాసా భారతీ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిషి వాటిక గురుకులంలో మూడవ సంవత్సరం విద్యను అభ్యసిస్తున్నాడని తెలిపారు. నా కుమారుడు ఇతర విద్యార్థులతో ఆడుకుంటూ ఉండగా గురుకుల యాజమాన్యానికి సంబంధించిన వ్యక్తి వెంకటేష్ రాయితో నా కొడుకును కొట్టడంతో కన్ను పోయిందని ఆలస్యంగా తెలిసిందన్నారు. చికిత్స చేయించిన కన్ను పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజు కట్టలేదన్న కోపంతోనే ఈ ఘటన జరిగిందని నా కుమారుడు తెలిపారని చెప్పారు. విషయం తెలుసుకునేందుకు స్కూల్ కు వెళితే నన్నే చంపుతానని బెదిరించారని చెప్పారు. నాకు నా కుమారునికి గురుకుల యాజమాన్యం నుంచి ప్రాణహాని ఉందని పేర్కొన్నారు. పోలీసులు నామమాత్రం సెక్షన్లు పెట్టి చేతులు దులుపుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారిపై కఠిన చర్యలు తీసుకుని మాకు న్యాయం చేయాలని ఉన్నతాధికారులను కోరారు.


# స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణి ...



కనేకల్ న్యూస్ **(కదిలించే వార్త) సెప్టెంబర్ 15 :** కనేకల్ మండలంలో రాష్ట్ర ప్రభుత్వం రేషన్ వినియోగదారులకు మంజూరు చేసిన స్మార్ట్ రేషన్ కార్డులను సోమవారం తహసీల్దార్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పంపిణి కార్యక్రమం నిర్వహించడమైనది. కనేకల్ మండల కేంద్రంలోని షాప్ నెంబర్ 42 లో జరిగిన కార్యక్రమంలో టీడీపీ కన్వీనర్ లాలెప్ప, చెరువు సంఘము అధ్యక్షులు బి టీ రమేష్, సొసైటీ అధ్యక్షులు చంద్రశేఖర్ గుప్తా, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చాంద్ బాషా, హాస్పిటల్ కమిటీ సభ్యులు కురుబ నాగరాజు, టౌన్ కన్వీనర్ అనిల్ చౌదరి, తెలుగు యువత అధ్యక్షులు ముజ్జు, తిప్పేస్వామి, తదితరులు హాజరు అయ్యారు, ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మండలకు 19270 స్మార్ట్ రేషన్ కార్డు లను అందజేసిందని తెలిపారు, ఈ కార్యక్రమం లో డిప్యూటీ తహసీల్దార్ విశ్వనాథ్, ఆర్ ఐ సందీప్, వి ఆర్వో పవన్, రుద్ర, అంజలీ, డీలర్ , మహిళ పోలీస్ రాజేశ్వరి, కార్డుదారులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వేశ్వరయ్యను నేటి ఇంజనీర్లు ఆదర్శంగా తీసుకోవాలి

## కొండా సుబ్బయ్య



కడప **(కదిలించే వార్త) సెప్టెంబర్ 15 :** ఇంజనీర్లు వారి కట్టిన భవనాలు వారు ఉన్నా లేకపోయినా ఆ భవనాల్లో ఈ ఇంజనీర్లు ఎప్పుడు కనిపిస్తూనే ఉంటారు అనేదానికి అప్పటి ఇంజనీర్ విశ్వేశ్వరయ్య ఆదర్శం సోమవారం ఇంజనీర్స్ డే సందర్భంగా కడప నగరంలోని విశ్వేశ్వరయ్య సర్కిల్ నందు ఆయన విగ్రహానికి కడప నగర టిడిపి ఉపాధ్యక్షులు 15వ డివిజన్ ఇంచార్జి కొండా సుబ్బయ్య పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి సారథ్యంలో ఇప్పుడు నూతన రాజధాని అమరావతిని ప్రపంచ దేశాలకు దీటుగా నిర్మిస్తున్నారు. అందులో యువ ఇంజనీర్లు తమ ప్రతిభను చూపుతూ ప్రపంచ కట్టడాల్లో నైపుణ్యంతో సుందరీకరణ గా అమరావతిని కట్టే విధంగా చూడాలని కొండా సుబ్బయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో రాయల్ కరీం సేవా సమితి అధ్యక్షులు అబ్దుల్ షేక్ రాయల్ కరిముల్లా అబ్దుల్లా శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# దేశం గర్వించదగ్గ గొప్ప ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య

## టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్



కడప **(కదిలించే వార్త) సెప్టెంబర్ 15 :** ప్రఖ్యాత ఇంజనీర్, భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారి 164వ జయంతి సందర్భంగా సోమవారం కడప నగరంలోని ఎల్ ఐ సి సర్కిల్ వద్ద విశ్వేశ్వరయ్య విగ్రహానికి టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్, కార్యదర్శులు అక్షయ్ కుమార్ రెడ్డి, షేక్ సాదిక్, జాఫర్, సీనియర్ నాయకులు బిల్లా నవీన్, వెంకటేష్, రెడ్డి పవన్ తదితరులు పూలమల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తిరుమలేష్ మాట్లాడుతూ భారతావని ప్రగతికి బలమైన పునాదులు నిర్మించి దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ఇంజనీర్లందరికీ శుభాకాంక్షలు తెలిపారు. భారతీయ ఇంజనీరింగ్ రంగానికి పితామహుడుగా తన నైపుణ్యాలతో, ఇంజనీరింగ్ పరిజ్ఞానంతో దేశాన్ని అభివృద్ధివైపు అడుగులు నడిపించిన నవభారత నిర్మాత మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని కొనియాడారు. నైపుణ్య పని పట్ల ఆయనకు ఉన్న చిత్తశుద్ధిని ప్రతి ఒక్క యువత విద్యార్థి ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు.

# రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల పెన్షన్లు పెంచాలి:

### గద్దల సుకుమార్ మాదిగ డిమాండ్

### పెన్షన్ దారులతో మండల తహసిల్దార్ కార్యాలయం ముట్టడి



ఆత్మకూరు **(కదిలించే వార్త) సెప్టెంబర్ 15 :** రాష్ట్రంలో ఉన్న వికలాంగుల యొక్క పెన్షన్లు పెంచే వరకు కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం చేస్తూనే ఉంటామని ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ అన్నారు హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలంలో మండల తహసిల్దార్ ముట్టడి కార్యక్రమంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వికలాంగుల హక్కుల పోరాట సమితి,చేయూత పింఛన్దారుల హక్కుల పోరాట సమితి,ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆత్మకూరు మండలం తహసిల్దార్ కార్యాలయం ముట్టడించారు,ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ మాట్లాడుతూ ఈ దేశంలో మానవత్వం లేని ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు. ఎన్నికల ప్రచారంలో రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు వికలాంగులకు రూ,6వేల పెన్షన్ చేయూత పెన్షన్ దారులకు రూ,4వేల పెన్షన్ పెంచే వరకు కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం చేస్తూనే ఉంటామని హెచ్చరించారు. సిఎం గా రేవంత్ రెడ్డి గద్దెనెక్కి ఇరవై నెలలు గడుస్తున్నా కూడా ఇప్పటివరకు పెన్షన్ల మీద ఒక్క మాట కూడా మాట్లాడకుండా 45 లక్షల మంది పెన్షన్ దారులను,కొత్తగా పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న పది లక్షల మందిని రేవంత్ రెడ్డి మోసం చేశారని మోసం చేసిన ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు, సీఎం పదవికి రేవంత్ రెడ్డి అర్హుడు కాదని ఆయన హామీలు ఎన్నికల ముందు ఒక మాట ఎన్నిక అయిన తర్వాత ఒక మాటగా అబద్ధాల ముఖ్యమంత్రిగా చరిత్రలో రేవంత్ రెడ్డి నిలిచిపోతారని అన్నారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఇచ్చిన కార్యచరణలో భాగంగా సోమవారం ఆత్మకూర్ మండల తహశీల్దార్ కార్యాలయం ముట్టడి వికలాంగులు,చేయూత పెన్షన్ తీసుకునే వందల మందితో ముట్టడించామని ఈ పోరాటం ఇంతటితో ఆగిపోదని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకునే వరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం పైన పోరాటం కొనసాగుతూనే ఉంటుందని తెలిపారు. వేలాదిమంది పెన్షన్దారులు రోడ్లపైకి వచ్చి పోరాటం చేస్తున్న కూడా రేవంత్ రెడ్డికి నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆయన వైఖరి మార్చుకొని మానవత కోణంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు లేనిపక్షంలో ప్రభుత్వాన్ని స్తంభింప చేస్తామని హెచ్చరించారు.పెన్షన్లు పెంచకుండా మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై రానున్న స్థానిక ఎన్నికలలో పెన్షన్దారులు ఓటుతో తిరగబడతారని రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్ లో ఒక్క పెన్షన్ దారుడు కూడా కాంగ్రెస్కు అనుకూలంగా ఒక్క ఓటు కూడా వేయరని హెచ్చరించారు ఇప్పటికైన ముఖ్యమంత్రి మొండి వైఖరి విడిచిపెట్టి 45 లక్షల మంది వికలాంగులకు మరియు చేయూత పెన్షన్ దారులకు పెన్షన్లు పెంచి ఇవ్వాలని మరియు కొత్తగా పెన్షన్ కు దరఖాస్తు చేసుకున్నా పది లక్షల మందికి పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇంకా ముఖ్యమంత్రి మొండి వైఖరితో ఉంటే రాబోయే రోజులలో 55 లక్షల మంది పెన్షన్ దారులను ఏకం చేసి రాష్ట్రాన్ని అగ్నిగుండంగా మారుస్తామని హెచ్చరించారు,అనంతరం ఆత్మకూర్ మండల తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డికి కలిసి పెన్షన్లు పెంచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కూడిన వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఆత్మకూరు మండల అధ్యక్షులు నద్దునూరి రఘు మాదిగ,వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల కన్వీనర్ అర్షం చిరంజీవి,ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు అర్షం సుధాకర్ మాదిగ,మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల గణేష్ మాదిగ,విహెచ్పిఎస్ నాయకులు సిద్దోజు రాజమౌళి,ముద్దం లింగమూర్తి యాదవ్, అర్షం సారమ్మా,అర్షం భద్రమ్మ,కొంగరి సాగరిక,విహెచ్ పిఎస్,సిపిహెచ్ పిఎస్,ఎమ్మార్పీఎస్ మండల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 'ఓటు దొంగతనం' ...పై కాంగ్రెస్ పార్టీ సంతకాల సేకరణ ఉద్యమం

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్



కడప **(కదిలించే వార్త) సెప్టెంబర్ 15 :** భారతదేశంలో ఎన్నికలు, ప్రజాస్వామ్యం, ప్రజల ఓటు హక్కు, రాజ్యాంగ రక్షణకు కాంగ్రెస్ పార్టీ ఓ సంపూర్ణ ఉద్యమానికి శ్రీకారం చుట్టినట్లు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ తెలిపారు. కడపలోని తన కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ఎన్నికల సంఘం, భారతీయ జనతా పార్టీ కుమ్మక్కై ఓట్ల దొంగతనానికి పాల్పడుతున్నట్లు లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ఆందోళనలు చేపట్టినట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు సెప్టెంబర్ నెల 15వ తేదీ నుండి అక్టోబర్ 15వ తేదీ వరకు 'ఓటు దొంగ - గద్దె దిగు' (ఓట్ చోర్ - గద్దిచోడ్) అనే నినాదంతో భారీగా సంతకాల సేకరణ ఉద్యమాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వై.యస్. షర్మిల రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించినట్లు వివరించారు. ఇటీవల జరిగిన జూమ్ మీటింగ్ లో రాష్ట్రస్థాయి కార్యవర్గం, ఇతర నేతలతో ఈ మేరకు ఆమె ఆదేశాలు ఉద్యమ నిర్దేశకత్వం చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా ప్రతి జిల్లా నుంచి ఒక లక్ష సంతకాలు సేకరించి అధిష్టానానికి నివేదించాల్సి ఉందన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రజల ఓట్లను దొంగతనం చేస్తోందని ఆ ఓట్లను తద్వారా ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ కి అనుకూలంగా చూపిస్తున్నట్లు ధ్వజమెత్తారు. ఈ విధంగా ఓట్ల దొంగతనంతో భారతీయ జనతా పార్టీ మహారా,ష్ట్ర, హర్యానా, గుజరాత్ , మధ్యప్రదేశ్ రాజస్థాన్ ఇతర రాష్ట్రాల్లో ఓట్ల దొంగతనం ద్వారా దొంగ ప్రభుత్వాలు ఏర్పాటు చేసిందని ఆరోపించారు. అంతేకాకుండా కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎన్డీఏ ప్రభుత్వం కూడా సుమారు 70 నుంచి 80 ఎంపీ స్థానాల్లో ఓట్ల దొంగతనానికి పాల్పడి మెజార్టీ సాధించినట్లు విమర్శించారు. ఈ ఓట్ల దొంగతనం అరికట్టేందుకు ప్రజల ఓటు భద్రత కోసం, ప్రజల్లో చైతన్యం కలిగించి తద్వారా భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ సంతకాల సేకరణను ఆరంభించినట్లు తెలిపారు. ఈ ఉద్యమంలో ప్రజలు విరివిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రజలు తమ ఓటు హక్కును కాపాడుకునేందుకుగాను కాంగ్రెస్ పార్టీతో కలిసి రావాలని కోరారు. కేవలం తమ ఓటు హక్కునే కాపాడుకోవడమే కాకుండా, అత్యంత ప్రమాదంలో పడిన దేశ రక్షణకు కూడా ప్రజలు నడుంబిగించాలని పిలుపునిచ్చారు. అలాగే దేశంలో మత విద్వేష ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో నియంతృత్వ పాలనకు చరమగీతం పాడేందుకు కూడా ప్రజలు సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఓటు రక్షణ కోసం తొలి దశలో తులి దశలో సంతకాల సేకరణకు కాంగ్రెస్ పార్టీ ప్రారంభించిన ఈ మహా ఉద్యమానికి ప్రజలు పూర్తిగా సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్, కాంగ్రెస్ పార్టీ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు మయాన రహమతుల్లా ఖాన్, 41వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హమీద్ తదితరులు పాల్గొన్నారు.

# కడప డిసిహెచ్ఓ ని వెంటనే సస్పెండ్ చేయాలి....

### ఆల్ ఇండియా బంజారా స్టూడెంట్ సంస్థ జిల్లా అధ్యక్షులు రమావత్ జగన్ నాయక్



కడప **(కదిలించే వార్త) సెప్టెంబర్ 15 :** కడప జిల్లా వైద్య శాఖ లో డిసి హెచ్ఓ గా పనిచేస్తు, అక్రమంగా వెహికల్ పెట్టుకొని దానికి డ్రైవర్ ను ప్రభుత్వ ఉద్యోగిని పెట్టుకొనిన డిసిహెచ్ఓ ను వెంటనే సస్పెండ్ చేయాలని రామావత్ జగన్ నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంవత్సరాలుగా కడప డిఏంహెచ్ఓ లో డిసిహెచ్ఓ గా పని చేస్తు, ప్రొద్దుటూరు లో ప్రభుత్వ జిల్లా హాస్పిటల్ లో పని చేస్తున్న షాజహాన్ ప్రభుత్వ ఉద్యోగి, అక్కడ జీతం తీసుకుంటు కడప డిసిహెచ్ఓ కు ప్రయివేట్ వెహికల్ కు డ్రైవర్ గా ఉండడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. వెహికల్ కు అక్రమంగా కూడా బిల్లులు చేసుకుంటూ ప్రభుత్వన్ని మోసం చేస్తున్నారని, ఇది ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. వెంటనే డిసిహెచ్ఓ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బద్రి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు అండగా ఉంటాం..

### ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం.

### బాధితులకు రూ.1.20 లక్షలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ.

### ప్రత్యేక అవసరాల విద్యార్థులకు మదింపు సర్టిఫికెట్ పంపిణీ.






సత్యవేడు **(కదిలించే వార్త) సెప్టెంబర్ 15 :** బాధితులకు అన్నీ విధాలుగా అండగా ఉంటామని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం భరోసా ఇచ్చారు.సోమవారం ఉదయం పిచ్చాటూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో వివిధ మండలాలకు చెందిన ముగ్గురు బాధితులకు రూ.1.20 లక్షలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.ఇందులో పిచ్చాటూరు కు చెందిన ఓ.కృష్ణయ్య కు రూ.36,660లు, బుచ్చినాయుడు కండ్రిగ మండలం లోని కుక్కం బాక్కం కు చెందిన ఎన్.మునస్వామి కి రూ.68,987లు, వరదయ్య పాలెం మండలం కదూరుకు చెందిన సి.గురవయ్యకు రూ.14,000లు, ఉన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాదితులు వివిధ రకాల అనారోగ్య సమస్యలతో బాధపడుతూ సాయం కోసం తనను ఆశ్రయించారన్నారు.వెంటనే స్పందించి బాదితుల ఆసుపత్రి ఖర్చులకు సంబంధించిన బిల్లులతో సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయాలని దరఖాస్తు చేశామన్నారు.తక్షణం స్పందించి ముఖ్యమంత్రి కార్యాలయం తన సిఫార్సును పరిశీలించి ముగ్గురు బాధితులకు రూ.1.20 లక్షలు మంజూరు చేసిందని ఎమ్మెల్యే వివరించారు.తాను కోరిన వెంటనే బాధితులను ఆదుకున్న ముఖ్యమంత్రి కార్యాలయానికి, సీఎం శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి ఎమ్మెల్యే కోనేటి ఆదిమల కృతజ్ఞతలు తెలిపారు.

### ప్రత్యేక అవసరాల విద్యార్థులకు మదింపు సర్టిఫికెట్ పంపిణీ

ప్రత్యేక అవసరాల విద్యార్థులకు మదింపు సర్టిఫికెట్ పంపిణీ కార్యక్రమం శుక్రవారం పిచ్చాటూరు జడ్పీ ఉన్నత పాఠశాల లో జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ మదింపు కార్యక్రమం ద్వారా ప్రత్యేక అవసరాల పిల్లలకు ఉచితంగా ప్రభుత్వం సర్టిఫికెట్లు ను జారీ చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ డి.ఇలంగోవన్ రెడ్డి, టిడిపి నేతలు పద్దు రాజు, వాసు రెడ్డి, డిల్లీ బాబు, శ్రీనివాసులు రెడ్డి, ఎంఈఓ హేమ మాలిని, హెచ్ ఎమ్ గిరి ప్రకాష్, బాధితులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఇంటింటా ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించాలి.

### జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్: ఖాజా మొద్దీన్




పులివెందుల **(కదిలించే వార్త) సెప్టెంబర్ 15 :** సింహాద్రిపురం: సింహాద్రిపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్: ఖాజా మొద్దీన్ సూపర్ వైజర్ లకు సిజనల్ వ్యాధుల గురించి అవగాహనా మరియు రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్: ఖాజా మొద్దీన్ మాట్లాడుతూ, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు ప్రతి రోజు మీకు కేటాయించన గృహాలలో ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించాలని,ఎవరికైనా జ్వరం ఉన్నట్లు అయితే వెంటనే రక్త పరీక్ష చెయ్యాలి అని అనారోగ్యంతో ఎవ్వరైనా బాధపడుతున్నట్లు అయితే వెంటనే దగ్గరలోని ప్రభుత్వ హాస్పిటల్ మాత్రమే వెళ్లాలని, ప్రభుత్వ హాస్పిటల్ లో అన్ని రకాల వ్యాధులకు ఉచితంగా పరీక్షలు చేస్తారని ప్రజలకు తెలియజేయాలని అలాగే మీ పరిధిలోని ప్రభుత్వ హాస్టల్ ను ప్రతి వారానికి ఒక సారి సందర్శించి విద్యార్థుల ఆరోగ్య సమాచారం తెలుసుకోవాలి అని ప్రస్తుతం వర్షాకాలం కాబట్టి దోమలు వృద్ధి చెందే అవకాశం ఎక్కువ కాబట్టి నీరు నిల్వలు లేకుండా చూసుకోవాలని నీరు నిలిచి, దోమలు గ్రుడ్డు పెట్టె అవకాశం ఉంటుంది కావున ప్రతి ఒక్కరు నీటి తోట్లు,నీటి డ్రమ్ములు,బానలు నీరు నింపుకొనే ఇతర పాత్రల మీద మూతలు ఉంచాలి అని, పనికిరాని ప్లాస్టిక్ సామానులు తాగి పడేసిన కొబ్బరి బొండాలు ఇంటి పరిసరాలకు దూరంగా ఉంచాలని ప్రజలకు ఫ్రైడే-డ్రైడే ప్రాముఖ్యత గురించి తెలియజేయాలని డాక్టర్: ఖాజా మొద్దీన్ అన్నారు. ఈ కార్యక్రమములో సింహాద్రిపురం వైద్యాధికారి డాక్టర్: కుమార్, సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య, సూపర్ వైజర్ విజయలక్ష్మి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు




పులివెందుల **(కదిలించే వార్త) సెప్టెంబర్ 15 :** భారతరత్న శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక జేఎన్టీయూ పులివెందుల ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డి.విష్ణువర్ధన్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి,దేశాభివృద్ధికి ఆయన చేసిన సేవల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె. శేష మహేశ్వరమ్మ, సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ప్రొఫెసర్ ఎం.సూర్యనారాయణ రెడ్డి, సి.ఎస్.ఈ.విభాగాధిపతి డాక్టర్ జి.మురళి, మెకానికల్ ఇంజనీరింగ్ అధ్యాపకులు డాక్టర్ ఏ.దామోదర్ రెడ్డి, సివిల్ ఇంజనీరింగ్ అధ్యాపకులు మురళి, మాధవరెడ్డి, అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలోశివయ్యకు విశేష పూజలు



పులివెందుల, **(కదిలించే వార్త) సెప్టెంబర్ 15 :** పులివెందుల పట్టణ పరిధిలోని ఎంతో పురాతనమైన ప్రసిద్ధిగాంచిన శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో మిట్టమల్లేశ్వరునికి సోమవారాన్ని పురస్కరిం చుకొని ఆలయంలో ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా తెల్లవారుజామున నుండి స్వామి వారికి ప్రధాన అర్చకులు రుద్ర శివ ఆధ్వర్యంలో స్వామివారికి పంచా మృత అభిషేకం, భస్మాభిషేకం, సహస్ర " నామ అష్టోత్తర శతనామావళి, భీష్మాభిషేకం ,లింగాష్టకం తదితర పూజా కైకర్యాల అనంతరం మిట్ట మల్లేశ్వరుడు ప్రత్యేక అలంకారంలో భక్తుల కు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సుధీకర రెడ్డి, నిర్వ హకులు మాట్లాడుతూ సోమవారాన్ని పురస్కరించుకొని ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని పరమశివునికి ఎంతో నమ్మకంతో భక్తి శ్రద్ధలతో మొక్కలు చెల్లించి విశేష పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఎండోమెంట్ సిబ్బంది ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# హెడ్ కానిస్టేబుల్ సంజీవులుకు ఏఎస్ఐగా పదోన్నతి



కూడేరు ,కదిలించే వార్త/ సెప్టెంబర్ 15: కూడేరు పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా పని చేస్తున్న సంజీవులుకు సోమవారం ఏఎస్ఐగా పదోన్నతి లభించింది. సిఐ రాజు, ఏఎస్ఐ రామానాయుడు, ఇతర సిబ్బంది ,వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు ఆయనకు అభినందనలు తెలిపారు.

# హెచ్‌పీసీఎల్ టెండర్లలో కడప స్థానికులకు చుక్కెదురు

టెండర్లు తమిళనాడు వారికి.. కడప డ్రైవర్లు రోడ్డున

ట్యాంకర్లు ఇంటి వద్దే.. నెలకు ?85,000 ఈఎంఐల భారం

ప్రభుత్వం స్పందించకపోతే చావే గతి: బాధితుల ఆవేదన




కడప **(కదిలించే వార్త) సెప్టెంబర్ 15 :** గత ఎన్నో ఏళ్లుగా కడప లోని హెచ్‌పీసీఎల్ కంపెనీపై ఆధారపడుతూ డ్రైవర్లు, మరియు చిన్న ఓనర్లు తమ జీవనాన్ని కొనసాగిస్తూ వస్తున్నారు, అయితే ఇటీవల కంపెనీ చేపట్టిన టెండర్ ప్రక్రియలో స్థానికులకు ఏమాత్రం ప్రాధాన్యం ఇవ్వకపోవడంపై తీవ్ర నిరాశ వ్యక్తమవుతోంది, ఇప్పటికే సంవత్సరం పైగా ఇంటి వద్ద మా వాహనాలను నిలిపి ఉంచాల్సి వచ్చింది. నెలకు రూ. 85,000ల వరకు ఈఎంఐలు చెల్లిస్తూ మేము తీవ్ర ఆర్థిక సమస్యల్లో కూరుకుపోయాం. డ్రైవింగ్‌నే జీవనాధారంగా భావించి జీవితాంతం కష్టపడిన మాకు ఇలా వ్యవస్థే దూరమవుతుందని ఊహించలేదు అని పలువురు వేదన వ్యక్తం చేశారు, కడప చివర్లలోని హెచ్పీసీఎల్ కంపెనీ దగ్గర డ్రైవర్ కం ఓనర్లు మీడియాతో మాట్లాడుతూ హెచ్‌పీసీఎల్ నుంచి టెండర్లు దక్కుతాయన్న నమ్మకంతో మేము నిరీక్షించాం కానీ టెండర్లు తమిళనాడు పెద్ద పెద్ద ట్రాన్స్‌పోర్టర్లకు, కొంతమంది పెద్ద ట్రాన్స్పోర్ట్ వారికి మాత్రమే ఇచ్చారు, కడప జిల్లా స్థానికులమైన మేము ఎవరిని అడగాలి, ఈ విషయాన్ని పలుమార్లు కంపెనీ యాజమాన్యానికి, స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి పరిష్కారం లభించలేదని బాధితులు



చెబుతున్నారు, ఇక్కడే కంపెనీ ఉంది. అయినా మేమే నిర్లక్ష్యం చేయబడ్డాం. కంపెనీతో బంధం ఉండి కూడా మాకే ఇలా న్యాయం జరగకపోతే మిగతావారికి పరిస్థితి ఎలా ఉంటుంది అంటూ ప్రశ్నిస్తున్నారు, ప్రభుత్వం స్పందించాలి ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ఆయిల్ సంస్థల ఉన్నతాధికారులు స్పందించి స్థానిక డ్రైవర్లు, ఓనర్లకు న్యాయం చేయాలి, లేదంటే మాకు బతుకే భారంగా మారుతోంది చావే గతి అంటోంది అని బాధితులు ఆవేదనతో అంటున్నారు, దయవుంచి మాకు న్యాయం జరగాలని కోరుకుంటున్నామన్నారు..

# చిలుకూరు భాస్కర్ రెడ్డికి హైదరాబాదులో సన్మానం

-జిల్లా ఉత్తమ రైతుగా భాస్కర్ రెడ్డి ఎంపిక



కూడేరు **(కదిలించే వార్త) సెప్టెంబర్ 15 :** కూడేరు మండలం కలగళ్ల గ్రామానికి చెందిన చిలుకూరు భాస్కర్ రెడ్డి జిల్లా ఉత్తమ రైతుగా ఎంపిక అయ్యారు. "యూత్ ఫర్ యాంటీ కరప్షన్" సంస్థ ఆయనను జిల్లా ఉత్తమ రైతుగా ఎంపిక చేసింది .ఈ సంస్థ ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ రెండు రాష్ట్రాల్లో తెలుగు రైతుల ఐక్యత ,బత్తాయి రైతుల వేదిక అనే గ్రూపులు తయారు చేసింది .అందులో రైతు చిలుకూరు భాస్కర్ రెడ్డి చేరి ఉద్యాన శాఖ పంటల సాగులో మెరుగైన సలహా సూచనలు ఇవ్వడం, ఉద్యాన పంటలు సాగుచేసి అధిక దిగుబడులు సాధించారు. దీంతో సోమవారం హైదరాబాదులో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ ఆధ్వర్యంలో 25 జిల్లాల నుంచి ఉత్తమ రైతులుగా ఎంపిక చేసిన రైతులను ఆహ్వానించి సన్మానం చేసింది. సన్మాన కార్యక్రమంలో ఆ సంస్థ ప్రతినిధులు సిబిఐ మాజీ డైరెక్టర్ లక్ష్మీనారాయణ, మ్యూజిక్ డైరెక్టర్ ఆర్పి పట్నాయక్, ఐఏఎస్ మురళి, మాజీ ఎమ్మెల్యే నరసింహులు, మాజీ విసి ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథులుగా విచ్చేసి ఉత్తమ రైతులను సన్మానించారు, మేమొంటో అందజేశారు. జిల్లా ఉత్తమ రైతుగా ఎంపికైన చిలుకూరు భాస్కర్ రెడ్డిని కలగల్ల గ్రామస్తులు అభినందించారు.

# వక్ఫ్ బోర్డు బిల్లుపై సుప్రీం కోర్టు మధ్యంతర స్టే ఇవ్వడం హర్షణీయం

మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాష




కడప **(కదిలించే వార్త) సెప్టెంబర్ 15 :** కడప నగరంలోని మాజీ డిప్యూటీ సీఎం క్యాంపు కార్యాలయం లో మాజీ డిప్యూటీ సీఎం ఆధ్వర్యంలో సోమవారం విలేకరుల సమావేశం జరిగింది.ఆయన మాట్లాడుతు వక్ఫ్ సవరణ చట్టంపై సుప్రీమ్ కోర్టు ను ఆశ్రయించడం జరిగిందన్నారు. పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బిల్లుకు అన్ని పార్టీలు మద్దతు తెలిపాయని, వైసీపీ వ్యతిరేకంగా ఓటు వేసిందన్నారు. హక్కులను కాలేరాసే విధంగా ఉందని బిల్లును వ్యతిరేకించడం జరిగిందన్నారు. మెజారిటీ సభ్యులు ఉండటంతో బిల్లును ఆమోదించుకున్నారన్నారు. దీంతో సుప్రీంకోర్ట్ ను ఆశ్రయించడం జరిగింది. పూర్తిగా ఉపశమనం కలిగించే విధంగా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడం హార్షించదగ్గ విషయమన్నారు. ఎవరైనా వక్ఫ్ చెయ్యాలంటే ఇస్లామి 5సవంత్సరాలు చేసి వుండాలని నిబంధన పెట్టడం జరిగిందన్నారు.కేంద్ర ప్రభుత్వం తెచ్చిన సవరణ చట్టంలో కలెక్టర్ల ప్రమేయం లేకుండా స్టే ఇవ్వడం జరిగిందన్నారు.సమస్యలు తలెత్తినప్పుడు వాటిని పరిష్కరించేందుకు కలెక్టర్ లకు సర్వధికారాలు ఇవ్వడం జరిగిందన్నారు.అధికార పార్టీకి అనుకూలంగా కలెక్టర్లు వ్యవహరించే అవకాశం ఉన్నందున దీన్ని మేము వ్యతిరేకించామన్నారు.దానిపై సుప్రీంకోర్టు స్టే ఇవ్వడం జరిగింది. ముస్లిమేతరులను వక్ఫ్ లో చేర్చడాన్ని కూడా వ్యతిరేకించామన్నారు.44 ఆమెండ్మెంట్ లపై సుప్రీంకోర్టు పరిగణలోకి తీసుకోవాలన్నారు.వక్ఫ్ చట్టసవరణ బిల్లుకు వ్యతిరేకంగా పోరాటం చేస్తామన్నారు.ముస్లింలకు ఈ చట్ట సవరణ విఘాతం కలిగిస్తుందని భావించామన్నారు.మైనారిటీల హక్కుల సంరక్షణ కోసం వైసీపీ ముందుంటుందన్నారు.భవిష్యత్ లో కూడా న్యాయ పోరాటానికి కూడా వెనుకాడే ప్రసక్తే లేదన్నారు.మైనారిటీలను టీడీపీ పూర్తిగా విస్మరించిందన్నారు..చట్ట సవరణ బిల్లుకు జనసేన టీడీపీ మద్దతు ఇచ్చాయన్నారు.చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఇద్దరు మైనార్టీలను విస్మరించారని,నమ్మించి మోసం చేసిన చంద్రబాబు, లోకేష్‌:హక్కులను కాలేరాసే విధంగా చట్ట సవరణ బిల్లుకు ఆమోదం తెలిపి మోసం చేశారన్నారు.వక్ఫ్ చట్ట సవరణ బిల్లును వ్యతిరేకించిన ఏకైక పార్టీ వైసీపి అన్నారు.ఈ కార్యక్రమంలో నగర మైనారిటీ అధ్యక్షులు కార్పొరేటర్ మహమ్మద్ షఫీ, మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అలీ అక్బర్, మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి చాక్లెట్ గౌస్, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి షఫీ, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి రాయల్ బాబు,కార్పొరేటర్లు జిలాన్, అరిఫుల్లా, మైనార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి జమీల్, నార్త్ జోన్ ప్రధాన కార్యదర్శి పవర్ అల్తాఫ్, నగర కార్యదర్శి మాస్టర్ అహ్మద్, నాయకులు అతావుల, అక్బర్ అలీ, ఫారూఖ్, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచు వారి బాత్రూం - స్కూల్ ఆవరణంలో లెట్రిన్ గుంత

విద్యార్థుల కాళ్ళకే కాలుష్యం- అధికారులు ఎందుకు మౌనం

బడి ప్రాంగణంలోనే కలుషిత వాతావరణం - పరిశుభ్ర గ్రామాల కళ ఎలా నెరవేరుతుంది

రాష్ట్ర ప్రభుత్వం సంకల్పానికి చెక్కుచెదరని మచ్చ





వల్లూరు **(కదిలించే వార్త) సెప్టెంబర్ 15 :** పిల్లలకు చదువే భవిష్యత్తు అంటారు, కానీ ఈ స్కూల్లోని దుస్థితి చూస్తే %-% చదువు కన్నా ముందు ఆరోగ్యం కాపాడుకోవడమే పిల్లల ముందున్న అసలైన సవాల్ గా మారింది, వల్లూరు మండల పరిధిలోని కేబీజే నగర్ ఎంపీ పీ పాఠశాల ఆవరణంలోనే పక్క ఇంటి లెట్రిన్ గుంత నెలల తరబడి పిల్లల కన్నుల ఎదుట ఉంది, లెట్రిన్ గుంత ఎవరి అనుమతితో పక్కింటి వారు నిర్మించిన, ఈ లెట్రిన్ గుంత స్కూల్ కాంపౌండ్ లోపల స్కూల్ వాకిటికే ఎదురుగా ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, విద్యార్థులు అదే ప్రాంగణంలో మధ్యాహ్న భోజనం చేస్తున్నారని, దానికి దగ్గరగా శౌచాలయం ఉండటం హాస్యాస్పదం మాత్రమే కాదు ప్రమాదకరం కూడా ఉంది, ఇది ఎన్నో రోజులుగా ఇలా ఉంటే పిల్లలు ఎలా ఉంటున్నారు, అక్కడ ఈ సమస్య కొత్తది కాదు గ్రామస్తుల కథనాల ప్రకారం ఇది అనేక రోజులుగా కొనసాగుతోంది, అప్పటి నుంచి ఇప్పటివరకు సంబంధిత అధికారులు ఒక్క అడుగు ముందుకు వేయలేద, గ్రామస్తులు ఫిర్యాదు చెయ్యాలా అప్పుడే పట్టించుకుంటారా అంటూ పట్టించుకోని తీరుపై వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, పిల్లలు అక్కడ రోజూ అసహ్యకరమైన వాసనతో ఉండి చదువు చెప్పుకోవడం చూస్తుంటే, ఎవరి మనసైనా కలవాల్సిందే, ప్రభుత్వం చెబుతున్న పరిశుభ్ర గ్రామీణ భారత్ ఇదేనా, ప్రభుత్వం గ్రామాల పరిశుభ్రతపై ఎంతో సంకల్పంతో ముందడుగు వేస్తోంది, స్వర్ణాంధ్ర స్వచ్ఛ భారత్ అంటూ కార్యక్రమంతో స్కూల్లు అభివృద్ధి చెందుతాయనుకుంటే, ఇక్కడ మాత్రం అది భయంకరంగా నిజంగా విరుద్ధంగా మారుతోందన్నారు, ఈ లెట్రిన్ గుంత పిల్లల హక్కులపై నేరంగా మారుతోంది, ఒక ప్రజా ప్రతినిధులు సర్పంచ్ ఇంటి లెట్రిన్ గుంత స్కూల్ ఆవరణంలో ఉండటం ఏంటి అని స్థానికులు తీవ్రంగా విమర్శిస్తున్నారు, ఇది తెలియకుండా ఉన్నారా లేక తెలిసి కూడా ఎవరికైనా భయపడుతున్నారా, ఇది కేవలం నిర్లక్ష్యం మాత్రమేనా లేక దీని వెనక రాజకీయ రక్షణ ఉందా అని ఊహాగానాలు వెలుస్తున్నాయి, అసలు స్కూల్ భూమిలోకి పక్కింటి లెట్రిన్ ఎలా చొచ్చుకువచ్చింది, స్కూల్ యాజమాన్యం, గ్రామ పంచాయతీ, పీడబ్ల్యూడి, విద్యాశాఖ %-% ఎవరు దీనికి బాధ్యత వహించాలి,కనీసం ప్రభుత్వ అధికారులు ఇప్పటికైనా తక్షణ స్పందననిచ్చి, స్కూల్ ప్రాంగణం నుంచి లెట్రిన్ గుంతను తొలగించి, పరిశుభ్ర వాతావరణాన్ని కల్పించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు, దీనిపై వల్లూరు ఎంఈఓ1 ఎస్ నాగరత్న ను వివరణ అడగగా ఈ స్కూల్ ఆవరణంలోని లెట్రిన్ గుంత గురించి మండల పరిషత్ అధికారి గారికి, డి ఓ సార్ గారికి దృష్టికి తీసుకెళ్లాం దీనిపై వారు పరిశీలిస్తున్నారు అని చెప్పుకుచ్చారు..


# వైసీపీ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి పనులను రాష్ట్ర ప్రజలకు కనిపిస్తున్నప్పటికీ కూటమి ప్రభుత్వానికి కనపడలేదా





పులివెందుల **(కదిలించే వార్త) సెప్టెంబర్ 15 :** రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను అమ్మకానికి పెట్టేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, జగన్మోహన్ రెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధి పనులను రాష్ట్ర ప్రజలకు కనిపిస్తున్నప్పటికీ వారిని కళ్ళు ఉన్న కబోదులుగా మభ్యపెడుతున్నారని, ప్రైవేటీకరణ పేరుతో తన అనునాయులకు ఆర్థికంగా సహాయం చేసేందుకు కూటమి ప్రభుత్వం విధివిధానాల్లో భాగమే మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ అని కడప జిల్లా నియోజకవర్గాల వైసిపి ఇన్చార్జులు పేర్కొన్నారు. పులివెందుల వై ఎస్ ఆర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీ మరియు హాస్పిటల్ ని కడప వైఎస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షుడు పి.రవీంద్రనాథ్ రెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి.అంజాద్ బాషా, మాజీ ఎమ్మెల్యేలు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ,శెట్టిపల్లి రఘురామిరెడ్డి, ఎమ్మెల్సీలు డిసి గోవింద్ రెడ్డి, రామసుబ్బారెడ్డి, మున్సిపల్ చెర్మెన్ వరప్రసాద్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప లు తదితరులు సోమవారం పరిశీలించి చేస్తున్నటువంటి అసత్య ప్రచారాలను కళ్లకు కట్టినట్టు వాస్తవ విషయాలను తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పులివెందులలో నిర్మించినటువంటి మెడికల్ కళాశాలకు సంబంధించి నేషనల్ మెడికల్ కౌన్సిల్ ఇచ్చిన సూచనల మేరకే పులివెందుల మెడికల్ కళాశాలలో పూర్తిస్థాయిలో ఇన్ఫ్రాస్ట్రక్చర్ను అందుబాటులోకి తెచ్చి 50 సీట్లతో మెడికల్ కళాశాలను ప్రారంభించగా కేవలం తెలుగుదేశం పార్టీ నాయకులు అందించిన పులివెందుల కళాశాలలో మెడికల్ కళాశాలకు సంబంధించి తరగతులు వాయిదా పడ్డాయని ఈ ప్రాంత ప్రజల వైద్యం గురించి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆలోచించి అడుగులు వేస్తే చిన్న చిన్న కారణాలతో అడుగులను కాల రాస్తున్నారని 546 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో మెడికల్ కళాశాల నిర్మాణాలు కొనసాగా ఇప్పటికే 400 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి 90 శాతం పనులను పూర్తిచేసుకుని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు, పేదలు కోరుకునేది విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలేనని అలాంటి విద్య, వైద్యం పేదలకు దూరం చేయాలని చూస్తే సహించేది లేదని, చంద్రబాబుకు పిచ్చి పీక్ స్టేజికి చేరి ఆయన ఏమి మాట్లాడుతున్నారో ఆయనకే అర్థం కానీ నెలకొన్నదని, కొట్లు వెచ్చించి వైద్యశాలలను నిర్మిస్తే అందుబాటులోకి తెచ్చి మెరుగైన వైద్యం అందిచ్చాల్సింది పోయి వాటిని ప్రయివేట్ పరం చేయడం దుర్మార్గపు చర్య అని, దివంగత మహానేత వైఎస్ విద్య వైద్యాన్ని చేరువ చేస్తే, చంద్రబాబు వాటిని ప్రయివేట్ పరం చేసి పేదవిద్యార్థులకు వైద్యవిద్యని దూరం చేసే ప్రయత్నం చేస్తున్నారని, పులివెందుల మెడికల్ కాలేజీ కి వైద్యశాలకు వైఎస్ పేరు తొలగించాలని చూస్తున్నారని కానీ ప్రజల గుండెల్లో ఆయన పేర చిరస్థాయిగా నిలిచిపోయిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని రంగాలను అమ్మే కార్యక్రమానికి తెర లేపారని, మా హయాం లో కాలేజీ కి హాస్పిటల్ కి కావలిసిన పరికరాలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చి రోజుకు ఓ పి 700 నుంచి వేయి మందిదాకా ప్రతి రోజు పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నారు తమరు మీ స్థానిక ఎమ్మెల్సీని పంపించి పులివెందుల మెడికల్ కాలేజీ పూర్తికాలేదు అన్ని విష ప్రచారం చేస్తున్నారని, పులివెందుల మెడికల్ కాలేజీ కి ఎన్ ఎమ్ సి 2024-25కు సంబంధించి 50 ఎమ్ బి బి ఎస్ సీట్లు మంజూరు చేస్తే వస్తే మేము సౌకర్యాలు కల్పించలేము అని చెప్తూ మాకు సీట్లు వద్దని కేంద్రానికి లేఖ రాసిన ఘనత కూటమి ప్రభుత్వాన్నిదని, జగన్ మోహన రెడ్డి ప్రజలందరి మంచి విద్య మెరుగైన వైద్యం అందించాలని ఎంతో కష్టపడి 17 మెడికల్ కాలేజీ లను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, రాష్ట్రంలో ఉన్న పోర్ట్ లు అన్ని ప్రభుత్వ ఆస్తులు అమ్మాడానికి సిద్ధం చేశారని, వైజాగ్ స్టైల్ ప్లాంట్ కేంద్రం అమ్మకానికి పెడితే వాళ్లకు మద్దతు అందిస్తున్నారని, బాబు నైజం సంపద సృష్టించడం కాదు.. సంపదను అనుయాయులకు దోచిపెట్టడమే లక్ష్యమని, ప్రజా ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత పాలక ప్రభుత్వంపై ఉండగా కానీ చంద్రబాబు దోచిపెట్టడమే పనిగా పెట్టుకున్నారని, జగన్ సూపర్ స్పెషలిటీ వైద్యశాలల హబ్ గా ఏర్పాటు చేయాలని చూశారని, అందుకే అన్ని జిల్లా కేంద్రాల్లో సూపర్ స్పెషలిటీ వైద్యశాలలు నిర్మించారని, ప్రైవేట్ పరం చేస్తే దుర్మార్గపు ఆలోచనను ప్రభుత్వం విరమించుకోకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని అభూత కల్పనలతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తే అబాసుపాలు కావడం ఖాయం తధ్యమని, మెడికల్ కాలేజీ లను ప్రైవేటికరణ చేయకుండా మేము మా పార్టీ నాయకులు అందరూ కలిసికట్టుగా నిరసనలు తెలియజేస్తామని, నిజాన్ని అబద్ధం చెయ్యాలనుకోవడం సరికాదని ప్రజలు అన్ని గమనిస్తున్నారని అవకాశం వచ్చినప్పుడు అన్ని విధాల బుద్ధి చెబుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్రస్థాయి నాయకులు జిల్లా నాయకులు మరియు పులివెందుల నియోజకవర్గం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనారు.

# అన్నమయ్య జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన శ్రీ ధీరజ్ కునుబిల్లి, ఐపీఎస్..



అన్నమయ్య జిల్లా, క్రైమ్, **(కదిలించే వార్త) సెప్టెంబర్ 15 :** రాష్ట్ర ప్రభుత్వ సాధారణ బదిలీలలో భాగంగా, ఇంతకు ముందు అన్నమయ్య జిల్లా ఎస్పీగా ఉన్న శ్రీ వి.విద్యాసాగర్ నాయుడు, ఐపీఎస్ కృష్ణా జిల్లా ఎస్పీగా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో అల్లూరి సీతారామరాజు జిల్లాలో అడిషనల్ ఎస్పీగా విధులు నిర్వహించిన శ్రీ ధీరజ్ కునుబిల్లి, ఐపీఎస్ అన్నమయ్య జిల్లా నూతన ఎస్పీగా నేడు బాధ్యతలు స్వీకరించారు.. బాధ్యతలు స్వీకరించే సందర్భంగా.. ఏఆర్ సిబ్బందిచే గౌరవ వందనం స్వీకరించారు. ?? మీడియా సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ.. 'అన్నమయ్య జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టడం ఎంతో గౌరవంగా భావిస్తున్నాను" అన్నారు. ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి,డిజిపి, కర్నూల్ రేంజ్ డీఐజీ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**ప్రధాన ప్రాధాన్యతలు:**

జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు పటిష్ట చర్యలు. మహిళలు, పిల్లలపై నేరాల నివారణకు ప్రత్యేక దృష్టి. మాదకద్రవ్యాల నిర్మూలనకు కృషి. జిల్లాలో ఎర్రచందనం అక్రమ రవాణా పై ప్రత్యేక దృష్టి సారిస్తాం.. చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై గట్టి నిఘా ఏర్పాటు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన ఫిర్యాదులను చట్టపరంగా వేగంగా పరిష్కరిస్తాం. పెరుగుతున్న సైబర్ నేరాల నివారణకు గట్టి చర్యలు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు. మాదకద్రవ్యాల నివారణ విషయంలో రాజీ లేని పోరాటం చేస్తాం. డిజిటల్ అరెస్టులు, ఆధార్, క్రెడిట్ కార్డ్ మోసాలపై పెద్ద ఎత్తున ప్రచారం. కళాశాలలు, పాఠశాలల్లో శక్తి టీమ్స్, మహిళా పోలీసులు, మీడియా సహకారంతో సైబర్ నేరాలు, పోక్సో చట్టంపై అవగాహన. ప్రజలు, మీడియా సహకారంతోనే నేరాల నివారణ సాధ్యం.

**పోలీసు అధికారులకు సూచనలు..**

జిల్లా పోలీసు అధికారులతో ప్రత్యేక సమావేశం.

నేర నియంత్రణలో గట్టి చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం.

ప్రజల నమ్మకం పొందేలా ప్రజా-పోలీసు స్నేహ సంబంధాలు పెంపు.

**ఎస్పీ ప్రత్యేక సందేశం..**

ప్రజలందరూ భయరహితంగా జీవించేలా చూడటం పోలీసు శాఖ ధ్యేయం. సైబర్ నేరాలను అరికట్టేందుకు ఆధునిక సాంకేతికత వినియోగం. మహిళా భద్రతకు ప్రాధాన్యత %-% 'శక్తి టీమ్స్' బలోపేతం. పోలీసు సిబ్బంది సంక్షేమం, శిక్షణ, వృత్తి అభివృద్ధికి కృషి.

"ప్రజల భాగస్వామ్యంతోనే నేర రహిత సమాజం సాధ్యం" అని ఎస్పీ స్పష్టం.

**ఎస్పీ నేపథ్యం ఇలా ఉంది..**

2020 బ్యాచ్ లో ఐపీఎస్ కు ఎంపికయ్యారు. 2021లో ఐఏఎస్ కు ఎంపికయ్యారు. వీరి తల్లి పార్వతి (గృహిణి) తండ్రి కె. వెంకటరమణ అడిషనల్ ఎస్పీ గా శ్రీకాకుళం జిల్లాలో విధులు నిర్వర్తిస్తున్నారు. ఐఏఎస్ గా ఎంపికైనప్పటికీ తన తండ్రిని స్ఫూర్తిగా తీసుకొని ఐపీఎస్ గా కొనసాగుతున్నారు. నేడు అన్నమయ్య జిల్లా ఎస్పీ గా బాధ్యతలు స్వీకరించారు.

**స్వాగతం - సుస్వాగతం??**

జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) శ్రీ యం. వెంకటాద్రి, రాజంపేట ఏఎస్పీ శ్రీ. మనోజ్ రామనాథ్ హెగ్డే ఐపీఎస్, మదనపల్లి డిఎస్పీ ఎస్.మహేంద్ర, రాయచోటి డిఎస్పీ యం.ఆర్. కృష్ణమోహన్, ఏఆర్ డిఎస్పీ యం. శ్రీనివాసులు, సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐ లు, ఆర్ఎస్ఐలు, డిపిఓ సిబ్బంది కొత్త ఎస్పీ ని కలసి మొక్కలు, పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# విద్య రంగంలో స్టేట్ బెస్ట్ టీచర్ అవార్డు గ్రహీత ప్రసాద్ ప్రత్యేకం

ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రశంస




పులివెందుల **(కదిలించే వార్త) సెప్టెంబర్ 15 :** విద్యాసేవరంగంలో రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మానూరు పాఠశాల హెచ్ఎం కామ్రేడ్ తెర ప్రసాద్ ప్రత్యేకమని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు వచ్చిన సోమవారం సందర్భంగా ఆయన కార్యాలయంలో అవార్డు గ్రహీతలు సత్కరించి జ్ఞాపికను అందజేశారు ఆయన సేవలను కొనియాడారు. నూజివీడు యుటిఎఫ్ కార్యాలయంలో యుటిఎఫ్ తరఫున నూజివీడు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బొద్దుకోల్ల బాబురావు చెన్నకేశవులు ఆగిరిపల్లి మండల శాఖ అధ్యక్షులు హాజరయ్య ముసునూరు మండల శాఖ అధ్యక్షులు గుడిమల్లి రాంబాబు పద్మ కిషోర్ నూజివీడు డివిజన్ ఇంచార్జ్ జివిఆర్ గిరి యుటిఎఫ్ ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ జిల్లా ఆడిట్ కన్వీనర్ బంటు మోహన్రావు అవార్డు గ్రహీతలు స్టార్ ప్రసాద్ బత్తుల అనురాధ పంతకాని వీరకోటి కాసాని గంగయ్యుడు లను సాలువ షీల్డ్ లతో సత్కరించి జ్ఞాపకను అందజేశారు.

# అన్నదాతలు అంటే అంత అలుసా!

విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంపై రైతులు ఆగ్రహం.

ఓడూరు ఉజ్వలరెడ్డి



వరదయ్యపాలెం **(కదిలించే వార్త) సెప్టెంబర్ 15 :** అందరికీ ఆకలి తీర్చే అన్నదాతలు పట్ల చిన్న చూపు చూడడం సబబేనా వేదికలపై రాజకీయ నాయకులు మొదలు ప్రభుత్వాలు సైతం రైతే రాజు రైతు లేనిదే రాజ్యం లేదు అంటూ నినాదాలు ఇవ్వడమే తప్ప అన్నదాత కష్టాలను పట్టించుకునే నాధుడే లేదనడానికి ఈ నిదర్శనం ఒక ఉదంతం తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం బత్తలవల్లం పంచాయితీ పరిధిలో అన్నదాతల విద్యుత్ సరఫరాలో సంబంధిత అధికారుల నిర్లక్ష్యం కొట్టుకొచ్చినట్టు కనిపిస్తుంది ఈ గ్రామంలో సుమారు పదిమంది రైతులు భూములు సాగు చేసినందుకు దశాబ్దాల క్రితం ఏర్పాటుచేసిన విద్యుత్ లైన్లను గతంలో ఎవరో అగంతకులు తీసుకెళ్ళడంతో దాదాపు రెండు సంవత్సరాలుగా సదరు రైతులు తమ పంట పొలాలను సాగుచేసుకునెందుకు వీలు లేకుండా బీడు భూములుగా మార్చేశారు, ఇదే విషయంగా విద్యుత్ శాఖ అధికారులను పలుమార్లు సంప్రదించినా వారి నుంచి సరైన సమాధానం లేదని అన్నదాతలు వాపోయాయి ఎన్నికల సమయంలో అన్నదాతలకు అన్ని విధాల అండగా ఉంటాం అన్న ప్రజా ప్రతినిధులు తమకు జరిగిన అన్యాయం పై ఇప్పుడు పెదవి ఇప్పకపోవడం గమనార్హం ఇలాంటి సమయంలో అన్నదాతలను ఆదుకునే నాథుడు లేడా అన్న సందేహం పలువురుని కలచి వేస్తుంది కష్టించి పంట పొలాల్లో పంటలు పండించి తమకు గిట్టుబాటు ధర రాకున్నా పండించిన పంట పదిమందికి ఆహారంగా ఉపయోగపడుతుదన్న సంతోషంతో ఎన్ని కష్టాలు వచ్చినా తమ ప్రయత్నాన్ని విరమించుకోకుండా పదిమంది కి పట్టెడు అన్నం పెట్టే అన్నదాతలు పట్ల విద్యాశాఖ అధికారులు అలసత్వం వీడి అన్నదాతల సమస్యలను పరిష్కరించాలని వైఎస్ఆర్సిపి నాయకుడు ఓడూరు ఉజ్వలరెడ్డి రైతులతో కలిసి బత్తలవల్లం గ్రామ సచివాలయంలో సచివాలయ కార్యదర్శి యూసఫ్ ఖాన్ కు వినతిపత్రం సమర్పించి ఈ సమాచారం మీ ద్వారా జిల్లా కలెక్టర్ వారి సమాచారం అందించి మాకు న్యాయం చేయాలని ప్రార్ధించారు ఈ కార్యక్రమంలో రైతులు ప్రకాశ్ రెడ్డి,పాపయ్య, శ్రీనివాసులు,సెల్వరాజ్,చెల్లయ్య,రమణయ్య మణి తదితరులు పాల్గొన్నారు (కోసమేరుపు ఈ అన్నదాతలు దగ్గర్నుంచి విద్యుత్ అధికారులు నెల నెలా విద్యుత్ చార్జీలు వసూలు చేయడం గమనార్హం )

కదిలించే వార్త తెలుగు దినపత్రిక
మంగళవారం- 16 - సెప్టెంబర్ - 2025

## జిల్లా వ్యాప్తంగా పోలీసులు విస్తృత వాహన తనిఖీలు



అన్నమయ్య జిల్లా, **(కదిలించే వార్త) సెప్టెంబర్ 15 :** అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి, ఐపీఎస్ ఆదేశాల మేరకు, సోమవారం సాయంత్రం జిల్లా వ్యాప్తంగా పోలీసులు విస్తృత వాహన తనిఖీలు చేపట్టారు. పట్టణాలు, మండల కేంద్రాలు, జాతీయ మరియు రాష్ట్రీయ రహదారుల ప్రవేశం, నిష్క్రమణ ప్రాంతాల్లో ఈ తనిఖీలు విస్తృతంగా జరిగాయి. అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలు, రోడ్డు భద్రతా నియమాల ఉల్లంఘనలకు అడ్డుకట్ట వేయడమే ఈ తనిఖీల ప్రధాన ఉద్దేశమని ఎస్పీ తెలిపారు. ద్విచక్రవాహనం నడిపే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పోలీసులు సూచించారు. సెల్‌ఫోన్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్‌లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణీకులను తరలిస్తే కూడా చర్యలు తప్పవని అధికారులు స్పష్టం చేశారు.



మైనర్లు వాహనాలు నడపడం రోడ్డు ప్రమాదాలకు కారణమవుతుందని తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. అతివేగం, ట్రిపుల్ రైడింగ్, ఓవర్‌లోడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ ఫోన్ డ్రైవింగ్ వంటి ఉల్లంఘనలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, అవసరమైన చోట కఠిన చర్యలు కూడా తీసుకున్నారు. ప్రజల ప్రాణ భద్రతకే ఈ చర్యలన్నీ చేపడుతున్నామని, రోడ్డు నియమాలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా ఎస్పీ పునరుద్ఘాటించారు.

## పిజిఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంలో ఆలస్యం చేయరాదు" జిల్లా ఎస్పీ స్పష్టం..





రాయచోటి, **(కదిలించే వార్త) సెప్టెంబర్ 15 :** అన్నమయ్య జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఈరోజు (సోమవారం) "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం)" కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్. నిర్వహించారు. ప్రజల సమస్యలను నేరుగా విని, జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల అర్జీలను స్వీకరించారు,

కుటుంబ కలహాలు.
సైబర్ మోసాలు.
భూ–ఆస్థి వివాదాలు.
నకిలీ పత్రాలు.
అధిక వడ్డీలు.
ఆన్‌లైన్ మోసాలు.
ప్రేమపేరుతో మోసాలు. మరియు ఇతర సమస్యలపై ఎస్పీ స్వయంగా విచారణ జరిపారు.

ఎస్పీ ఫిర్యాదులపై సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, చట్టపరిదిలో "తక్షణ న్యాయం అందించాలి ఆలస్యం చేయరాదు" అని ఆదేశించారు. చట్టపరమైన చర్యలు తీసుకున్న వెంటనే, వివరాలతో కూడిన నివేదికలను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపాలి అని స్పష్టం చేశారు.పిజిఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంలో ఆలస్యం చేయరాదు" జిల్లా ఎస్పీ స్పష్టం..

## నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన గిరిరాజు నగేష్







కొత్తచెరువు**(కదిలించే వార్త) సెప్టెంబర్ 15 :** భారత ప్రధాని నరేంద్ర మోడీ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ జన్మదిన వేడుకల సందర్భంగా కొత్తచెరువు మండలం మల్లెంపల్లి గ్రామం నందు వృద్ధులకు మరియు వికలాంగులకు నిత్యవసర వస్తువులు ఫ్యాన్లు దోమతెరలు గిరిరాజు నగేష్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వృద్ధాశ్రమం వ్యవస్థాపకులు డేవిడ్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి

### పి జి ఆర్ ఎస్ కు 334 అర్జీలు.



అనంతపురం, కలెక్టరేట్, **(కదిలించే వార్త) సెప్టెంబర్ 15 :** జిల్లా లోని సుదూర ప్రాంతాల నుండి తమ సమస్యలు పరిష్కారం అవుతాయని అర్జీదారులు ఎంతో ఆశతో ప్రజా సమస్యల పరిష్కారవేదికకార్యక్రమము నకు వస్తారని అర్జీదారుడు సంతృప్తిచెందేలా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ శివ నారాయణన్ శర్మ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పి జి ఆర్ ఎస్)ప్రజా సమస్యలపరిష్కారకార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ తోపాటు అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, డిఆర్ఓ మలోలా , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఆనంద్, రామకృష్ణారెడ్డి , రామ్మోహన్, మల్లికార్జునుడు, వ్యవసాయశాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ హాజరై ప్రజల నుండి 334 దాకా ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ శివ నారాయణన్ శర్మ మాట్లాడుతూ.... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీతగడువులోపుతప్పనిసరిగా పరిష్కరించాలని ఆదేశించారు. ముఖ్యంగా పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలనుపరిష్కరించాలన్నారు మండల స్థాయి అధికారులు ఆయాశాఖలద్వారాస్వీకరించిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. చాలావరకుకొన్నిమండలాలలో రెవెన్యూ, మునిసిపల్, డి ఆర్ డి ఏ, వ్యవసాయ శాఖ, డ్వామా తదితర శాఖలలో అర్జీలు పెండింగ్ లో ఉన్నందున వాటిని పారదర్శకంగా పరిష్కార మార్గాల చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి అర్జీదారులు పెన్షన్ల మంజూరు, ఇంటి స్థలాలు, రేషన్ కార్డులు మంజూరు, భూ సమస్యల పరిష్కారం తదితర అంశాలతో కూడిన వినతులను సమర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## జిల్లాకు కొత్తగా 6,57,248 క్యూఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ రైస్ కార్డులు ప్రభుత్వం నుంచి సరఫరా

### జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



అనంతపురం, **(కదిలించే వార్త) సెప్టెంబర్ 15 :** జిల్లాకు కొత్తగా 6,57,248 క్యూఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ రైస్ కార్డులు ప్రభుత్వం నుంచి సరఫరా చేయడం జరిగిందని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ తెలిపారు. సోమవారం అనంతపురం నగరంలోని అశోక్ నగర్ లో సచివాలయ ఉద్యోగుల ద్వారా కార్డుదారుల ఇంటి వద్దనే వారికి సంబంధించిన క్యూఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ రైస్ కార్డులను జాయింట్ కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ క్యూఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీ జిల్లాలోని అన్ని మండలాల్లో ఈరోజు ప్రారంభమైందన్నారు. స్మార్ట్ రైస్ కార్డులను సంబంధిత గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల ద్వారా కార్డుదారుల ఇంటి వద్దనే పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా స్మార్ట్ రైస్ కార్డులను పంపిణీ చేయాలని అర్బన్ తహసీల్దార్, సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్లను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. స్మార్ట్ రైస్ కార్డులను కార్డుదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ వెంకటేశ్వర్లు, అర్బన్ తహసీల్దార్ హరికుమార్, సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ భాష, సచివాలయ ఉద్యోగులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# కొనసాగుతోన్న కలెక్టర్ల సదస్సు

### ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ...

విజయవాడ, **(కదిలించే వార్త) సెప్టెంబర్ 15 :** పాలనలో మొదటి ఏడాది పరీక్షలు పూర్తి అయిపోయాయి ఇక బాధ్యతగా పనిచేయాల్సిన సమయం వచ్చింది ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయకపోతే ఫలితాలు రావు. సాంకేతికత పెరిగిన దృష్ట్యా స్మార్ట్ వర్క్ చేయాల్సిందే వాట్సప్ గవర్నెన్స్ ద్వారా పౌరసేవలు అందిస్తున్నాం ఏఐ, డేటా లేక్ వంటి వాటి ద్వారా సమన్వయం చేసుకుంటూ వెళ్లాలి పథకాలు, కార్యక్రమాల అమలు



కోసం ఆర్టీజీఎస్ సేవల్ని ఉపయోగించుకోవాలి విజన్ రూపొందించి దానికి నిధులు కేటాయించకపోతే ఇబ్బందులు వస్తాయి సంపద సృష్టించి ఆదాయాన్ని పెంచి సంక్షేమం అమలు చేస్తామని చెప్పాం అదే విధంగా సూపర్ సిక్స్‌ను సక్సెస్ చేశాం దేశంలోనే అతిపెద్ద సంక్షేమ పథకం పెన్షన్లు. 64 లక్షల మంది లబ్ధిదారులకు పెన్షన్ ఇస్తున్నాం తల్లికి వందనం ద్వారా చదువుకునే ప్రతి విద్యార్థికి ఆర్థికసాయం చేస్తున్నాం ఏడుగురు పిల్లలు ఉన్న తల్లికి కూడా ఈ పథకాన్ని వర్తింప చేశాం. ఆ కుటుంబాల్లో సంతోషం వ్యక్తం అవుతోంది. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలలకు వెళ్లే పరిస్థితులు వచ్చాయి. ఉచిత బస్సు అమలు చేయలేమని కొందరు విమర్శించారు...కానీ స్త్రీశక్తి పథకం సఫలమైంది. 50 శాతం మహిళల్ని వంటింటికే పరిమితం చేస్తే వారి శక్తియుక్తులు వృథా అవుతున్నాయి పనిచేయగల వారిని సమర్థంగా వినియోగించుకుంటే జీఎస్డీపీ పెరుగుతుంది. ఉచిత బస్సు ప్రయాణం–స్త్రీశక్తి పథకం ఆర్థిక వ్యవస్థలో చాలా మార్పు తెస్తుంది.



పథకం అమలు తర్వాత 90 శాతం మేర ఆర్టీసీలో ఆక్యుపెన్సీ పెరిగింది... ఆర్టీసీ అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలుపుతున్నా దీపం2 పథకం ద్వారా మూడు ఏడాదికి ఉచితంగా 3 సిలిండర్లు ఇస్తున్నాం అన్నదాత సుఖీభవ ద్వారా మొదటి విడతలో రూ.7 వేల రూపాయలు ఇచ్చాం. మూడు విడతల్లో రూ.20 వేలు ఆర్థిక



సాయం అందిస్తాం ఆటో డ్రైవర్లకు కూడా రూ.15 వేలను అక్టోబరు 1 తేదీన ఇస్తాం పీపీపీ విధానంలో పోర్టులు, ఇన్ఫ్రా పెరిగింది. ఆర్థిక అసమానతలు పెరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనందరిదీ. సమాజంలోని అన్ని ప్రాంతాల్లోనూ అవకాశాలు రావాలి...ప్రతిఫలాలు అందాలి గతంలో రాయలసీమ అత్యంత గడ్డ పరిస్థితిని ఎదుర్కొనే ప్రాంతం..ఇప్పుడు కోనసీమతో సమానంగా ఉంది ప్రపంచంలోని నలుగురు ఐటీ నిపుణుల్లో ఒకరు భారతీయుడైతే అందులో ఏపీవాళ్లే ఎక్కువ ఉన్నారు రాయలసీమలో డ్రిప్ ఇరిగేషన్ లాంటి విధానాలతో సమర్థనీటి నిర్వహణ ద్వారా మంచి ఫలితాలు సాధించాం పట్టిసీమతో



డెల్టాలో వాడే కృష్ణానీటిని పొదుపు చేసి శ్రీశైలం ద్వారా రాయలసీమకు నీళ్లు ఇవ్వగలిగాం ప్రస్తుతం హంద్రీనీవా ప్రధాన కాలువను 100 రోజుల్లో పూర్తి చేసి కుప్పం వరకూ కృష్ణా నీళ్లు తీసుకెళ్లాం గోదావరిలో వేలాది టీఎంసీల నీళ్లు సముద్రంలోకి వృధాగా పోతున్నాయి. సమర్ధ




నీటి నిర్వహణతో రిజర్వాయర్లు నింపాం. వాణిజ్య పంటల విషయంలోనూ సరైన సమయానికి నిర్ణయాలు తీసుకుని లాభం వచ్చేలా చేయాలి కలెక్టర్లు బ్యూరోక్రాటిక్‌గా కాకుండా మానవీయ కోణంలో నిర్ణయాలు తీసుకుని పాలసీలు అమలు చేయాలి ఐదేళ్లలో 25 కలెక్టర్ల కాన్ఫరెన్సులు, 125 కేబినెట్ సమావేశాలు, ఎస్ఐపీబీ సమావేశాలు నిర్వహిస్తాం. ప్రభుత్వం అందించే సేవలన్నిటిలోనూ సంతృప్త స్థాయే కొలమానం అవుతుంది.

# మానవీయ కోణంలో పని చేయండి... క్షేత్ర స్థాయిలో పర్యటించండి

డబుల్ ఇంజిన్ సర్కార్.... డబుల్ డిజిట్ గ్రోత్
వారసత్వ ఆస్తులను ఆక్రమించే వాళ్ల ఆటలు కట్టించాలి
జీఎస్టీ సంస్కరణల ఫలాలు అందరికీ అందాలి
నాలుగో కలెక్టర్ల కాన్ఫరెన్స్ తొలి రోజు సమావేశంలో సీఎం దిశా నిర్దేశం
కొత్తగా నియమితులైన కలెక్టర్లకు ప్రజల తరపున అభినందనలు తెలిపిన సీఎం

అమరావతి, **(కదిలించే వార్త) సెప్టెంబర్ 15 :** "కలెక్టర్లు, అధికారులు మానవీయ కోణంలో ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి. ఆఫీసులో కూర్చొని పేపర్ మీద చూస్తే అంతా చక్కగా ఉంటుంది.. సవ్యంగానే కన్పిస్తుంది. క్షేత్ర స్థాయిలో పర్యటించాలి. వాస్తవాలు గ్రహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. సచివాలయంలోని ఐదో బ్లాకులో సోమవారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన రెండు రోజుల కలెక్టర్ల కాన్ఫరెన్స్ ప్రారంభం అయింది. తొలి రోజున వివిధ అంశాలపై చర్చించారు. జిల్లాల్లో ప్రగతి, సంక్షేమ–అభివృద్ధి కార్యక్రమాల అమలుపై సమీక్షించడంతో పాటు... కేటగిరీల వారీగా శాఖలపై సీఎం సమీక్షించారు. లాజిస్టిక్స్, ఇన్ఫ్రా, స్వచ్ఛాంధ్ర, సర్కులర్ ఎకానమీ వంటి అంశాలపై చర్చించారు. సూపర్ సిక్స్, పీ4 అమలు వంటి అంశాల అమలు ఏ విధంగా జరుగుతున్నాయోననే అంశాన్ని కలెక్టర్లకు వివరించారు. నిర్దేశించుకున్న లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలని, అలాగే జీఎస్డీపీ గ్రోత్ వంటి అంశాలపై సీఎం దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."కొత్తగా నియమితులైన కలెక్టర్లకు ప్రజలు, క్యాబినెట్ తరపున శుభాభినందనలు. కలెక్టర్లు తమను తాము నిరూపించుకోవాల్సిన అవసరం ఉంది. ప్రధాని, సీఎం తర్వాత కలెక్టర్లే అత్యంత కీలకమైన వ్యక్తులు. జిల్లా రూపు రేఖల్ని మార్చటంలో వారిదే ప్రధాన బాధ్యత. ప్రభుత్వం రూపొందించిన విధానాలను సక్రమంగా అమలు చేసేది కలెక్టర్లే. సీఎస్, డీజీపీల నుంచి క్షేత్రస్థాయి వరకూ సరైన వ్యక్తి సరైన చోట ఉండాలనే లక్ష్యంతో నియామకాలు చేశాం. అన్ని కోణాల్లో ఆలోచించి ఎమ్మెల్యేల అభ్యర్థుల ఎంపిక, కేబినెట్ కూర్పు చేశాం. అదే తరహాలో సమర్థులైన వారి కోసం కలెక్టర్ల పోస్టింగులు చేపట్టాం. దీనికి అనుగుణంగా పని చేయాలి. మంచి పేరు తెచ్చుకునేలా కలెక్టర్లు పని చేయాలి. పని తీరు చక్కగా ఉన్నవాళ్లను నేను ఎప్పుడూ మార్చలేదు. ప్రభుత్వం అందించే సేవలన్నిటిలోనూ సంతృప్త స్థాయే కొలమానం అవుతుంది. సంక్షేమ–అభివృద్ధి కార్యక్రమాలకు ఎంతటి ప్రాధాన్యం ఇస్తారో... శాంతి భద్రతల విషయంలో కూడా అంతే ప్రాధాన్యత ఇవ్వాలి. ఇక్కడ పని చేసిన అధికారులు ఆర్బీఐ లాంటి సంస్థలకు వెళ్లారు. నేను అధికారులకు పూర్తిగా సపోర్ట్ అందిస్తాను. కానీ విఫలమైతే మాత్రం కఠినంగానే నిర్ణయాలు తీసుకుంటా. కలెక్టర్ల సదస్సు కొత్త ట్రెండ్‌ను సృష్టించాలని కోరుతున్నాను." అని సీఎం చెప్పారు.



ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే బాధ్యత మాది... మీది

"ఆర్థిక అసమానతలు తగ్గించేందుకు అభివృద్ధితో పాటు సంక్షేమాన్ని అమలు చేస్తున్నాం. అందరినీ సాధికారిత దిశగా నడిపిస్తామని చెప్పిన హామీని విశ్వసించే ఎన్డీఏ కూటమికి 94 శాతం స్ట్రైక్ రేట్ ఇచ్చారు. సంపద సృష్టించి ఆదాయాన్ని పెంచి సంక్షేమం అమలు చేస్తామని చెప్పాం. కలెక్టర్లు, అధికారులు ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలి. చెప్పినట్టుగా సూపర్ సిక్స్‌ను సక్సెస్ చేశాం. దేశంలోనే అతిపెద్ద సంక్షేమ పథకం పెన్షన్లు. 64 లక్షల మంది లబ్ధిదారులకు పెన్షన్ ఇస్తున్నాం. తల్లికి వందనం ద్వారా చదువుకునే ప్రతి విద్యార్థికి ఆర్థిక సాయం చేస్తున్నాం. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలలకు వెళ్లే పరిస్థితులు వచ్చాయి. ఉచిత బస్సు అమలు చేయలేమని కొందరు విమర్శించారు. కానీ స్త్రీశక్తి పథకం సక్సెస్ అయింది. 50 శాతం మహిళల్ని వంటింటికే పరిమితం చేస్తే వారి శక్తియుక్తులు వృథా అవుతున్నాయి. రాష్ట్రాభివృద్ధికి మహిళా శక్తి కీలకం. ఉచిత బస్సు ప్రయాణం–స్త్రీశక్తి పథకం ఆర్థిక వ్యవస్థలో చాలా మార్పు తెస్తుంది. పథకం అమలు తర్వాత 90 శాతం మేర ఆర్టీసీలో ఆక్యుపెన్సీ పెరిగింది. ఆర్టీసీ అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలుపుతున్నా. దీపం2 పథకం ద్వారా ఏడాదికి ఉచితంగా 3 సిలిండర్లు ఇస్తున్నాం. అన్నదాత సుఖీభవ ద్వారా మొదటి విడతలో రూ.7 వేలు ఇచ్చాం. ఆటో డ్రైవర్లకు కూడా రూ.15 వేలను అక్టోబరు 1 తేదీన ఇస్తాం. సమాజంలోని అన్ని వర్గాలకూ అవకాశాలు రావాలి... ప్రతిఫలాలు అందాలి. గతంలో గడ్డు పరిస్థితుల్లో ఉన్న రాయలసీమ... ఇప్పుడు కోనసీమతో సమానంగా ఉంది. రాయలసీమలో డ్రిప్ ఇరిగేషన్ లాంటి విధానాలతో సమర్థనీటి నిర్వహణ ద్వారా మంచి ఫలితాలు సాధించాం. పట్టిసీమతో డెల్టాలో వాడే కృష్ణానీటిని పొదుపు చేసి శ్రీశైలం ద్వారా రాయలసీమకు నీళ్లు ఇవ్వగలిగాం. ప్రస్తుతం హంద్రీనీవా ప్రధాన కాలువను 100 రోజుల్లో పూర్తి చేసి కుప్పం వరకూ కృష్ణా నీళ్లు తీసుకెళ్లాం. గోదావరిలో వేలాది టీఎంసీల నీళ్లు సముద్రంలోకి వృధాగా పోతున్నాయి. సమర్థ నీటి నిర్వహణతో రిజర్వాయర్లు నింపాం. వాణిజ్య పంటల విషయంలోనూ సరైన సమయానికి నిర్ణయాలు తీసుకుని లాభం వచ్చేలా చేయాలి." అని సీఎం వివరించారు.

### జీఎస్టీ సంస్కరణలపై క్షేత్రస్థాయి ప్రచారం

"వారసత్వంగా వచ్చిన ఆస్తులను వివాదాలను సృష్టించి కాజేసే పరిస్థితి నుంచి మార్చాలి. గతంలో భూ వివాదాలను సృష్టించారు. రెవెన్యూ వ్యవస్థను చిన్నాభిన్నం చేశారు. దీన్ని సరి చేయాలి. రిజిస్ట్రేషన్ పత్రాలను ట్యాంపర్ చేయకుండా ఉండేలా రూపొందించే విధానం ఉండాలి. ఇక జీఎస్టీ రెండో దశ సంస్కరణల ఫలాలు ప్రజలందరికీ అందేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి. దీనిపై ఒక నెలపాటు ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తాం. దేశంలోనే అతితక్కువ లాజిస్టిక్స్ వ్యయం ఏపీలో ఉండాలి. జాతీయ, రాష్ట్ర రహదారులపై గుంతలు ఉండటానికి వీల్లేదు. మానవ వనరుల నైపుణ్యంపై కూడా దృష్టి సాధించాలి. స్వచ్ఛభారత్, సర్క్యులర్ ఎకానమీ కూడా మనకు కీలకం అవుతుంది. కాలుష్య రహిత పర్యావరణం ఉండాలి. ఐటీ సేవల్లో రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించాలి. ఆదాయార్జన శాఖలు మరింత సమర్థవంతంగా పని చేయాలి. హెల్తీ, వెల్తీ, హ్యాపీతో పాటు ఈజ్ ఆఫ్ లివింగ్ ముఖ్యమైన అంశం కావాలి." అని చంద్రబాబు చెప్పారు.

### విజన్ డాక్యుమెంటే... భగవద్గీత, ఖురాన్, బైబిల్

"డబుల్ ఇంజన్ సర్కార్– డబుల్ డిజిట్ గ్రోత్ ఉండాలన్న లక్ష్యంతోనే పని చేస్తున్నాం. 2047 వరకూ 15 శాతం వృద్ధి రేటు సాధించాలన్న లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోంది. ప్రస్తుతం వృద్ధిరేటు 10.5 శాతం ఉంది. ఈ ఏడాది తలసరి ఆదాయాన్ని రూ.3.47 లక్షలకు తీసుకెళ్లాలని ప్రయత్నిస్తున్నాం. 2029 నాటికి రూ.29 లక్షల జీఎస్డీపీ లక్ష్యం. అప్పటికి రూ.4.67 లక్షల తలసరి ఆదాయం లక్ష్యంగా మనం పని చేయాలి. భారత్ నెంబర్ 1 కావాలన్న ఆకాంక్షతోనే ప్రధాని మోదీ పని చేస్తున్నారు. భారత ఆర్థిక వ్యవస్థ 11వ స్థానం నుంచి 4 స్థానానికి చేరుకుంది. మరో 22 ఏళ్లలో స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు పూర్తి అవుతుంది. ఆ సమయానికి భారత్ కూడా అగ్రస్థానానికి చేరుకుంటుంది. కేంద్రం 2047 వికసిత్ భారత్ ప్రణాళిక తయారు చేస్తే... ఏపీ 2047 స్వర్ణాంధ్ర విజన్ రూపొందించింది. ఇది అధికారులందరికీ భగవద్గీత, బైబిల్, ఖురాన్ కావాలి. భారత్ అభివృద్ధికి తోడుగా ఆంధ్రప్రదేశ్ కూడా అగ్రస్థానానికి ఎదగాలి." అని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. కలెక్టర్ల సమావేశంలో మంత్రులు, సీఎస్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఏవి నారాయణరెడ్డి. జూటూరు శిలాస్.బుల్లెట్ లింగమయ్యను పుష్ప నారాయణ రెడ్డి ని ఆది ని పరామర్శించిన ఎస్సీ ఎస్టీ



తాడపత్రి మండలం జూటూరు, **(కదిలించే వార్త) సెప్టెంబర్ 15 :** తాడపత్రి మండలం జూటూరు గ్రామానికి చెందిన వాల్మీకి సేవాదళ్ పార్లమెంట్ అధ్యక్షుడు బుల్లెట్ లింగమయ్యను ఈరోజు వాల్మీకి సంఘాలకు చెందిన పలువురు నాయకులు, ప్రముఖులు పరామర్శించారు. ఇటీవల ఆయన అనారోగ్యానికి గురికావడంతో స్వగ్రామంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో వాల్మీకి సంఘాలకు చెందిన నాయకులు ఆయనను ప్రత్యేకంగా కలుసుకుని ఆరోగ్య వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో శిలాస్ విజయ భాస్కర్, నారాయణరెడ్డి, ఆది తదితరులు పాల్గొని, లింగమయ్య త్వరగా కోలుకుని తిరిగి ప్రజా సేవలో నిమగ్నమవ్వాలని ఆకాంక్షించారు. వారి వెంట ఎస్సీ, ఎస్టీ వాల్మీకి సంఘాల ప్రతినిధులు కూడా హాజరై సంఘీభావం వ్యక్తం చేశారు. నాయకులు మాట్లాడుతూ, "బుల్లెట్ లింగమయ్య ఎప్పుడూ వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారు. ఆయన సామాజిక నిబద్ధత, సేవా భావం అందరికీ ఆదర్శప్రాయమైనది. ఇటువంటి నాయకులు సమాజానికి బలమై ఉంటారు. ఆయన ఆరోగ్యంగా ఉండటం వాల్మీకి సంఘాల బలాన్ని మరింత పెంచుతుంది. త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి క్షేత్రస్థాయిలో పని చేయాలని కోరుకుంటున్నాం," అని పేర్కొన్నారు. అలాగే వారు, వాల్మీకి సంఘాలు ఎల్లప్పుడూ ఐకమత్యంతో ముందుకు సాగాలని, ఇలాంటి సందర్భాల్లో ఒకరికొకరు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. లింగమయ్య గారి నాయకత్వం వల్ల ఎన్నో సేవా కార్యక్రమాలు, బలహీన వర్గాల అభివృద్ధి చర్యలు కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. పరామర్శ కార్యక్రమంలో స్థానిక యువత, వాల్మీకి సంఘ సభ్యులు, భక్తులు కూడా పెద్ద ఎత్తున పాల్గొని సంఘీభావం వ్యక్తం చేశారు. ఆయన త్వరగా కోలుకోవాలని అందరూ హృదయపూర్వకంగా ఆకాంక్షించారు.



## సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో 1791 మంది ఆత్మ బంధువులకు పిండ ప్రధాన కార్యక్రమం

ప్రస్తుత పరిస్థితులలో మానవత్వం పూర్తిగా మాయమై పక్కవాన్ని కూడా, కలవడానికి బయపడుతున్న ఈ రోజులలో మానవత్వం ఇంకా మిగిలివుందని కరోన లాంటి వ్యాదులు మనుషులను చంపవచ్చునేమోకని సాయి ట్రస్ట్ సభ్యుల యొక్క మానవత్వాన్ని చంపలేదని మరొకసారి నిరూపించారు.





అనంతపురం,**(కదిలించే వార్త) సెప్టెంబర్ 15 :** వివరాల్లోకి వెళ్ళితే సాయి ట్రస్ట్ ద్వార అంతిమ సంస్కారాలు నిర్వహించినటువంటి 1791 మంది ఆత్మ బంధువులకు కి వారి వారి సంప్రదాయాలను అనుసరించి సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో పూడ్చడం, లేదా కాల్చడం సాంప్రదాయ పద్దతిలో నిర్వహించారు. అంతటితో ఆగ కుండ వారందరికీ ఉత్తమ గతులు కలగాలని అకాల మరణం చెందినా వారి ఆత్మలకు శాంతి కలగాలని మహాలయ పక్షాలలో ఈ దినం సోమవారం అష్టమి రోజున ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రము బోర్డర్ లోని కృష్ణ, తుంగబద్ర నది సంగమ ప్రదేశం లో 1791 మందికి వారి వారి పేరులతో పిండ ప్రదానం చేయడం జరిగింది. ఆకాల మరణం పొందిన వీరందరికీ కైవల్యం ప్రసాదించాలని పిండ ప్రధానం , తిల తర్పణలు, గోదానం, భూదానం, సువర్ణ దానం, తదితర దానాలను గో తులా బార కార్యక్రమాలను సాంప్రదాయ పద్దతిలో సాయి ట్రస్ట్ అద్యక్షుడు విజయసాయి కుమార్ ఘనంగా నిర్వహించారు. సాయి ట్రస్ట్ అద్యక్షుడు విజయసాయి కుమార్ మాట్లాడుతూ ఈ సంవత్సరం మృతి చెందినా వారికి అంతిమ సంస్కారాలు నిర్వహించినటువాటి వారందరికీ పిండ ప్రదానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం కర్నూల్ కు చెందినా , శ్రీ కొండ సిద్దాంతి ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా వారందరికీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాయి ట్రస్ట్ అద్యక్షుడు విజయసాయి కుమార్, సాయి ట్రస్ట్ సాయి సేవకులు డోన్ స్ఫూర్తి మధు రమణ, రఫిక్, శివ చౌదరి తదితరులు పాల్గొన్నారు.



# వ్యాధి నిరోధక టీకాల "యు -విన్ పోర్టల్ అవగాహన పోస్టర్స్ ను విడుదల చేసిన

## డి యం ఎచ్ ఓ .డాక్టర్ ఈ బి దేవి



అనంతపురం, వైద్యం,(**కదిలించే వార్త) సెప్టెంబర్ 15 :** వ్యాధి నిరోధక టీకాల సులభ విధానం యు-విన్ పోర్టల్ ద్వారా ప్రజలకు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది ఇందులో భాగంగానే ప్రజలకు అవగాహన కల్పించేందుకు పోస్టర్స్ ను అందుబాటులోకి తీసుకొచ్చారు ఈ పోస్టర్ లను జిల్లా వైద్య అధికారి డాక్టర్ ఈ బి దేవి విడుదల చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యాధి నిరోధక టీకాలు వేయడం సులభతరంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం ఈ పోర్టల్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు ముఖ్యంగా గర్భిణి లు , చిన్న పిల్లలు ఏ వ్యాక్సిన్లను కూడా మిస్ కాకుండా చూసుకోవడం కోసం ఈ విధానం ఉపయోగ పడుతుందని తెలిపారు ,కావున జిల్లా లోని వైద్య సిబ్బంది ఈ పోర్టల్ ను వ్యాక్సిన్ ను వేయవలసిన అవసరం వున్న వారికి అందరికి ఈ విధానాన్ని అందుబాటులో ఉండేలా ప్రజలందరికీ అవగాహనకల్పించాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ యుగంధర్ , డి యల్ ఏ టి ఓ డాక్టర్ అనుపమ జేమ్స్, డా విష్ణుమూర్తి , డెమో త్యాగరాజు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఎయిడ్స్ వ్యాధి అవగాహన ప్రచార రథాన్ని ప్రారంభించిన

## డి యం హెచ్ ఓ డా. ఈ బి దేవి .



అనంతపురం, వైద్యం, (**కదిలించే వార్త) సెప్టెంబర్ 15 :** ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో రెండు నెలలపాటు నిర్వహించే ప్రచార కార్యక్రమం లో భాగంగా ఎల్ ఈ డి డిస్ప్లే కలిగిన ప్రచార వాహనాన్ని జిల్లాకు పంపటం జరిగింది. ఈ వాహనాన్ని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఈబీ దేవి వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో పచ్చ జెండా ఊపి ప్రారంభించారు... ఈ సందర్భంగా డాక్టర్ ఈ.బి. దేవి మాట్లాడుతూ ఈ వాహనాన్ని జన సమ్మర్ధ ప్రదేశాలలో నిలపాలని, హెచ్.ఐ.వి. ప్రభావిత ప్రాంతాలలో వినియోగించాలని తెలిపారు... జిల్లా లెప్రసి, ఎయిడ్స్, క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ అనుపమ జేమ్స్ మాట్లాడుతూ ఏపీఎస్ ఎ సి ఎస్ అధికారుల ఆదేశాల మేరకు ఈ వాహనాన్ని రోజుకు 6-8 ప్రాంతాల్లో నిలిపి, హెచ్.ఐ.వి. ఎయిడ్స్, సుఖవ్యాధులు, కౌమార ఆరోగ్యం, మాదక ద్రవ్యాల దుర్వినియోగం తదితర అంశాల పట్ల అవగాహన కల్పించేందుకు సంబంధించిన వీడియోలను ప్రదర్శించటం జరుగుతుందని, ఆ మేరకు ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు... ఈ కార్యక్రమంలో డెమో త్యాగరాజు, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ వెంకట రత్నం, సూపర్వైజర్ జి. వి. రమణ, సిబ్బంది మురళి, నారాయణ స్వామి, సిపివో రమణ, సిబ్బంది నరేష్ బాబు, రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# జగ్గంపేట ది సంజీవి మత్స్య సహకార సంఘం ఎన్నికల ఏకగ్రీవం



జగ్గంపేట(**కదిలించే వార్త) సెప్టెంబర్ 15 :** స్థానిక సంజీవ్ కాలనీలో గల కమిటీ హాల్లో ది జగ్గంపేట సంజీవి మత్స్య సహకార సంఘం రిజిస్ట్రేషన్ నెంబర్ బి 28 ఎన్నికలుఈ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా మత్స్యశాఖ అభివృద్ధి అధికారి వేట్లపాలెం ఆర్ నూకరాజు సమక్షంలో ప్రశాంతమైన వాతావరణంలో ఏకగ్రీవంగా ముగిశాయి. ఈ ఎన్నికల్లో సంజీవి కో-ఆపరేటివ్ ఫిషర్ మ్యాన్ సొసైటీ ప్రెసిడెంట్ కడితిపైడియ్య, వైస్ ప్రెసిడెంట్ కడితి ప్రసాద్, సెక్రెటరీ కందరాడచంద్రరావు, సభ్యులుగా సలాది రాజబాబు, మురారి బుజ్జిబాబు, సంకు మల్ల రమణ, సలాది చిన్న కాటయ్య, మర్లప్రకాష్,మర్ల రాజబాబు, బూర చక్రం తదితరులను ఏకగ్రీవంగా సంఘ సభ్యులందరూ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ప్రెసిడెంట్ గా ఎన్నికైన కడితి పైడియ్య, పాలకవర్గాన్ని టిడిపి నాయకుల లాజర్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి జగ్గంపేట అంబేద్కర్ నగర్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ కడితి పైడియ్యమాట్లాడుతూ సంజీవి మత్స్య సహకార సంఘం ఎన్నికలకు అన్ని విధాలా సహకరించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కి, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కి, మండల టిడిపి అధ్యక్షులు జీను మణి బాబుకి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు సాంబత్తుల చంద్రశేఖర్ కి, జిల్లా టిడిపి ఎస్సీ సెల్ కార్యదర్శి తుమ్మల కిషోర్ కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఎమ్మెల్యే నెహ్రూ సహకారంతో మా సంఘాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించి ఆదరణ పథకం ద్వారా కావలసిన పనిముట్లు ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసే విధంగా నాయకులందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కడితిలాజర్, సలాది విజయరత్నం, నొక్కు సాయిబు, నొక్కు శ్రీను, పిట్ట గౌతమి, కడితి భూషణం, పడాల పెద్ద అప్పారావు, కలవల అప్పారావు, మేడపాటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# డి.హీరేహాళ్ మండల కేంద్రంలోని పలు పాఠశాలలో సురక్ష వెహికల్ ద్వారా సైబర్ నేరాలపై అవగాహన

## జిల్లా ఎస్పీ ఆదేశాలతో విద్యార్థుల్లో చైతన్యం








అనంతపురం, క్రైమ్, (**కదిలించే వార్త) సెప్టెంబర్ 15 :** జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాల మేరకు... డి.హీరేహాళ్ మండల కేంద్రంలోని కె.జి.బి.వి, బిసి హాస్టల్ మరియు జడ్పీ ఉన్నత పాఠశాలలలో ఈరోజు సైబర్ నేరాలు- అనర్థాలపై పోలీసులు అవగాహన చేపట్టారు. "సురక్ష" ఎల్ఈడి డిస్ప్లే బొలేరో వాహనాన్ని ఆయా గ్రామాలు, పాఠశాలలకు తీసికెళ్లి నేరాలపై ప్రొజెక్టర్ ద్వారా వీడియోలు చూయిస్తూ ప్రజలు/ విద్యార్థులను అప్రమత్తం చేశారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్, బాల్య వివాహాలు, సైబర్ నేరాలు( డిజిటల్ అరెస్టు, పార్ట్ టైం జాబ్ ఫ్రాడ్స్, ఏపీకే ఫైల్ ఫ్రాడ్, స్టాక్ మార్కెట్ ఫ్రాడ్ )... రోడ్డు ప్రమాదాలు నియంత్రణ ( హెల్మెట్ / సీట్ బెల్టు ధరించడం, తదితర రోడ్డు భద్రతా నియమాల పాటింపు) ...గంజాయి, మాదక ద్రవ్యాలు, అనర్థాలపై అవగాహన చేశారు.

# జిల్లా పోలీస్ కు 121 పిటీషన్లు

## జాప్యం లేకుండా చట్టపరిధిలో పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్







అనంతపురం, క్రైమ్, (**కదిలించే వార్త) సెప్టెంబర్ 15 :** జిల్లా పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఈ ం ో జు (సోమవారం) "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం)" కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్. నిర్వహించారు. ప్రజల సమస్యలను నేరుగా విని, జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల అర్జీలను స్వీకరించారు, కుటుంబ కలహాలు, అత్తారింటి వేదింపులు, రస్తా తగాదాలు, తదితర సమస్యలపై ఫిర్యాదులు అందజేసిన పిటీషనర్లు ఎస్పీ గారు ఫిర్యాదులపై సంబంధిత పోలీసు అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, చట్టపరిదిలో "సత్వర న్యాయం అందించాలి ఆలస్యం చేయరాదు" అని ఆదేశించారు. చట్టపరమైన చర్యలు తీసుకున్న వెంటనే వివరాలతో కూడిన నివేదికలను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపాలని సూచించిన జిల్లా ఎస్పీ జిల్లా ఎస్పీ తో పాటు డీసీఆర్బీ సి.ఐ హరినాథ్ కార్యక్రమంలో పాల్గొన్నారు

# వైద్య కళాశాలలు ప్రైవేటుకి -ప్రభుత్వ విద్యార్థుల ఆరోగ్యం గాలికి : చంద్రశేఖర్ యాదవ్

## నాణ్యమైన ఆహారము లేదు - సరిపడా మందులు లేవు ఇదీ ప్రభుత్వ హాస్టల్లో దుస్థితి

## డిఆర్వో మలోలా కి వినతి పత్రం అందజేసిన వైఎస్సార్ విద్యార్థి నాయకులు



అనంతపురం అర్బన్, (**కదిలించే వార్త) సెప్టెంబర్ 15 :** కూటమి ప్రభుత్వంలో,ప్రభుత్వ హాస్టళ్లలో శానిటేషన్ సరిగా లేకపోవడం,నాణ్యతలేని ఆహారం,వాతావరణ మార్పుల వలన విద్యార్థులకి ఆరోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని దీని ఫలితంగా అనారోగ్య సమస్యలు,చర్మ సంబంధిత ఇన్ఫెక్షన్లు,శ్వాస సంబంధిత సమస్యలు పెరుగుతున్నాయని సరైన టాయిలెట్లు,శుభ్రమైన నీరు,సరైన గాలి ప్రవాహం వంటి మౌలిక అవసరాల లోపం వలన ఇవి ఎక్కువగా కనిపిస్తున్నాయని వీటన్నిటి ఫలితంగా చర్మ మరియు దంత సమస్యలు వస్తున్నాయని, శ్వాస సంబంధ సమస్యలు మరియు డయేరియా, మలేరియా, టైఫాయిడ్ లాంటి వ్యాధులు ప్రబలిస్తున్నాయని ప్రభుత్వ హాస్టల్స్లో ఎమర్జెన్సీ మెడిసిన్ కూడా లేని పరిస్థితి కూటమి ప్రభుత్వంలో దాపురించిందని,నాణ్యమైన ఆహారాలు ఇవ్వకపోవడం వల్ల పోషకాలు లోపించి అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని వైయస్సార్ విద్యార్థి విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ అనంతపురం కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓ మలోలాకి సమస్యను తెలియజేశారు.కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ హాస్టళ్లలో

**విద్యార్థులకు దోమతేరలు లేకపోవడం,**

అధిక జనసాంద్రత,మరియు వాతావరణ కాలుష్య ప్రాంతం,అపరిశుభ్ర ఆహార తయారీ,మౌలిక సదుపాయాల లోపం,సిబ్బంది కొరత మరియు పర్యవేక్షణ లేకపోవడం జరుగుతుందని తెలియజేసారు. ప్రభుత్వం తరపున విద్యార్థులకు ఆరోగ్యం గురించి జాగ్రత్తలు వహించాలని వైస్సార్ విద్యార్థి విభాగం తరపున విజ్ఞప్తి చేసారు. ప్రతి నెల రెండు పర్యాయాలు డాక్టర్లు ప్రభుత్వ హాస్టళ్లలో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని,రక్త పరీక్షలు నిర్వహించాలి. అనీమియాని అధిగమించడానికి ఐరన్ టాబ్లెట్స్ పంపిణీ చేయాలని,సీజనల్ ప్రభావం వల్ల ప్రబలుతున్న వ్యాధులను అరికట్టాలని,అందుకోసం ప్రత్యేకంగా వైద్య సిబ్బందిని నియమించాలని,ప్రతి ప్రభుత్వ హాస్టళ్లలో మందులను ఏర్పాటు చేయాలని. ,ప్రభుత్వ స్కూళ్లలో కచ్చితంగా ఆరోగ్య పరీక్షలు చేయాలని,కూటమి ప్రభుత్వం మొద్దు నిద్ర లేచి విద్యార్థుల ఆరోగ్యం గురించి శ్రద్ధ తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ రాయల్, నగర అధ్యక్షుడు కైలాష్,నగర ప్రధాన కార్యదర్శులు అశోక్ రాయల్,నరేందర్ రెడ్డి,రాహుల్ రెడ్డి,లోకేష్,సాయి, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ మహిళా సాధికారత పార్లమెంటరీ, శాసనసభ కమిటీల సమావేశాల విందు కార్యక్రమంలో పాల్గొన్న

## శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ.







తిరుపతి, (**కదిలించే వార్త) సెప్టెంబర్ 15 :** తిరుపతిలో జరుగుతున్న జాతీయ మహిళా సాధికారత పార్లమెంటరీ మరియు శాసనసభ కమిటీల సమావేశాల భాగంగా నిన్నటి రోజున చంద్రగిరి ఫోర్ట్లో ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో పాల్గొన్న శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ.

# సోమవారం అమరావతిలో ప్రారంభమైన రెండు రోజుల 4వ జిల్లా కలెక్టర్ల సమావేశం.

## నాలుగవ జిల్లా కలెక్టర్ల సమావేశంలో పాల్గొన్న పుట్టపర్తి శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్



శ్రీ సత్య సాయి జిల్లా, (**కదిలించే వార్త) సెప్టెంబర్ 15 :** నేడు, రేపు (15 మరియు 16 తేదీలలో) రెండు రోజుల పాటు ఎపి సచివాలయంలో నిర్వహించే 4వ జిల్లా కలెక్టర్ల సమావేశం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ప్రారంభమైంది. ఈ సమావేశంలో సిఎస్.కె. విజయానంద్,డిజిపి హరీశ్ కుమార్ గుప్త,పలువురు మంత్రులు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, శాఖాధిపతులు తదితరులు ఈసమావేశంలో పాల్గొన్నారు. జిల్లాల్లో ప్రగతి, సంక్షేమ-అభివృద్ధి కార్యక్రమాల అమలుపై సమీక్షించి భవిష్యత్ దిశానిర్దేశం చేయనున్న సీఎం. ఇందులో భాగంగా 8 కేటగిరీల్లో వివిధ ప్రభుత్వ శాఖలపై సమీక్షిం

సమీక్షించనున్నారు.

జీఎస్డీపీ, సంక్షేమం, పీ-4, సూపర్ సిక్స్ అమలు వంటి అంశాలపై సమీక్ష. లాజిస్టిక్స్, ఇన్ఫ్రా, స్వచ్ఛాంధ్ర, సర్కులర్ ఎకానమీపై కలెక్టర్ల కాన్ఫరెన్సులో తొలి రోజు చర్చ. ఆయా అంశాలపై చర్చలో భాగంగా... పుట్టపర్తి శ్రీ సత్య సాయి జిల్లా సమగ్ర అభివృద్ధికి చేపట్టాల్సిన, తీసుకోవాల్సిన చర్యలు, అమలు చేయాల్సిన ప్రణాళికలు, కార్యక్రమాలపై సమగ్రంగా రూపొందించుకున్న నివేదికల కార్యాచరణపై రాష్ట్ర ముఖ్యమంత్రికి వివరించనున్న పుట్టపర్తి సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్.

# చంద్రబాబు ఇచ్చిన హామీ 50 శాతం బీసీ రిజర్వేషన్లను స్థానిక సంస్థల్లో అమలు చేయకుండా ఎగరకొట్టేందుకే స్థానిక సంస్థల ముందస్తు ఎన్నికలు: బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి అంపావతిని గోవిందు.




విజయవాడ, (**కదిలించే వార్త) సెప్టెంబర్ 15 :** విజయవాడలో "తుమ్మలపల్లి కళాక్షేత్రం" నందు మాదాసు రంగనాయకులు, ఎన్.శ్రీనివాసరావు, దేవలూటి శంకర్ గార్ల అధ్యక్షతన "బీసీ పెన్షనర్ - ఉద్యోగుల, ఉపాధ్యాయ సంఘాల జెఏసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహాసభ" జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి %డ% ఆంధ్రప్రదేశ్ బీసీ/ఓబీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు అంపావతిని గోవిందు గారు మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగి ఐదు సంవత్సరాల పదవి కాలం ముగియక ముందే ముందస్తు ఎన్నికలు జరగలేదు. కేవలం ఇప్పుడు మాత్రమే ఈ ప్రక్రియ జరిగే పరిస్థితి కనబడతావుంది. వాస్తవానికి ప్రస్తుతం ఉన్న స్థానిక సంస్థల పదవి కాలం 2026 మార్చి వరకు ఉంది. ఎప్పుడైతే బహుజన్ సమాజ్ పార్టీ 18.8.2025న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్ల ద్వారా గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు 9.7.2012న ప్రకటించిన బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ మేరకు 2014 ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపరిచిన విధంగా స్థానిక సంస్థల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామన్న హామీని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. దీనిని గమనించిన సీఎం చంద్రబాబు తాను ఇచ్చిన హామీ 50 శాతం బీసీ రిజర్వేషన్లను స్థానిక సంస్థల్లో అమలు చేయకుండా ఎగరగొట్టేందుకే స్థానిక సంస్థల ముందస్తు ఎన్నికలకు వెళ్లడం జరుగుతావుంది. నిజానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సీఎంగా ఉన్న కిరణ్ కుమార్ రెడ్డి గారు 2013 జూలైలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ తో సర్పంచ్ ఎన్నికలు జరిపారు. వీరి ఐదు సంవత్సరాల పదవి కాలం 2018 జూలైలో ముగిసింది. 2018లో సీఎంగా ఉన్న చంద్రబాబు 9.7.2012న ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ప్రకారం 2014 ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపరిచిన విధంగా స్థానిక సంస్థల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామన్న హామీని అమలు చేయాలి. కాని ఆ మేరకు 50 శాతం అమలు చేయాల్సి వస్తుందనే దురుద్దేశంతోనే అప్పటి వరకు అమలౌతున్న 34 శాతంపై కోర్టుకు వెళ్లారని ఎన్నికలు జరపలేదు.ఆ తరువాత అధికారం మారి సీఎంగా ఉన్న వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు కోర్టు 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించిందని ఎన్నికలు జరపడంతో దాదాపు 16,500 పదవులను బీసీలు కోల్పోవడం జరిగింది. ఆ సందర్భంలో కోర్టుకు పోయిన రెడ్డి, సీఎం జగన్ మోహన్ రెడ్డి తో దిగిన ఫోటోను ఆంధ్రజ్యోతి, ఈనాడు పత్రికల్లో వేసి జగనే కోర్టుకు పంపారని రాశారు. జగన్ తో ఫోటో దిగిన అదే రెడ్డి చంద్రబాబు గారితో దిగిన ఫోటోను సాక్షి పత్రికలో వేసి చంద్రబాబే కోర్టుకు పంపారని రాశారు. నిజానికి సీఎం చంద్రబాబు గారు 2018 జూలైలోనే 2014 ఎన్నికల మ్యానిఫెస్టో ప్రకారం స్థానిక సంస్థల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామన్న హామీని అమలు చేసి ఉంటే ఇంతటి తీరని అన్యాయం బీసీలకు జరిగి ఉండేది కాదు. కోర్టు 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించడానికి ప్రధాన కారణం రిజర్వేషన్లు 50 శాతం దాటకూడదనేది సారాంశం. మరి ఇది తెలిసి కూడా సీఎం చంద్రబాబు 2024 ఎన్నికల మ్యానిఫెస్టోలో బీసీలకు స్థానిక సంస్థల్లో 34 శాతం అమలు చేస్తామని పొందుపరిచారు. ఇప్పుడు సీఎం చంద్రబాబు గారు ఇచ్చిన హామీ మేరకు 34 శాతం అమలు చేస్తే 50 శాతం దాటుతుంది. కనుక 34 శాతం అమలు చేసినా, 50 శాతం అమలు చేసినా 50 శాతం దాటుతుంది. వాస్తవానికి మా "బహుజన్ సమాజ్ పార్టీ" రాష్ట్రంలో "సమగ్ర కుల జనగణన" చేసి బీసీల జనాభా ఎంత శాతం ఉన్నదో అంత శాతం వాటా అన్ని రంగాల్లో ఇవ్వాలని ఉద్యమం చేసింది. ఇందుకు కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి 1.3.2027 నుంచి జాతీయ జనగణనలో కులగణన చేస్తామన్న షెడ్యూలు స్థానిక సంస్థల ఎన్నికల అనంతరం జరిగే పరిస్థితి వుంది. కనుక తెలుగుదేశం పార్టీ బీసీల పార్టీ అంటూ నిత్యమూ చంద్రబాబు గారు చెబుతూ ఉంటారు కదా! ఆ మేరకు చంద్రబాబు బీసీలపై తనకున్న చిత్తశుద్ధిని నిరూపించుకునేందుకు, 20 ఏళ్లకు పైగా బీసీలను మోసం చేస్తున్నప్పటికి కనీసం ఈ ఒకసారైనా మోసం చేయకుండా మీరు ఇచ్చిన హామీని 2014 ఎన్నికల మ్యానిఫెస్టోలో 50 శాతం అమలు చేస్తామని పొందుపరిచిన హామీని అమలు చేయాలని బీఎస్పీ డిమాండ్ చేసింది. ఇది గమనించిన సీఎం చంద్రబాబు గారు స్థానిక సంస్థల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ అమలు చేయాలనే "బీసీ నినాదం" బలపడకుండా వినతి పత్రం ఇచ్చిన 15 రోజుల్లోనే 3.9.2025న రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మూడు నెలలు ముందే ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధం కావాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రభుత్వానికి లేఖ రాసిందనే బూచి చూపి బీసీలకు 50 శాతం రిజర్వేషన్లను ఎగరగొట్టే పక్కా కుట్ర ప్రణాళికే స్థానిక సంస్థల ముందస్తు ఎన్నికలు. బీఎస్పీ ఏమంటున్నది అంటే మీరు ముందే ఎన్నికలు జరుపుకోండి మా పార్టీకి ఎలాంటి అభ్యంతరం లేదు. కాని చంద్రబాబు స్థానిక సంస్థల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామన్న హామీని అమలు చేయాలన్నదే మా పార్టీ తపన. ఇది అమలు అయ్యేందుకు బీసీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులతో పాటు వైఎస్ఆర్సీపీ, కాంగ్రెస్, బిజెపి, జనసేన, సిపిఐ, సిపిఎం మరియు ప్రజా సంఘాలు, బీసీ సంఘాలు ఒత్తిడి తేవాలని మనవి చేస్తున్నాము. అలాగే మహాత్మా జ్యోతిరావు పూలే గారి 135వ వర్ధంతి సందర్భంగా 28.11.2025 శుక్రవారం ఉదయం 10 గంటలకు "మహాధర్నా" ధర్నా చౌక్ (అలంకార్ సెంటర్) విజయవాడ నందు జరుపబడును. కావున యావన్మంది బహుజనులు ముఖ్యంగా హిందూ బీసీలు, ముస్లిం బీసీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని మనవి చేస్తున్నాము.

ఇట్లు
అంపావతిని గోవిందు
బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి %డ% మాజీ రాష్ట్ర అధ్యక్షులు
ఆంధ్రప్రదేశ్ బీసీ/ఓబీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం

# శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న

## ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ.





తిరుపతి, (**కదిలించే వార్త) సెప్టెంబర్ 15 :** కలియుగ దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని సహచర మహిళా ఎమ్మెల్యేలు,ప్రజాప్రతినిధులతో కలిసి దర్శించుకున్న ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ.


# అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

## అధికారులు అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు.

## ఇంఛార్జి డిఆర్వో సూర్యనారాయణ రెడ్డి




పుట్టపర్తి, (**కదిలించే వార్త) సెప్టెంబర్ 15 :** తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో వచ్చే అర్జీదారుల సమస్యలను.. అర్జీదారుడు సంతృప్తిచెందేలా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఇంఛార్జి డిఆర్వో సూర్యనారాయణ రెడ్డి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశపుహాల్లో.. ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఇంఛార్జి డిఆర్వో సూర్యనారాయణ రెడ్డి తోపాటు పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ,డిపివో సమత హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఇంఛార్జి డిఆర్వో సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ.... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు భూ సమస్యల పరిష్కారం, రేషన్ కార్డులు, ఇంటి పట్టాల మంజూరు, పెన్షన్ ల మంజూరు తదితర అంశాలతో కూడిన వినతులను సమర్పించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని.. 1) మడకశిర మండలం ఆమిదాల గొంది గ్రామానికి చెందిన శ్రీరామప్ప తన భార్య మరణించారని తాను ఒంటరి వాడినని తనకు పెన్షన్ మంజూరు చేయాలని కోరియున్నారు. (2) కనగానపల్లి మండలం సోమర వాండ్లపల్లి గ్రామానికి చెందిన సాకే కళమ్మ తన భర్త మే 16 2025 తేదీన మరణించారని తనకు వితంతు పెన్షన్ మంజూరు చేయాలని అభ్యర్థించారు. ఈ రోజు కార్యక్రమంలో పుట్టపర్తి-62 , పెనుకొండ-70, ధర్మవరం-45, మరియు కదిరి- 46 అర్జీలు, మొత్తం 232 అర్జీలను స్వీకరించడం జరిగిందని తెలిపారు.



# మిరాయ్ రెండు రోజుల్లో వరల్డ్‌వైడ్‌గా రూ.55.60 కోట్లకు పైగా గ్రాస్



మంచి కంటెంట్ తో వస్తే ఆడియెన్స్ ఎల్లప్పుడూ సపోర్ట్ చేస్తారని చాలాసార్లు నిరూపితమైంది. ఇక స్ట్రాంగ్ కంటెంట్ తో వచ్చిన తేజా సజ్జా మిరాయ్ తో బాక్సాఫీస్ దగ్గర దుమ్ము రేపుతున్నాడు. సెన్సేషనల్ కలెక్షన్స్‌తో ప్రతి చోటా మాస్ హంగామా చేస్తూ తెలుగు సినిమా వాతావరణాన్ని పూర్తిగా మార్చేసింది. ఈ సినిమా ఆదివారం, సోమవారం నాటికే లాభాల బాటలోకి చేరనుందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. థియేటర్లలో ఫ్యామిలీస్, యూత్, సీనియర్స్ ఇలా అన్ని వయసుల ప్రేక్షకులు వస్తుండటమే కాకుండా, షోలు ఫుల్ హౌస్ అవుతున్నాయి. అడ్వెంచర్, మైథాలజీ, హిస్టరీ అంశాలతో చూపించిన విజువల్స్, స్టోరీటెల్లింగ్ అద్భుతమైన రెస్పాన్స్‌ని తెచ్చాయి. మిరాయ్ రెండు రోజుల్లో వరల్డ్‌వైడ్‌గా రూ.55.60 కోట్లకు పైగా గ్రాస్ సాధించింది. మొదటి రోజు రూ.27.20 కోట్ల కలెక్షన్ సాధించిన ఈ సినిమా, రెండో రోజు మరింత పెరిగింది. ఇక ఆదివారం బుకింగ్స్ చూస్తుంటే, ఇది సినిమా కోసం బిగ్గెస్ట్ డే అవుతుందని ట్రేడ్ విశ్లేషకులు చెబుతున్నారు. ఇలాంటి జోరు కొనసాగితే వచ్చే వారం లోపలే భారీ రికార్డులు బద్దలయ్యే అవకాశం కనిపిస్తోంది. ప్రత్యేకంగా నార్త్ అమెరికాలో సినిమా అద్భుతమైన ట్రెండ్ చూపిస్తోంది. కేవలం రెండు రోజుల్లోనే మిలియన్ డాలర్ క్లబ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన మిరాయ్ అక్కడ 1.30 మిలియన్ కలెక్షన్ సాధించింది. అక్కడి వరకు చూస్తే ఇప్పటికే ప్రాఫిట్స్‌లోకి వెళ్ళింది. ఇంత చిన్న వయసులో ఉన్న హీరోకి ఇలాంటి ఫీట్ రావడం అరుదు. ఇది తేజా సజ్జా మార్కెట్ పాన్ ఇండియా స్థాయిలో ఎలా పెరుగుతుందో కూడా సూచిస్తోంది. డైరెక్టర్ కార్తీక్ ఘట్టమనేని విజన్ మీద నమ్మకం ఉంచిన తేజ, ఎలాంటి రాజీ పడని ప్రొడక్షన్‌తో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఈ రిస్క్ తీసుకోవడం ఇప్పుడు బాక్సాఫీస్ వద్ద ఫలితమిచ్చింది. భారీ బడ్జెట్ కాకపోయినా, కంటెంట్‌పై నమ్మకం పెట్టుకుని తీసిన ఈ సినిమా లాంగ్ రన్‌లో మరింత లాభాలను రాబట్టనుంది. ట్రేడ్ వర్గాలు కూడా ఇది లాభాల బాటలో కేవలం స్టార్ట్ మాత్రమే అంటున్నాయి. మొత్తానికి, మిరాయ్ సినిమా మొదటి రెండు రోజుల్లోనే అందించిన రికార్డులు, కలెక్షన్లు, ట్రెండ్ కలిపి ఇది ఒక పెద్ద బ్లాక్‌బస్టర్‌గా నిలబడబోతోందని చెబుతున్నాయి.



# అనుభవాలు విలువైనవి.. ఆ పాత్రలపై కీలక కామెంట్స్!

బాలీవుడ్ నటి విద్యాబాలన్..ఈ పేరు చెప్పగానే అందరికీ డర్టీ పిక్చర్, కహాని,షేర్నీ వంటి కొన్ని సినిమాలు కళ్ళ ముందు మెదులుతాయి. సినిమాల్లోకి హీరోయిన్ గా ఎవరైనా ఎంట్రీ ఇవ్వవచ్చు. కానీ ప్రజల మనసు గెలిచిన వాళ్ళే ఇండస్ట్రీలో ఎక్కువ కాలం నిలుస్తారు.అలాంటి వారిలో విద్యాబాలన్ కూడా ఒకరు. విద్యాబాలన్ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చి 20 ఏళ్లయినా కూడా ఇంకా చేతినిండా అవకాశాలతో బిజీ బిజీగా గడుపుతోంది.అయితే అలాంటి విద్యాబాలన్ సినిమాల్లోకి వచ్చాక ఎన్ని ఇబ్బందులు పడిందో.. ఎలాంటి కష్టాన్ని అనుభవించిందో.. 20 ఏళ్ల జర్నీలో ఆమె ఎదుర్కొన్న ఆటుపోట్లు ఏంటి ?అనేది ఆమె మాటల్లోనే తెలుసుకుందాం.. వారి మాటలు విని శరీరాన్ని కష్టపెట్టాను.. విద్యాబాలన్ సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చి 20 ఏళ్లయిన నేపథ్యంలో కొన్ని ఇంట్రెస్టింగ్ విషయాలను బయటపెట్టింది. ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. “నేను నా 26 ఏళ్ల వయసులో సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చాను. అలా మొదటి సినిమా పరిణీత విడుదలయ్యాక.. నా కెరియర్ మొత్తం మారిపోయింది. ఆ తర్వాత వరుస ఆఫర్స్ క్యూ కట్టాయి. సినిమాల్లోకి వచ్చిన కొత్తలో చాలామంది నా బరువు తగ్గించుకోమని సలహాలు ఇచ్చారు. వాళ్ల కారణంగా నా శరీరాన్ని చాలా కష్టపెట్టాను కూడా. కానీ ఆ తర్వాత అసలు నిజం గ్రహించి ఎవరెన్ని విమర్శలు చేసినా.. ఎవరెన్ని చెప్పినా నేను నాలా ఉండాలని ఫిక్స్ అయ్యాను. ఆయన రాకతో జీవితం మొత్తం మారిపోయింది.. అలా సిద్ధార్థ్ కపూర్ నా జీవితంలోకి ఎంట్రీ ఇచ్చాక నా లైఫ్ మొత్తం చేంజ్ అయిపోయింది. ఎందుకంటే అప్పటినుండి నన్ను నేను ప్రేమించుకోవడం మొదలుపెట్టాను.మనల్ని మనం ప్రేమించుకుంటే ఎన్ని విమర్శలు వచ్చినా పట్టించుకోనవసరం లేదు. సినిమాల్లోకి రావాలంటే బ్యాగ్రౌండ్ ఉండాలి.ద

కానీ నేను ఏ బ్యాక్ గ్రౌండ్ లేకుండానే వచ్చాను. కేవలం నటన మీద ఉన్న ఇంట్రెస్ట్ తోనే ఇప్పటివరకు కొనసాగుతున్నాను. అలాగే లేడీ ఓరియంటెడ్ సినిమాలకు నన్ను కేరాఫ్ అడ్రస్ అంటే చాలా బాగా ఆస్వాదిస్తాను. సినిమాల్లోకి వచ్చిన కొత్తలో చాలా ఇబ్బందులు పడ్డాను. కానీ అన్నింటినీ ఓర్చుకొని ముందుకు అడుగులు వేసా. మా అమ్మ ప్రతిసారి నా ప్రవర్తన చూసి నువ్వు నీ వయసు కంటే ఎక్కువ మెచ్యూర్డ్ గా ఉన్నావని పొగుడుతుంది. కానీ నేను దేన్ని కూడా సీరియస్ గా తీసుకోను. మీరు మీలా ఉండండి.. పా మూవీలో అమితాబ్ బచ్చన్ కి తల్లిగా చేయమని డైరెక్టర్ చెప్పినప్పుడు కాస్త ఆలోచనలో పడ్డా. చాలామంది నా సన్నిహితులు నువ్వు తల్లి క్యారెక్టర్ చేస్తే నీ కెరీర్ ముగిసిపోతుందని హెచ్చరించారు.కానీ నేను మాత్రం నా మనసు చెప్పిందే విని ఆ సినిమాలో అమితాబ్ కి తల్లిగా నటించాను. నా ఈ 20 ఏళ్ల సినీ జర్నీలో కొత్తగా వచ్చే వారికి ఒకే ఒక్క సలహా ఇస్తాను.ఎవరైనా సరే మీలా మీరు ఉండండి. ఒకరు చెప్పారని మీ వ్యక్తిత్వాన్ని మార్చుకోకండి. ఒకవేళ మీ లైఫ్ లో ఏదైనా ఊహించనట్టు జరగకపోయినా కూడా దాన్ని స్వీకరించండి. ఎందుకంటే అది ఒక గుణపాఠంగా నేర్చుకోండి. మీలో ఉన్న బెస్ట్ ఏంటి? అనేది మీకు మాత్రమే తెలుసు” అంటూ విద్యాబాలన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది.. విద్యాబాలన్ సినిమాలు..

ఇక విద్యాబాలన్ మొదట సౌత్ సినిమాల ద్వారానే ఇండస్ట్రీకి ఎంట్రీ ఇవ్వాల్సింది. అలా మోహన్ లాల్ తో ప్రకటించిన ‘చక్రం’ మూవీలో హీరోయిన్ గా తీసుకొని ఆ తర్వాత అర్ధాంతరంగా తీసేసారు. ఇక మరో సినిమాలో కూడా అలాగే విద్యాబాలన్ ని పక్కన పెట్టడంతో చాలామంది ఆమెపై ఐరన్ లెగ్ అనే ముద్ర వేశారు. కానీ పరిణీత సినిమా విడుదలయ్యాక విద్యాబాలన్ ఓవర్ నైట్ లో స్టార్ హీరోయిన్ అయిపోయింది.

# బోల్డ్ స్టెప్ తీసుకోబోతున్న అమీర్ ఖాన్.. పే-పర్-వ్యూ పై అంత నమ్మకం ఏంటి సామీ!



బాలీవుడ్ నటుడు అమీర్ ఖాన్ సినిమాల విషయంలో చాలా పర్ఫెక్ట్ గా ఉంటారు.ఇప్పటివరకు ఈయన ఖాతాలో ఉన్న రికార్డుని ఎవరూ చెరపలేకపోయారు కూడా. అలా ‘దంగల్’ మూవీతో రూ.2000 కోట్ల కలెక్షన్లను సాధించి బాక్సాఫీస్ ని షేక్ చేసిన అమీర్ ఖాన్.. తన సినిమాల విషయంలో అప్పుడప్పుడు తీసుకునే నిర్ణయాలు అందర్నీ ఆశ్చర్యపరుస్తూ ఉంటాయి. అలా అమీర్ ఖాన్ ఈ ఏడాది నటించిన ‘సితారే జమీన్ పర్ ‘ మూవీని థియేటర్లలో విడుదల చే శా క్ . . యూట్యూబ్లో విడుదల చేయాలనే ఒక షాకింగ్ నిర్ణయం తీసుకున్నారు. అయితే చాలామంది హీరోల సినిమాలు థియేటర్లలో విడుదలయ్యాక ఓటీటీ ప్లాట్ఫామ్స్ లో విడుదలవుతాయి. కానీ సితారే జమీన్ పర్ మూవీని మాత్రం అమీర్ ఖాన్ ఓటీటీ ఫ్లాట్ ఫాం కి కాకుండా యూట్యూబ్లో విడుదల చేసి సక్సెస్ అయ్యారు.

ఇక సితారే జమీన్ పర్ మూవీకి కోట్లు ఇవ్వడానికి ఓటీటీ ప్లాట్ఫామ్స్ ముందుకి వచ్చినప్పటికీ ఆ పద్ధతిలో పోకుండా సరికొత్త నిర్ణయాన్ని తీసుకొని యూట్యూబ్ లో పే - పర్ - వ్యూ మోడల్ ని ఎంచుకున్నాడు. అయితే తాజా ఇంటర్వ్యూలో అమీర్ ఖాన్ పే-పర్- వ్యూ అనే ట్రెండ్ గురించి మాట్లాడుతూ.. “నేను చేసిన సితారే జమీన్ పర్ మూవీని యూట్యూబ్లో చూడడం కోసం 100 రూపాయలు వెచ్చించాల్సి ఉంటుంది. అయితే ఒక యూజర్ ఈ సినిమాకి 100 రూపాయలు పెట్టి సినిమా చూడడం ప్రారంభిస్తే..

48 గంటల వరకు యూట్యూబ్లో ఈ సినిమా అందుబాటులో ఉంటుంది. 48 గంటలు ముగిశాక ఈ సినిమాని చూడాలంటే మళ్ళీ డబ్బులు చెల్లించాల్సిందే.. అయితే పే-పర్- వ్యూ మోడల్ అనేది ఇప్పుడు జనాల్లోకి ఎక్కువగా వెళ్లకపోయినప్పటికీ.. మెల్లిమెల్లిగా ఈ ట్రెండ్ ఇండస్ట్రీలో కొనసాగుతుంది.. దీనివల్ల మనం ఎక్కువగా డబ్బులు ఆశించలేము.. అయితే పే-పర్- వ్యూ మోడల్ ని ఓ సినిమా కోసం ఎంచుకుంటే.. ఆ సినిమా ఉదాహరణకు %శ% మొత్తాన్ని వసూలు చేస్తే..

మనం 20%శ% వసూలు చేస్తున్నాం. ఇది ఒక మంచి విషయమే అయినప్పటికీ ఓటీటీ ప్లాట్ఫారం ద్వారా సంపాదించే సంప్రదాయ మార్గంతో పోల్చినట్లయితే మనం ఎక్కువ ఆదాయాన్ని సంపాదించలేము.. కానీ పే - పర్ - వ్యూ మోడల్ ద్వారా ఆదాయం ఎక్కువగా వస్తుంది.. కానీ ఈ మోడల్ ఓటిటి ప్లాట్ఫారంలో అందించినంత వేగంగా డబ్బును అందించలేదు..

పే-పర్-వ్యూ మోడల్ ద్వారా ఒక సినిమాని.. అందులో ఉండే కంటెంట్ అలాగే స్టార్ విలువను బట్టి యూట్యూబ్లో %శ% మొత్తానికి అమ్ముడు అవుతాయి. కానీ ఈ పే-పర్- వ్యూ మోడల్ లో ఒకేసారి ఎక్కువ డబ్బు రాదు. ఇది ఎక్కువ రోజులు పని చేసే నెమ్మది గల ప్రక్రియ..

అలాగే ఓటీటీ ఫ్లాట్ ఫాం ద్వారా వచ్చే ఒత్తిడి లాంటి పరిస్థితులకు లొంగిపోకుండా ఈ యూట్యూబ్ ద్వారా మనకంటూ ఒక ప్రత్యేకమైన స్పేస్ సంపాదించుకోవాలనేదే నా ఉద్దేశం. అందుకే నేను ఈ పే-పర్-వ్యూ మోడల్ ని ఎంచుకున్నాను” అంటూ అమీర్ ఖాన్ చెప్పుకొచ్చారు.. అయితే అమీర్ ఖాన్ ఈ పద్ధతిని ఎంచుకోవడానికి కారణం గతంలో ఆయన సినిమాల హక్కులను ఓటీటీకి అమ్మాక సినిమా విషయంలో పూర్తిగా స్వేచ్ఛ కోల్పోతాడు. అందుకోసమే ఇలా ఆదాయం అనేది ఎక్కువ రోజులకు వచ్చినా చాలు కానీ స్థిరమైన ఆదాయాన్ని సృష్టించాలి అనే ఉద్దేశంతో ఈ ఆలోచన తీసుకున్నట్టు

# బెల్లంకొండ ‘కిష్కింధపురి’.. ఫస్ట్ డే కన్నా ఎక్కువగా..

టాలీవుడ్ యంగ్ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ లీడ్ రోల్ లో నటించిన కిష్కింధ పురి మూవీ రీసెంట్ గా రిలీజ్ అయిన విషయం తెలిసిందే. హారర్ జోనర్ లో రూపొందిన ఆ సినిమా, సెప్టెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ అందుకుని.. బాక్సాఫీస్ వద్ద సాలిడ్ కలెక్షన్స్ సాధిస్తోంది. తొలి రోజు మంచి కలెక్షన్స్ సాధించిన కిష్కింధ పురి మూవీ.. రెండో రోజు దూకుడు పెంచింది. ఫస్ట్ డే కన్నా ఎక్కువ వసూళ్లను సొంతం చేసుకుంది. శనివారం అద్భుతమైన వసూళ్లను నమోదు చేసి బాక్సాఫీస్ వద్ద అత్యుత్తమ రోజుగా నిలిచింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అంతటా అనేక కేంద్రాల్లో సినిమా హౌస్ ఫుల్స్ ను నమోదు చేసింది.
ద

అయితే ప్రముఖ టికెట్ బుకింగ్ ప్లాట్ ఫామ్ బుక్ మై షోలో తొలి రోజుకు గాను 50 వేల టికెట్స్ అమ్ముడయ్యాయి. అదే శనివారం, 75 వేల టిక్కెట్లు అమ్ముడవ్వడం గమనార్హం. దీంతో సినిమాపై ప్రేక్షకులలో ఆసక్తి పెరుగుతోందని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు. ఈ రోజు ఆదివారం కావడంతో మరిన్ని వసూళ్లు రాబట్టనున్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో మూవీ బ్రేక్ ఈవెన్ కూడా సండే కంప్లీట్ అయిపోయేటట్లు కనిపిస్తోంది. నాన్- థియేట్రికల్ డీల్స్ బాగానే జరిగినట్లు టాక్ వినిపించింది. థియేట్రికల్ టార్గెట్ ఎక్కువేం కాదని ప్రచారం జరిగింది. ఇప్పుడు సినిమా బ్రేక్ ఈవెన్ ను పూర్తి చేసుకునేందుకు సిద్ధమైందని సమాచారం. లాభాలు కూడా సాలిడ్ గానే రానున్నాయని టాక్. అయితే బెల్లంకొండ మాస్ ఫుల్ యాక్షన్, ఆసక్తికరమైన కథాంశం, ఉన్నతమైన సాంకేతిక విలువలు ప్రేక్షకులను థియేటర్లకు ఆకర్షిస్తున్నాయని చెప్పాలి.

కిష్కింధ పురి విడుదలకు ముందు.. ఆ తర్వాత కూడా సాయి శ్రీనివాస్ పెట్టిన ఎఫర్ట్స్ కూడా ప్రేక్షకులను రప్పిస్తున్నాయని చెప్పవచ్చు. మూవీని తనదైన శైలిలో ప్రమోట్ చేస్తున్నారు. ఇక సినిమా విషయానికొస్తే..

చావు కబురు చల్లగా ఫేమ్ కౌశిక్ పెగళ్లపాటి దర్శకత్వం వహించగా, షైన్ స్క్రీన్ పతాకం మీద సాహు గారపాటి గ్రాండ్ గా చిత్రాన్ని రూపొందించారు. సాయి శ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్ జంటగా నటించారు. చైతన్ భరద్వాజ్ మ్యూజిక్ అందించారు. మరి కిష్కింధ పురి మూవీని మీరు చూశారా? మీకెలా అనిపించింది?




# టాలీవుడ్ ట్రిపుల్ ధమాకా.. ఎన్నాళ్లకెన్నాళ్లకు సక్సెస్ రేట్





సక్సెస్ రేట్ అంతకంతకూ పడిపోతున్న ఫిలిం ఇండస్ట్రీలో నెలకో నిఖార్సయిన హిట్ రావడం కూడా గగనం అయిపోయింది. సంవత్సరం మొత్తం సగటు తీస్తే సక్సెస్ రేట్ ఐదారు శాతం కూడా ఉండని పరిస్థితి కనిపిస్తోంది. వారం వారం సగటున రెండు మూడు సినిమాలు రిలీజవుతూనే ఉంటాయి. కానీ వాటిలో ఒక్కటీ విజయవంతం కాదు. ఆగస్టు నెలలో రెండంకెల సంఖ్యలో సినిమాలు రిలీజ్ కాగా.. ఒక్కటీ సక్సెస్ కాలేదు. ఇలాంటి టైంలో వారం వ్యవధిలో మూడు సినిమాలు విజయవంతం కావడం.. ఒకే సమయంలో అవి హౌస్ ఫుల్స్‌తో రన్ అవడం ఆశ్చర్యం కలిగించే విషయం. గత వారం వచ్చిన ‘లిటిల్ హార్ట్స్’ తొలి రోజు నుంచే హౌస్ ఫుల్స్‌తో రన్ అయింది. వీకెండ్లో ఎవ్వరూ ఊహించని స్థాయిలో వసూళ్లు రాబట్టింది. ఈ చిత్రం రెండో వారంలో కూడా విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. ఈ వారం ‘మిరాయ్’ మంచి హైప్‌తో రిలీజైంది. దాన్ని నిలబెట్టుకుంటూ బ్లాక్ బస్టర్ దిశగా అడుగులేస్తోంది. శనివారం సాయంత్రం ఈ సినిమాకు టికెట్లు దొరకని పరిస్థితి నెలకొంది. ఆదివారం కూడా రాంపేజ్‌ను కొనసాగిస్తోంది ‘మిరాయ్’. దీంతో పాటుగా రిలీజై కొంచెం డివైడ్ టాక్ తెచ్చుకుని ‘కిష్కింధపురి’ సైతం బాగానే ఆడుతోంది. శనివారం ఈ సినిమాకు కూడా హౌస్ ఫుల్స్ పడ్డాయి. ఆదివారం కూడా పరిస్థితి ఆశాజనకంగా ఉంది. షోలన్నీ ఫాస్ట్ ఫిల్లింగ్ మోడ్‌లో ఉన్నాయి. ఈ రెండు చిత్రాల నుంచి గట్టి పోటీ ఉన్నా కూడా ‘లిటిల్ హార్ట్స్’ బాగానే ప్రభావం చూపిస్తోంది. షోలు తగ్గినప్పటికీ..

ఆక్యుపెన్సీలు చాలా బాగున్నాయి. ఇలా ఒకే సమయంలో మూడు తెలుగు చిత్రాలు సక్సెస్‌ఫుల్‌గా రన్ అవడం.. చివరగా గత ఏడాది దీపావళికి చూశాం. ఆ సీజన్లో రిలీజైన ‘లక్కీ భాస్కర్’, ‘క’, ‘అమరన్’ చాలా బాగా ఆడాయి. మూడూ హిట్టయ్యాయి. అంతకుముందు ఇలాంటి పరిస్థితి 2022లో చూశాం.

ఆ ఏడాది ఆగస్టులో ‘సీతారామం’, ‘బింబిసార’, ‘కార్తికేయ-2’ బ్లాక్ బస్టర్ సక్సెస్ చూశాయి. ఒకే సమయంలో హౌస్ ఫుల్స్‌తో రన్ అయ్యాయి. ఇప్పుడు మళ్లీ మిరాయ్, కిష్కింధపురి, లిటిల్ హార్ట్స్ విజయవంతంగా నడుస్తున్నాయి. ఈ ఏడాది కళ తప్పిన టాలీవుడ్ బాక్సాఫీస్‌కు ఇది గొప్ప ఉపశమనమే.

# ప్యారడైజ్ గుట్టు విప్పిన మంచు అక్క..!



: నాని నటిస్తున్న ప్యారడైజ్ సినిమా సెట్స్ మీద ఉంది. దసరా తర్వాత శ్రీకాంత్ ఓదెల డైరెక్షన్ లో వస్తున్న ఈ సినిమాపై అంచనాలు ఒక రేంజ్ లో ఉన్నాయి. ఇప్పటికే జడల్ క్యారెక్టర్ ని ఇంట్రడ్యూస్ చేస్తూ వదిలిన టీజర్ అదిరిపోయింది. ప్యారడైజ్ సినిమా తో నాని మరోసారి తన మాస్ స్టామినా ప్రూవ్ చేయాలని చూస్తున్నాడు. నాని ఈ సినిమాలో డిఫరెంట్ రోల్స్ లో కనిపిస్తారని తెలుస్తుంది. ఐతే ఈ సినిమాలో విలన్ గా కలెక్షన్ కింగ్ మోహన్ బాబు నటిస్తున్నారని టాక్. ఐతే ఇప్పటివరకు చిత్ర యూనిట్ ఆ విషయాన్ని రివీల్ చేయలేదు. నాని ప్యారడైజ్ సినిమాలో మోహన్ బాబు.. లేటెస్ట్ గా మంచు లక్ష్మి ఒక సినిమా ఈవెంట్ లో పాల్గొన్నారు. అక్కడ ఆమె నాని ప్యారడైజ్ సినిమాలో మోహన్ బాబు నటిస్తున్న విషయాన్ని రివీల్ చేశారు. అఫీషియల్ గా చెప్పారో లేదో నాకు తెలియదు కానీ ఆ సినిమా కోసం నాన్న చాలా వర్క్ అవుట్ చేస్తున్నారని అన్నారు. అంతేకాదు యాక్టింగ్ లో ఎప్పటికీ ఆయన తనని ఇన్ స్పైర్ చేస్తూనే ఉంటారని చెప్పుకొచ్చింది మంచు లక్ష్మి. మొత్తానికి ప్యారడైజ్ సినిమాలో మోహన్ బాబు నటించడం పక్కా అని తేలింది. ఒకప్పుడు కలెక్షన్ కింగ్ గా తన మార్క్ సినిమాలు చేస్తూ వచ్చారు మోహన్ బాబు. సోలో సినిమాలు మానేసి తనయులిద్దరినీ హీరోలుగా చేశాడు. ఐతే అడపాదడపా స్పెషల్ రోల్స్ చేస్తూ వస్తున్నాడు మోహన్ బాబు. రీసెంట్ గా ఆయన కన్నప్పలో నటించారు. నెక్స్ట్ ది ప్యారడైజ్ లో తన విలనిజంతో అదరగొట్టబోతున్నారు. మంచు వారమ్మాయి మంచు లక్ష్మి.. మేకర్స్ మోహన్ బాబు ఫస్ట్ లుక్ తో ది ప్యారడైజ్ సినిమా బిగ్ థింగ్ ని రివీల్ చేయాలని అనుకున్నారు. కానీ ఈలోగా మంచు వారమ్మాయి మంచు లక్ష్మి ఈ విషయాన్ని లీక్ చేసింది. తప్పకుండా నాని వర్సెస్ మోహన్ బాబు ఈ ఫైట్ ఇంట్రెస్టింగ్ గా ఉంటుందని తెలుస్తుంది. ది ప్యారడైజ్ సినిమా 1980 బ్యాక్ డ్రాప్ లో హైదరాబాద్ లో జరిగిన కథతో వస్తుందట. ఈ సినిమాలో నాని సరసన నటించే హీరోయిన్ ఎవరన్నది ఇంకా తెలియలేదు. దసరా తర్వాత శ్రీకాంత్ నాని ఈసారి దానికి మించి రికార్డులు షురూ చేయాలని ఫిక్స్ అయ్యారు. నాని ప్యారడైజ్ సినిమాలో ఇంకా చాలా సర్ ప్రైజ్ లు ఉంటాయట. సినిమా టీజర్ తోనే రా అండ్ రస్టిక్ అటెంప్ట్ అని ఇంపాక్ట్ చూపించగా సినిమా వేరే లెవెల్ ఉండేలా చేస్తారని అంటున్నారు.

# పెద్ది ఫస్ట్ సింగిల్ కు భలే ప్లాన్



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సాన దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా పెద్ది. గేమ్ ఛేంజర్ సినిమా భారీ అంచనాలతో రిలీజై బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ గా నిలిచిన విషయం తెలిసిందే. విలేజ్ బ్యాక్ డ్రాప్ స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కుతున్న పెద్ది సినిమాను బుచ్చిబాబు నెక్స్ట్ లెవెల్ లో తెరకెక్కిస్తున్నారని ఇప్పటికే చాలా మంది చెప్పుకుంటూ వచ్చారు. పెద్ది.. 50% షూటింగ్ పూర్తి ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుండగా ఆల్రెడీ పెద్ది సినిమా 50% షూటింగ్ పూర్తి చేసుకుంది. ఇదిలా ఉంటే రీసెంట్ గా స్టూడియోలో పెద్ది మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహమాన్ తో కలిసి రామ్ చరణ్, బుచ్చిబాబు షేర్ చేసిన ఓ ఫోటో ఒకటి నెట్టింట వైరల్ అయిన విషయం తెలిసిందే. త్వరలోనే ఫస్ట్ సింగిల్ రాబోతుందని వారు ఆ పోస్ట్ లో రాసుకురాగా ఇప్పుడా సాంగ్ కు డేట్ ఫిక్స్ అయినట్టు తెలుస్తోంది. ఫస్ట్ సింగిల్ అప్డేట్ ఆ రోజే! పెద్ది ఫస్ట్ సింగిల్ ను దసరా పండుగ సందర్భంగా రిలీజ్ చేయనున్నారని, కానీ ఆ సాంగ్ అనౌన్స్‌మెంట్ ను మాత్రం సెప్టెంబర్ 28న ఇవ్వనున్నారని తెలుస్తోంది. అయితే యాదృచ్ఛికంగా అదే రోజు రామ్ చరణ్ హీరోగా సినీ రంగ ప్రవేశం చేశారు. రామ్ చరణ్ మొదటి సినిమా చిరుత ఆ రోజే రిలీజైంది. చరణ్ సినీ ప్రస్థానానికి 18 ఏళ్లు పూర్తి కాబోతున్న సందర్భంగా పెద్ది ఫస్ట్ సింగిల్ అప్డేట్ ను మేకర్స్ ప్లాన్ చేశారని అంటున్నారు. వచ్చే ఏడాది మార్చి 27న పెద్ది రిలీజ్ అదే నిజమైతే, మెగా ఫ్యాన్స్ కు ఈ సారి దసరాకు డబుల్ ధమాకా అందినట్టే అవుతుంది. జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాలో శివ రాజ్‌కుమార్, జగపతి బాబు, దివ్యేందు శర్మ కీలక పాత్రల్లో నటిస్తుండగా వచ్చే ఏడాది మార్చి 27న పెద్ది పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల ముందుకు రానుంది. గేమ్ ఛేంజర్ లోటును కూడా పెద్ది భర్తీ చేస్తుందని ఫ్యాన్స్ ఈ సినిమాపై ఎంతో నమ్మకంగా ఉన్నారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710